# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

సంపుటి - 7 సంచిక -02 కృష్ణా/విజయవాడ ఫిబ్రవరి - 2026 పేజీలు - 36 రూ.20.00




## ఊరి బడిని కాపాడుకుందాం - 51వ రాష్ట్ర కౌన్సిల్ పిలుపు



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు వారిచే యుటియఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



యుటియఫ్ ధర్నా నోటీస్ అనంతరం
ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో ఎన్.టి.ఆర్. ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సమావేశం



ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్ కృష్ణా రెడ్డిగారికి డైరీ, క్యాలెండర్



డిటిఏ ఎన్.మోహనరావు గారికి డైరీ, క్యాలెండర్



పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ పి.పార్వతి గారికి యుటియఫ్ రాష్ట్ర నాయకత్వం ప్రాతినిధ్యం



ఎన్.టి.ఆర్. ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సిఇఓ గారికి యుటియఫ్ నాయకత్వం ప్రాతినిధ్యం

## 51వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు, 2026 జనవరి 10,11 తేదీలు - గుంటూరు












# ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

## సంపాదక వర్గం

**కె.సురేష్ కుమార్**

ప్రధాన సంపాదకులు

**సంపాదకవర్గ సభ్యులు**

కె.ఎస్.ఎస్.ప్రసాద్

నక్కా వెంకటేశ్వర్లు

సిహెచ్.శ్రీహరి

సిహెచ్.శ్రీనివాసరావు

జె.రామకృష్ణ


## ఈ సంచికలో...


| | |
|---|---|
| పద వికాసం | - 04 |
| మీ ఒడిలో (పుస్తక పరిచయం) | - 05 |
| జనగణనతో మారనున్న.... | - 06 |
| 51వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు | - 07 |
| సిలబస్ మార్పులపై ఉపాధ్యాయుల.. | - 09 |
| దేశానికి సత్యాన్వేషకులు కావాలి... | - 13 |
| ఉద్యమ నిలువెత్తు రూపం... | - 14 |
| శాస్త్రీయ దృక్పథంతోప స్వాలంబన.. | - 15 |
| న్యాయం గెలిచింది | - 16 |
| యుటియఫ్ నూతన కమిటీ | - 17 |
| 51వ రాష్ట్ర కౌన్సిల్ దృశ్యాలు | - 18 |
| నివేదికలు - చర్చలు | - 20 |
| ఎక్కాల పుస్తకం | - 21 |
| ప్రశ్నోత్తరాలు | - 23 |
| ఉద్యమవార్తలు | - 24 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 30 |



| | | | |
|---|---|---|---|
| 5 సం॥ చందా | : | ` | 850-00 |
| 2 సం॥ చందా | : | ` | 375-00 |
| సం॥ చందా | : | ` | 200-00 |

**Union Bank Online**

A/c No. 346402010025027

IFSC Code : UBIN0534641

**ఐక్య ఉపాధ్యాయ**

యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి

గవర్నర్‌పేట, విజయవాడ-520002

Ph.No. : 0866-2973763

MobileNo. : 9494112533

Website : www.aputf.org

E-mail : ikyopadhyaya1975@gmail.com


# మ్రోగుతున్న సామ్రాజ్యవాద ప్రమాద ఘంటికలు

అమెరికా సామ్రాజ్యవాదం అత్యంత ప్రమాదస్థాయికి చేరింది. ఈ నెల ఆరంభంలోనే వెనిజులా పై ఆకస్మిక దాడి చేసి, వందలాదిమందిని హత్య చేసి, అధ్యక్షుడు మదురోను, ఆయన భార్యను అర్ధరాత్రి వేళ సైనిక విమానంలో ఎత్తుకెళ్లడం, ఇరాన్ పై కయ్యానికి కాలు దువ్వడం, ఇప్పుడు గ్రీన్ ల్యాండ్‌ను కబళించేందుకు సిద్ధం కావడం, క్యూబా, మెక్సికో, కొలంబియా లాంటి దేశాలపై బెదిరింపులకు దిగడం... ఇవన్నీ సామ్రాజ్యవాదానికి పరాకాష్ట. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బరితెగింపు, అగ్ర రాజ్య దురహంకారానికి నిదర్శనం.

గతంలో హవాయ్, క్యూబా, పోర్టోరికో, ఫిలిప్పీన్స్, నికరాగువా, హోండురాస్, ఇరాన్, గ్వాటెమాల, వియత్నాం, చిలీ, గ్రెనెడా, పనామా, ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, లిబియా, కాంగో, ఘనా, ఇండోనేషియా, బ్రెజిల్, స్పెయిన్, మెక్సికో, డొమినికన్ రిపబ్లిక్, హైతీ....వంటి స్వతంత్ర రాజ్యాలపై సాగించిన ఆటవిక యుద్ధాన్ని ప్రస్తుత నాగరిక కాలంలోనూ గ్రీన్ లాండ్ పై చేయడానికి సిద్ధపడింది. ఆ ద్వీపంలోని కీలక సైనిక స్థావరం పిటుఫిక్ స్పేస్ బేస్‌కు సైనిక విమానం పంపుతున్నట్టు ఇప్పటికే అమెరికా ప్రకటించింది. ఒకసారి గ్రీన్ ల్యాండ్ మ్యాప్‌ను అమెరికా రంగులతో, మరో సారి గ్రీన్ ల్యాండ్‌తో పాటు కెనడాను కూడా అమెరికలో భాగంగా చూపుతూ మ్యాప్‌లను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం, వెనెజులాకు అధ్యక్షుడు తానేనని ప్రకటించడం ఇవన్నీ అమెరికా సామ్రాజ్యవాద దురాక్రమణ విధానానికి ప్రతీక. నాటో మిత్ర దేశాలను సైతం కబళించాలనుకోవడం, యూరోపియన్ యూనియన్‌కు కూడా సవాల్ విసరడాన్ని బట్టి అమెరికా, దాని పాలకుడు ట్రంప్ తలబిరుసు మరియు యుద్ధ పిపాసను అర్థం చేసుకోవచ్చు. ప్రపంచంలోనే అతి పెద్దదైన గ్రీన్ ల్యాండ్ దీవిలో అత్యంత అరుదైనవిగా ప్రకటించిన 34 ఖనిజాల్లో గ్రాఫైట్, లిథియం వంటి 20 ఖనిజాలు అపారంగా ఉన్నాయి. విద్యుత్ వాహనాల తయారీలో చాలా కీలకమైన ఖనిజాలను, చమురు, సహజ వాయువును వెలికితీయడాన్ని ఆ ప్రభుత్వం నిషేధించింది. వీటన్నింటినీ చేజిక్కించుకునేందుకే ఈ దురాక్రమణ వ్యూహం. అభ్యంతరం చెప్పిన యూరోపియన్ యూనియన్ దేశాలపై 10% శాతం సుంకాలు విధిస్తాననడం కయ్యానికి కాలుదువ్వడమే. ఒక వైపు పాలస్తీనా వినాశనానికి మరో సామ్రాజ్యవాదదేశం ఇజ్రాయెల్‌కు సహకరిస్తూ మరో వైపు గాజా పునర్నిర్మాణం కోసమంటూ తాను శాశ్వత అధ్యక్షుడిగా శాంతి మండలి ఏర్పాటు చేస్తాననడం, దానికి మనదేశం సహా 60 దేశాలను ఆహ్వానించడం మరో ప్రమాదకర ధోరణి. అప్పుడు ఐక్య రాజ్య సమితి ఉనికి ప్రశ్నార్థకం. ఈ ఎత్తుగడ పాలస్తీనాను ప్రపంచ పటం నుండి చెరిపేయటానికే.

అమెరికా ఆంక్షలతో ఇరాన్, రష్యా, వెనిజులా తదితర దేశాలు వివిధ కరెన్సీల్లో చమురు అమ్మకాలు జరపడంతో డాలర్ అధిపత్యానికి కొంతమేర గండిపడటం, వాణిజ్యలోటు అంతకంతకూ పెరిగిపోతుండటం, ప్రపంచంలోనే అతి పెద్ద రుణగ్రస్థ దేశంగా కొనసాగుతుండటం లాంటి సవాళ్లను అధిగమించడానికి అమెరికా విధ్వంసకర ఎత్తుగడలకు పూనుకోవడం దుర్మార్గం. ఒకప్పుడు తన వలసలుగా ఉన్న దేశాల్లోని సంపదనంతా తరలించుకుపోయిన బ్రిటీష్ సామ్రాజ్యవాదుల తరహాలోనే ప్రపంచంపై పెత్తనం చేయాలనుకోవడం ఆందోళనకరం. దిగుమతులపై అధిక సుంకాలు విధించడం, చమురు, సహజవాయువు లాంటి ఇంధనాలను నిల్వవుంచుకునే పద్ధతికి భిన్నంగా అమ్మకాలు జరపడం, విలువైన వనరులున్న దేశాలను నయా వలసలుగా చేసుకుని, వాటిని కొల్లగొట్టడం, ఇజ్రాయిల్ ద్వారా మధ్యప్రాచ్యమంతటా మంటలు రాజేయడం, దావోస్‌లో ఎలాగైనా గ్రీన్ ల్యాండ్ మాదేనంటూ ట్రంప్ ఉద్ఘాటించడం, క్యూబా మాదేననడం, ఇరాన్‌లో పాలకులను దించేస్తాననడం లాంటివన్నీ అందులో భాగమే. ఒకప్పుడు సామ్రాజ్యవాద దురహంకారాన్ని నిలువరించిన సోవియట్ యూనియన్ వంటి బలమైన సోషలిస్టు శిబిరం లేకపోవడంతో అమెరికా అగడాలు పెచ్చుమీరుతున్నాయి. లాటిన్ అమెరికాకో, ఐరోపాకో పరిమితమవుతుందనుకుని నిర్లక్ష్యంగా కూర్చుంటే... మూడో ప్రపంచ దేశాలకూ నష్టం వాటిల్లే పరిస్థితులు దగ్గర్లోనే ఉన్నాయి. ఎన్ని మాటలన్నా, సరైన పత్రాల్లేవంటూ ప్రవాస భారతీయులను సంకెళు వేసి, గొలుసులతో బంధించి అవమానకరంగా యుద్ధ విమానాల్లో తరలించినా, ఎడాపెడా సుంకాలు విధించి దేశానికి తీరని నష్టం కలిగిస్తున్నా, నిత్యం బెదిరింపులకు పాల్పడుతున్నా మన పాలకులు నోరుమెదపకపోవడం సిగ్గుచేటు.

మోడీ నన్ను మరింత సంతోష పరచాలంటూ యుద్ధోన్మాది ట్రంప్ వ్యాఖ్యలు ఎక్కడికి దారి తీస్తుందోనన్న ఆందోళన కలగక మానదు. దయ్యాలు వేదాలు వల్లించినట్లు ట్రంప్ ఒక వైపు ప్రపంచ శాంతికి విఘాతం కలిగిస్తూ మరో వైపు శాంతి వచనాలు వల్లిస్తూ నోబెల్ శాంతి బహుమతికి అర్హులు చాస్తున్నాడు. ఇకనైనా అమెరికా దురహంకార, ఆధిపత్య పోకడలను మన పాలకులు ప్రతిఘటించాలి. అంతర్జాతీయ న్యాయ సూత్రాలను, దేశాల స్వాతంత్ర్యాన్ని కాలరాస్తూ, ప్రపంచానికి పెనుముప్పుగా పరిణమించిన సామ్రాజ్యవాద దురహంకారాన్ని తుదముట్టించడం అభ్యుదయ, ప్రజాస్వామ్య వాదుల ముఖ్య కర్తవ్యం. సామ్రాజ్యవాద దేశాలను, పాలకులనే కాదు... ప్రపంచానికే అమెరికా సామ్రాజ్యవాదం పెనుముప్పుగా మారి ప్రమాద ఘంటికలు మ్రోగిస్తుంటే చూస్తూ మౌనంగా ఉన్న వారిని కూడా భవిష్యత్ తరాలు, చరిత్ర క్షమించవు.

**ఇంక్విలాబ్ జిందాబాద్**

PRINTED AND PUBLISHED BY KANDALA SATYA SUBRAHMANYA PRASAD, ON BEHALF OF A. P.UNITED TEACHERS FEDERATION, PRINTED AT PRAJASAKTI PRINTERS&PUBLISHERS PVT LTD, D.NO.27-30-4, AKULAVARI STREET, GOVERNERPET, VIJAYAWADA- 520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH. PUBLISHED AT A. P.UNITED TEACHERS FEDERATION, 27-31-11, PALAPARTHIVARI VEEDHI, GOVERNERPET, VIJAYAWADA.520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH. EDITOR : K SURESH KUMAR

## పద వికాసం

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | 1 | 2 | | | 3 | 4 | | |
| 5 | | | | 6 | | | | 7 |
| 8 | | | 9 | | | | 10 | |
| | | 11 | | | | 12 | | |
| 13 | | | | | 14 | | | |
| | | | | 15 | | | | |
| 16 | | | 17 | | | | 18 | 19 |
| | | 20 | | | | 21 | | |
| | 22 | | | | 23 | | | |

### ఆధారాలు

- యం.జోగిరాజు

**అడ్డం**

1) బీడునేల
3) దాఖలా
8) సంపద, ఖజానా
9) సముద్రం, నది
10) కొత్తకు వ్యతిరేకం
13) పైన ధరించేది
14) రౌరవము
16) ఎక్కువ
17) మహారాష్ట్ర భాష
18) భిన్నం లో పైభాగం
22) గెస్ట్ తెలుగు లో
23) అలసట, శ్రమ

**నిలువు**

2) న్యాయాధి పతి ఇంగ్లీషులో
4) తొలిపాలతో చేసేది.
5) పని
6) చుట్టము
7) పక్షి
11) గడ్డి, ఎనిమిదో భాగం
12)సెలయేరు
15) పారంపర్య హక్కు, సొత్తు
16) మిన్ను
19) పాకం
20) పొగడటం
21) ఒక కొమ్ము,, పిల్లలకు దగ్గుకు మందు

- (సమాధానాలు వచ్చే సంచికలో)

## గత జనవరి నెల సమాధానాలు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 అ | 2 ర | టి | 3 కా | 4 య | | 4 కో | 5 హి | మా |
| తి | 6 మ | | టు | | 7 లో | | మ | |
| వ | | 8 తో | క | | | 9 అ | జ | 10 వి |
| | 11 వీ | | | 12 గ | ద | 13 మై | | ష్ణు |
| 14 గ | సా | భా | 15 జా | ర | | 16 య | | చి |
| నా | | 17 గం | గా | ళం | 18 ఆ | యా | | త్తే |
| రు | 19 ఆ | | | | | తి | 20 గా | యం |
| 21 వం | దే | మా | త | 22 రం | | | | 23 వ |
| | శం | | 24 కో | వం | | 25 దు | శ్శ | ల |

## పాఠకులకు సూచన

పూర్తి చేసిన పదవికాసం 2026 ఫిబ్రవరి 20లోగా ఐక్య ఉపాధ్యాయ పత్రికకు పోస్టు ద్వారా పంపాలి. కరెక్టుగా పూర్తి చేసి పంపిన పాఠకుల పేర్లు వచ్చే సంచికలో ప్రచురించ బడతాయి. సమాధానాలు పంపిన మొదటి పదిమందికి తగిన బహుమతి అందజేయబడుతుంది.

## పద వికాసం జనవరి నెల విజేతలు

1. **డా॥ మొర్రి పిచ్చయ్య** గిద్దలూరు (మం),మార్కాపురం జిల్లా
2. **కర్ర వరప్రసాద్** మెయిల్
3. **ఈడే వెంకటభరత కుమారి** తిరువూరు, ఎన్.టి.ఆర్.జిల్లా


విజేతలకు అభినందనలు. బహుమతి త్వరలో అందజేయ బడుతుంది.

## మళ్ళీ పుట్టడానికి



ప్రభా జ్యోత్స్న
కె.జి.బి.వి.,
రామభద్రాపురం,
విజయనగరం

రాత్రిని.. దున్నుతూ సూరీడు
వచ్చి నా దారిని చూపెడతాడు
అలసిన ఒళ్ళు నా బాల్యాన్ని
నాకు గుర్తు చేస్తుంది
చేయి పట్టుకొని నడిపిన నాన్న
ముఖం మంచు ముసుగులో
మామిడి పూతలా అగుపిస్తున్నాడు...
ఆకలిని గుర్తు చేసే అమ్మ వంట
మళ్ళీ తినాలనిపిస్తుంది.....
నేను తగిలించుకున్న అలంకార గర్వభాగం మా
ఊరి స్వేచ్ఛాగాలుల్లో ఊడిపోయాయి
మా ఏటిగట్టును పాదం నేరుగా
తాకినపుడు గతం అడుగుజాడలు కనిపించాయి.
వెన్నెల్లో ఆ గుసగుసల వెచ్చదనం
మట్టిలో దాగి నా కాళ్ళను తాకిందేమో??
రక్తం చెమటగా నానిన నేల “నీ మూలాలు ఇక్కడే
అని గుర్తు చేస్తున్నాయి.....
పుట్టిన నేలను తాకిన క్షణం ప్రతి
మనిషి మళ్ళీ పుడతాడు..
కాలం కుచ్చిళ్ళలో తనిని తాను దాచుకొని మళ్ళీ
పుడుతూనే ఉంటాడు.....




ఎం.జోగిరాజు
కృష్ణా జిల్లా

పుట్టినప్పటి నుండి మన పిల్లలు, దాని తరువాత తమ తల్లిదండ్రుల నుంచి, తమ కుటుంబం నుంచి వారు పడే కష్టాలు, పొందే వేదనలు, బాధలు, దుఃఖాలు ఇన్నీ అన్నీ కావు. మన పిల్లలు ఎలాంటి నేరగాళ్ళు కారు. వారు అత్యంత అమాయకులు. అయినా మనం మన అజ్ఞానంచేత, తెలివిలేని తనం చేత, మనకు సాధారణం గా వున్న బలహీనతల చేత, మన పిల్లలనే రాత్రింబవళ్ళు వేధిస్తూవుం టాము. బాధలు పెడుతూ వుంటాము. 24 గంటలూ వారిని తిరస్కార భావంతో చూస్తాము, మాటిమాటికీ అవమానిస్తూ వుంటాము. కొడుతూ, తిడుతూ వారి జీవితాన్ని నరకప్రాయం చేస్తూవుంటాము. వీటన్నిటినీ ఒక మంచి రచయిత గ్రంథస్థం చేస్తే అది ఓ మహా విషాద కావ్యంగా పరిణమిస్తుంది. దాన్ని చదివిన సహృదయతగల ఎవరైనా కంట తడి పెట్టకమానరు. ఏడవకుండా ఉండలేరు. అంతెందుకు? మనల్నే తీసుకుందాం.. ఒక్కసారి ఆలోచిద్దాం.. మన పిల్లలను మనము చీటికీ మాటికీ తిడుతున్నామా లేదా? కొడుతున్నామా లేదా? చెప్పిన మాట వినలేదని దండిస్తున్నామా లేదా? మరీ మనకు కోపము హెచ్చితే ఇంటి నుంచి వారిని తరిమిగొడుతున్నామా లేదా? వీటికి -ఏమైనా హద్దూ పద్దూ ఉందా? సాధారణంగా మన ఇళ్ళల్లో పెద్దవాళ్ళమైన మన చేతులే పైన ఉంటాయి. కానీ పాపం పిల్లలు బిక్కు బిక్కుమని అమాయక చూపులతో ఇంటిలోని ఒక మూలలో ఒదిగి పడిఉంటారు.

అలాంటి అసంఖ్యాకమైన పిల్లలకు రక్షకుడుగా ఆవిర్భవించిన గుజరాతీ మహోపాధ్యాయుడు మీసాల అమ్మ గా ముద్దుగా మనం పిలుచుకొనే గిజూభాయి బధేకా అక్కడ పిల్లల మనోహరమైన శిక్షణా సంస్థ స్థాపించి మాంటిసోరీ పద్ధతిలో నవీన బోధనకు శ్రీకారం చుట్టారు. అదీగాక తల్లిదండ్రులకు, నూతన ఉపాధ్యాయులకు ఉపయోగపడే అనేక ఉత్తమ పుస్తకాలను కూడా రచించారు. వీటిలో బాల మనస్తత్వ శాస్త్రం, వారి పెంపకం, వారి శిక్షణ, ప్రేమపూర్వ కంగా వాత్సల్యంతో నిండి ఎలా చేయాలో మనకు ప్రబోధించారు. వాటిలో తల్లిదండ్రులు బాధ్యతలను తెలియచెప్పేది 'మీ ఒడిలో' పుస్తకం గురించి ఈ మాసం పుస్తక సమీక్షలో చూద్దాము.

తల్లిదండ్రులు పిల్లల తొలి గురువులు., పిల్లలకు స్వతంత్ర వ్యక్తిత్వముందని గుర్తించే తల్లిదండ్రులు తక్కువ సంఖ్యలో ఉంటారు. పిల్లలకు ఏమీ తెలియదని సాధారణ తల్లిదండ్రులు భావిస్తుంటారు. పిల్లలు పెద్దయిన తరువాత డాక్టరు కావాలనో, ఇంజనీరు కావాలనో, పెద్ద ఆఫీసరు కావాలనో వాళ్ళు పుట్టినప్పుడే నిర్ణయించేస్తారు. పిల్లల రంగుల కలల జీవితాన్ని ఇలాంటి తల్లిదండ్రులు అసలు చూడలేరు అంటారు గిజూ భాయి.

ఏ.జీ. యతిరాజులు ఆంధ్రీకరించిన మీ ఒడిలో పుస్తకం ముఖ్యంగా ఆరు భాగాలుగా ఉంటుంది. సంతాన మహిమ, కుటుంబంలో బాలుడి స్థానం ఏమిటి? పిల్లలు ఇళ్లల్లో ఏమి చేయాలి? తల్లులకు సూచనలు, అసంపూర్ణ బాలుడు.

ముఖ్యంగా పిల్లలు ఇళ్లల్లో ఏమి చెయ్యాలి అనే భాగం సెలవులలో చేసే చేయించే పనులను ఏకరువు పెడుతుంది.

కాగితం కత్తెర తో చేసే కృత్యాలు, ఖాళీ - నిండు అగ్గిపెట్టెలతో బొమ్మలు, కొయ్య ఇటుకలు, ఘనాలతో ఆకారాలు, చిత్రావలోకనం, చిత్రాలు గీయటం, మట్టి తో బొమ్మలు చేయటం, గుండు సూదితో కాగితాల మీద డిజైన్లు, తోటపనులు, చిన్న చిన్న ప్రాణుల పెంపకం, నాటకాలు ఆడించటం, యాంత్రిక సాధనాలతో పనులు పువ్వులు ఆకుల సేకరణ, ఇసుక కుప్పలతో ఆటలు ఉన్నాయి.

చివరిగా తల్లి తండ్రులు ఏమి చేయాలి? అంటూ సంరక్షకులకు గిజూ భాయి రాసిన ఒక ఉత్తరం, తల్లులకు మంచి మంచి విషయా లు, పిల్లల్ని దండించకుండా ఎలా మన ప్రవర్తనలు మసలుకోవాలి అనే భాగాలు ప్రతీ ఒక్కరినీ చదివింపచేసేలా రంజింపచేసేలా ఉంటాయి.

చివరి భాగంలో బాలలకు సంబంధించిన ఇబ్బందులను తొలగించటానికి సాయపడే ఐదు భాగాలుగా ఉండే ఒక పట్టిక ఇవ్వబడింది. (ఇది న్యూ ఎరా పత్రికలో చార్లెటన్ వాష్ బర్న్ సంపాద కుని ద్వారా ప్రచురించబడినది ).

పిల్లల లోపాలు, వాటి కారణాలు, ఏ పరిస్థితుల్లో అవి ఉత్పన్నం అయ్యాయి, ఆ లోపాల నివారణోపాయలు, ఇక చివరి భాగం ఏ కారణాల వల్ల పిల్లల ఆచరణ మరింత చెడిపోతుందో చెప్పబడింది.

వాస్తవానికి అత్యధిక మంది ఉపాధ్యాయులు ఈ విషయాల పట్ల ఉదాసీనంగా ప్రవర్తించటం వలన పిల్లల లోపాలు మరింత ఎక్కువైపోతున్నాయని. మరింత ప్రమాదకరంగా మారిపోతున్నా యని. ఆ పట్టిక చివరి భాగం ఇందుకు సాక్ష్యం పలుకుతుందని రచయిత ఆ పట్టికను హైలైట్ చేయటంతో ముగుస్తుంది ఈ మంచి పుస్తకం.

# జనగణనతో మారనున్న శాసనమండలి స్థానాల ముఖచిత్రాలు






చిలుకూరి శ్రీనివాసరావు
ఐక్యఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యులు

జాతీయ జనగణనను కేంద్ర ప్రభుత్వం షురూ చేసింది. జాతీయ జనగణన 2027 ఉభయ తెలుగు రాష్ట్రాల్లో భౌగోళికంగా, రాజకీయంగాను పెనుమార్పులకు శ్రీకారం కానుంది. వాస్తవంగా రెండు రాష్ట్రాలు విభజన జరిగిన వెంటనే 2014లోనే అసెంబ్లీ స్థానాలు పెరగాలి. అయితే తర్వాత వచ్చిన ప్రభుత్వాలు వీటిపై పెద్దగా దృష్టి సారించకపోవడంతో అది జరగలేదు. నూతన జనగణన ఆధారంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నియోజకవర్గాల పున: వ్యవస్థీకరణ జరిగి వాటి సంఖ్య భారీగా పెరగనుంది. ఆంధ్రప్రదేశ్లో ఇటీవల జిల్లాల సంఖ్య కూడా పెరిగి 28కి చేరింది. దీంతో వచ్చే ఎన్నికల నాటికి నియోజకవర్గాల్లో భారీ మార్పులు చోటుచేసు కొనున్నాయి. అలాగే అసెంబ్లీ స్థానాల సంఖ్య కూడా ఘననీయంగా పెరుగుతాయి. రాష్ట్రంలో 50 వరకూ కొత్త నియోజకవర్గాలు పెరుగుతాయనేది నిపుణుల అంచనా. రాష్ట్రంలో ప్రస్తుతం అసెంబ్లీ నియోజకవర్గాలు 175 ఉన్నాయి. అవి 225కి పెరిగే అవకాశం ఉంది. అనుగుణంగా శాసనమండలి స్థానాలూ పెరుగుతారు. ప్రతి మూడు శాసనసభ స్థానాలకి ఒక శాసనమండలి స్థానం చొప్పున 75 ఎమ్మెల్సీ స్థానాలు రానున్నాయి. ప్రస్తుతం మన రాష్ట్రంలో ఎమ్మెల్సీల సంఖ్య 58. అంటే మరో 17 మంది ఎమ్మెల్సీలు పెరగనున్నారు.

ఈ పెరుగుదల 2027 మార్చినాటికి సిద్ధమవుతుందనేది అంచనా. అసెంబ్లీ స్థానాల పెరుగుదల, జిల్లాల పెంపు, మరికొన్ని చోట్ల జిల్లాల సరిహద్దుల్లో స్వల్ప మార్పులు తదితర మార్పులతో శాసనమండలి నియోజవర్గాల భౌతిక సరిహద్దులూ మారుతాయి. మొత్తం ఎమ్మెల్సీల్లో శాసనసభ్యులు మూడో వంతు స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు మరో మూడోవంతు ఎమ్మెల్సీలను ఎన్నుకుంటారు. ఆరవ వంతు శాసన మండలి సభ్యులను గవర్నర్ నామినేట్ చేస్తారు. 12వంతు ఎమ్మెల్సీలను ఉపాధ్యాయులు, మరో 12వ వంతు ఎమ్మెల్సీలను పట్టభద్రులు ఎన్నుకుంటారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో 58 శాసన మండలి సభ్యులు ఉన్నారు. అది కాస్తా 75కు చేరుతుంది. ఎమ్మెల్యేల నుంచి,స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల నుంచి చెరియొక 20 చొప్పున 40 మంది ఎమ్మెల్సీలను ఎన్నుకుంటు న్నారు. అది ఇప్పుడు చెరియొక 25 పెరిగి 50 అవుతుంది. ఇప్పటివరకు గవర్నర్ కోటా 8 ఎమ్మెల్సీలు ఉండగా అది 11కు పెరుగుతుంది. పట్టభద్రులు 5, ఉపాధ్యాయ నియోజకవర్గం 5 సీట్లు ఉన్నాయి. పునర్వ్యవస్థీకరణ తర్వాత ఇవి కూడా ఏడేసి స్థానాలకు మారుతాయి.

శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి ఒక నియోజకవర్గం అవుతుంది.

అల్లూరి సీతారామరాజు జిల్లాలో కొంత భాగం ఈ నియోజక వర్గం పరిధిలో ఉండగా పునర్వ్యవస్థీకరణ తర్వాత అది పూర్తిగా గోదావరి జిల్లాకు వెళుతుంది.

అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, కాకినాడ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలు కలిసి ఒక కొత్త శాసనమండలి నియోజకవర్గంగా మారనుంది. ఇటీవల కొత్తగా ఏర్పడిన పోలవరం జిల్లా,పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా జిల్లాలు కలిసి ఇంకో శాసనమండలి నియోజకవర్గం

అవుతుంది. ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు కలిసి ప్రత్యేక శాసనమండలి నియోజకవర్గం మారుతుంది.

ప్రకాశం, కొత్తగా ఏర్పడిన మార్కాపురం జిల్లా, నెల్లూరు, తిరుపతి కలిసి తూర్పు రాయలసీమలో నూతన శాసన మండలి నియోజకవర్గంగా ఏర్పడవచ్చు. చిత్తూరు, వైయస్సార్ కడప అన్నమయ్య ఒక నియోజకవర్గంగా

రూపుదిద్దుకోనుంది. ఓటర్ల సంఖ్యను బట్టి తిరుపతిని తూర్పు రాయలసీమ నుంచి వైయస్సార్ కడప నియోజకవర్గ పరిధిలోకి మార్చే అవకాశాలు ఉన్నాయి. ఇక నంద్యాల, కర్నూలు, అనంత పురం, సత్యసాయి ఒక నియోజకవర్గంగా ఏర్పడనున్నాయి. [



## ఐక్యఉపాధ్యాయ

| | |
|---|---|
| సంవత్సరం చందా | రూ. 200.00 |
| 2 సం॥ల చందా | రూ. 375.00 |
| అర్ధ దశాబ్ది చందా (5 సం॥లు) | రూ. 850.00 |

## ఐక్యఉపాధ్యాయలో ప్రకటన రేట్లు

| | |
|---|---|
| 4వ కలర్ పేజీ | రూ. 30,000.00 |
| 2,3 కలర్ పేజీ | రూ. 20,000.00 |
| లోపలి కలర్ పేజీ | రూ. 15,000.00 |



# ఊరు బడిని కాపాడుకుందాం ...

## 51వ రాష్ట్ర కౌన్సిల్ పిలుపు

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యు.టి.ఎఫ్) 51వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు 2026 జనవరి 10, 11 తేదీలలో గుంటూరు నగరంలో అత్యంత ఉత్సాహంగా మరియు జయప్రదంగా నిర్వహించబడ్డాయి.

మొదట గుంటూరులోని చారిత్రక ఏ.సీ.(ఆంధ్ర క్రిస్టియన్) కాలేజీలో యు.టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు అధ్యక్షతన ప్రారంభసభ జరిగింది. అంతకు ముందు అదే ప్రాంగణంలో పతాకావిష్కరణలు జరిగాయి. జాతీయ జెండాను యు.టి.ఎఫ్ సీనియర్ రాష్ట్ర నాయకులు కె.ఎస్.వి.దుర్గారావు, ఎస్.టి.ఎఫ్.ఐ జెండాను మరో సీనియర్ రాష్ట్ర నాయకులు కె.ప్రభుదాస్, యు.టి.ఎఫ్ జెండాను రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణ కుమారి ఆవిష్కరించారు.



నక్కా వెంకటేశ్వర్లు అధ్యక్షోప న్యాసం చేస్తూ మన ఊరి బడిని కాపాడు కోవాల్సిన బాధ్యత యుటిఎఫ్ కార్యకర్తలుగా మనందరి మీద ఉందన్నారు. ఊరుబడిని కాపాడుకుంటేనే పేదలకు, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. అందుకోసం ప్రభుత్వ బడులను కాపాడు కోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు.



పిడిఎఫ్ ఎమ్మెల్సీ బి.గోపిమూర్తి సమావేశాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ హక్కుల కోసం యు.టి.ఎఫ్ మొదటి అడుగు వేసిందని, జేఏసీలో కీలక పాత్ర పోషించి మెరుగైన ఆర్థిక ప్రయోజనాలు అందించిం దన్నారు. బడికి వచ్చే పిల్లలకు విద్యతోపాటు బ్రతుకుదెరువు నేర్పించుటలో యు.టి.ఎఫ్ అగ్రగామిగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యావ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్పొరేట్లకు విద్యారంగాన్ని దోచిపెట్టడం లో ప్రభుత్వం వేగం పెంచిందని, పి.పి.పి పద్ధతులను మెడికల్ కాలేజీలలోనే కాకుండా పాఠశాల విద్యారంగంలో కూడా ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రి చేసే ఆలోచనలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా మన్నారు.



మాజీ ఎమ్మెల్సీ జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కె ఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ "ఈ ఏసీ కాలేజీలో దాచూరి రామిరెడ్డి, మాజీ ముఖ్య మంత్రి ఎన్టీఆర్, మైనేని వెంకటరత్నం లాంటి మహానుభావులు నడయాడిన ఈ కళాశాలకు విశిష్ట చరిత్ర ఉందన్నారు.

పల్నాటి ప్రాంతంలో ఉండే బ్రహ్మనాయుడు, గబ్బిలం రచయిత గుర్రం జాషువా, మాలపల్లి రచయిత ఉన్నవ లక్ష్మీనారాయణ తిరిగిన గడ్డ ఈ గుంటూరు జిల్లా అన్నారు. ఏపీలో విద్యాప్రయివేటీకరణ వేగవంతమైంది. కేంద్ర విద్యా శాఖ మంత్రి, రాష్ట్ర విద్యా శాఖమంత్రి వీరిద్దరూ ప్రపంచ బ్యాంకు కనుసన్నల్లో పనిచేస్తున్నారు. మూడు రకాలుగా ఉన్న పాఠశాలల వ్యవస్థని వైసీపీ ప్రభుత్వం ఆరు రకాలుగా మారిస్తే కూటమి ప్రభుత్వం తొమ్మిది రకాల పాఠశాలలుగా మార్చడం ద్వారా ప్రభుత్వ వినాశకర విధానాలు అర్థమవుతు న్నాయని, ఊరి బడిని కాపాడుకోవడం మనమంతా బాధ్యతగా తీసుకోవాలన్నారు.

అలాగే ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడం యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు బాధ్యతగా తీసుకొని సంఘాన్ని ముందుకు నడిపించాలన్నారు. జాతీయ విద్యా విధానం-2020ని తమిళనాడు అమలు చేయకుండా వ్యతిరేకించి, నిలబడిందన్నారు.




ముఖ్య అతిథిగా హాజరైన డా.దేవరాజు మహారాజు మాట్లాడుతూ.. 2017 లో నేషనల్ సైకాలజీ సొసైటీ రిపోర్టులో వెల్లడైనట్లు ఒకరిపట్ల మరొకరికి విద్వేషాలు పెంచకూడదని, 12సం.లలోపు విద్యార్థులకు మత విద్వేష బీజాలను నాటితే ఇది ఆ దేశ భవిష్యత్తుకు వినాశకరమని, నైతికత , జాతీయత లేకుండా చేస్తే వీరు సత్య శీలురుగా ఎలా కాగలరు? అని ఈ సైకలాజికల్ సొసైటీ ప్రశ్నించిందన్నారు.

ఈ ప్రశ్నలో మన దేశం స్పష్టంగా కనిపిస్తుందని, పాఠ్యాంశా లలో హేతుబద్ధమైన అంశాలు తొలగించి పాఠ్యపుస్తకాలు రాయటం, అలా రాసే కవులను, రచయితలను నిర్బంధాలకు గురి చేస్తున్నార న్నారు. మనదేశంలో శాస్త్రీయ దృక్పథానికి గడ్డుకాలం వచ్చిందని, వైజ్ఞానిక స్పృహ ఉండకూడదని పాఠ్యాంశాలలో 1800 అంశాలు మార్పు చేశారన్నారు. మన దేశ ఉనికిని, మూలాలను తెలుసుకో వడానికి శాస్త్రవేత్తలు అండమాన్ దీవులకు వెళ్ళి ఆదిమ జాతులను పరిశీలించారు.

చరిత్ర పాఠ్యాంశాలలో చరిత్రకారుల పేర్లు, వారి నిర్ధారణలు తొలగించినంత మాత్రాన చారిత్రక కట్టడాలు, ఆనవాళ్లు చెరిపి

వేయలేరన్నారు. దేశంలో ముస్లింలు, క్రైస్తవుల డీఎన్ఏలలో ఆయా మతాల మూలాలు లేవని, వీళ్ళందరూ భారతీయ మూలవాసులేనని, వాళ్ల స్వీయ రక్షణ కోసం వాళ్లకు వాళ్లే మతం మారారు తప్ప బలవంతంగా ఎవరో మతమార్పిడి చెయ్యలేదని చరిత్ర చెబుతుం దన్నారు. ఇలా పరిశోధనలు చేసిన శాస్త్రవేత్తలందరూ గొప్ప మానవతావాదులన్నారు. ఉపాధ్యాయులు చరిత్ర సత్యాలకు, శాస్త్రీయ విద్యకు కట్టుబడి ఉండి భావి పౌరులను తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.



పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ, పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వ రరావు మాట్లాడుతూ గుంటూరు చారిత్రక, సాంస్కృతిక విద్యా వికాస కేంద్రంగా ఉందన్నారు. యుటిఎఫ్ ఉద్యమ నిర్మాత చెన్నుపాటి నుండి ఈ తరం అంజిరెడ్డి వరకు అనేకమంది యుటిఎఫ్ నాయకులను గుంటూరు జిల్లా అందించిందన్నారు. చెన్నుపాటి నుండి ఈ 80 సం॥ల ప్రయాణంలో యుటిఎఫ్ నియమ నిబంధనలను తయారు చేసుకుని సామ్రాజ్యవాధాన్ని అంతం చేయాలని, సమసమాజం నిర్మించాలనే ఉద్దేశంతో పాలసీ స్టేట్‌మెంట్‌ను తయారు చేసుకుని ముందుకు తీసుకుపోతున్నా మన్నారు. యటిఎఫ్ కార్యకర్తలందరూ హక్కుల కోసమే కాక ప్రభుత్వ విద్యారంగ బలోపేతం కోసం పోరాటాలు నిర్మించాలని తెలిపారు.



రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి లోగా పిఆర్సి కమిటీ నియమించాలని లేకపోతే జనవరి 20నుండి యుటిఎఫ్ ఉద్య మాలకు సిద్ధమవుతుందని తెలిపారు. అలాగే ప్రభుత్వం ఫిబ్రవరి నెల నుంచి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిం చాలని కోరారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఉపా ధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలన్ని ఒంటిని చెల్లించాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన 30వేల కోట్ల ఆర్థిక బకాయిలకు రోడ్ మ్యాప్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. బకాయి ఉన్న డిఏలతో పాటు పిఆర్‌సి కమిషన్ నియమించి 29% ఐ.ఆర్. ప్రకటించాలని కోరారు. సిపిఎస్ విధానం స్థానంలో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాల న్నారు. పాఠశాల కమిషనర్ ఉపా ధ్యాయుల పట్ల, అధికారుల పట్ల నిర్బంధ వైఖరి ఆలంబిస్తున్నారని ఆరోపించారు. ఉపా ధ్యాయులకు బోధన కంటే బోధనేతర కార్యక్రమాలు ఎక్కువ కావడం వలన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించుటలో ఉపాధ్యాయులు తగిన శ్రద్ధ వహించలేక పోతున్నారనే ఆరోపించారు. పాఠశాలలు కాపాడుకోవడంలో భాగంగా ఫిబ్రవరి నుండే యు.టి.ఎఫ్ కార్యకర్తలంతా స్వచ్ఛందంగా ఎన్‌రోల్‌మెంంట్ కార్యక్రమంలో ఉద్యమంలా పాల్గొనాలని పిలుపునివ్వడమే గాక ఆ మేరకు ఒక తీర్మానం ప్రవేశపెట్టారు. దాన్ని సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఉమ్మడి ఫెడరేషన్ వ్యవస్థపక సభ్యులు, యుటిఎఫ్ తొలి ఉపాధ్యక్షులుగా పని చేసి 97ఏళ్ల వయసులోనూ ఈ సమావేశానికి హాజరైన టి.అంజిరెడ్డిని అతిథులు, రాష్ట్ర నాయకులు సత్కరించారు.



గంజాయి, మాదక ద్రవ్యాలకు బానిసలై బంగారు భవిష్యత్తును కోల్పోతున్న భావిపౌరులను రక్షించుకుందామనే నినాదంతో రాష్ట్ర కమిటీ తయారు చేసిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.

సమావేశానంతరం ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయించాలని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో రివ్యూ పిటీషన్ వేయాలనే డిమాండ్‌తో ఏ.సీ.కాలేజీ నుండి వెంకటేశ్వర విజ్ఞాన కేంద్రం మీదుగా వేలాది మంది ఉపాధ్యా యులతో మహా ప్రదర్శన జరిగింది.

భోజనానంతరం రెవెన్యూ కళ్యాణ మండపంలో నక్కా వెంకటేశ్వర్లు అధ్యక్షతన రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల ప్రతినిధుల సభ ప్రారంభమైంది. సమావేశం మొదట ఈ మధ్య కాలంలో అమరులైన ఉద్యమకారులు, వివిధ రంగాల ప్రముఖులకు సంతాపం ప్రకటించింది. కొమ్మోజు శ్రీనివాసరావు దీన్ని ప్రతిపాదించారు.

అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకొనే దిశగా మన సమావేశం నిర్ణయాలు చేసి, కార్యాచరణ రూపొందిం చాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పి.డి.ఎఫ్ మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు సమావేశాలు ప్రారంభిస్తూ అంతర్జాతీయ, జాతీయ రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిణామాలను, విద్యా రంగాన్ని, ఉద్యోగ,ఉపాధ్యా యులను అవి ఎలా ప్రభావితం చేస్తాయో వివరించారు. లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరగనున్న దేశ వ్యాప్త కార్మిక సమ్మెకు ఉపాధ్యాయులు సంపూర్ణ మద్దతు పలకాలని పిలుపునిచ్చారు.

కె.ఎస్.ఎస్.ప్రసాద్ సంఘ నివేదికను, ఆర్.మోహనరావు ఆర్థిక నివేదికను, టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు ఆడిట్ నివేదికను, కె.సురేష్ కుమార్ "ఐక్య ఉపాధ్యాయ" పత్రిక నివేదికను, ఎస్.పి.మనోహర్ కుమార్ కుటుంబ సంక్షేమ పథకం నివేదికను, ప్రచురణల కమిటీ నివేదికను జి.హనుమంతరావు, మహిళా సబ్ కమిటీ నివేదికను ఏ.ఎన్.కుసుమకుమారి, మునిసిపల్ సబ్ కమిటీ నివేదికను ఎన్.నవకోటేశ్వరరావు మరియు ట్రైబల్ వెల్ఫేర్ సబ్ కమిటీ నివేదికను ఎస్.మురళీ మోహనరావు ప్రవేశపెట్టారు.

రెండవ రోజు అన్ని నివేదికలు మరియు జిల్లాల్లో జరిగిన కార్యక్రమాలను సమీక్షిస్తూ 29 జిల్లాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శు లు చర్చల్లో పాల్గొన్నారు. ఎస్.కిషోర్ కుమార్ ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేసి, పదోన్నతులు కల్పించాలి, 2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయిం చాలి, 12వ పిఆర్సీ కమీషన్ ను పునరుద్ధరించి 29% ఐ.ఆర్. ప్రకటించాలి, ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి, మోడల్ ప్రాథమిక పాఠశాలల్లో 5గురు ఉపాధ్యాయులను నియమించాలి, మునిసిపల్ ఉపాధ్యాయులకు పి.ఎఫ్. సౌకర్యం కల్పించాలి, ఉపా ధ్యాయులను బోధనకే పరిమితం చేరాలి, గిరిజన సంక్షేమ

(తరువాయి 12వ పేజీ)




# సిలబస్ మార్పులపై ఉపాధ్యాయులు గళం విప్పాలి

**జనవరి 10న గుంటూరు ఏసీ కాలేజ్ ప్రాంగణంలో జరిగిన యుటిఎఫ్ 51వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ప్రముఖ జీవవైవిధ్య శాస్త్ర నిపుణుడు, కేంద్ర ప్రభుత్వ సాహిత్య అకాడమీ గ్రహీత డాక్టర్ దేవరాజు మహారాజు ప్రధాన వక్తగా పాల్గొని జాతీయ స్థాయిలో జరుగుతున్న ఎన్నో ఆసక్తికరమైన అంశాలు ఆయన వివరించారు. ఆయన ఉపన్యాస సారాంశాన్ని ఆయన మాటల్లోనే విందాం!**

ప్రస్తుతం ఉన్న కేంద్ర ప్రభుత్వం తొలుత సంపూర్ణ మెజార్టీతో గెలిచింది. ఆ తర్వాత ఓట్ల కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా చంకలో రెండు కర్రల ఊతంతో తప్ప స్వతంత్రంగా గెలవలేకపోయింది. కారణం ప్రభుత్వం పాలన విధానమే. ఆ ఊత కర్ర ఒకటి మన రాష్ట్రంలో కూడా ఉంది. బెంగాల్‌లో మమతనో, తమిళనాడులో స్టాలిన్‌ను ఎదుర్కొంటారులే అని మనం చైతన్యం లేకుండా ఊరుకుంటే పొరపాటే. మనం కూడా నిరంకుశాలపై పోరాటాలు చేయాల్సిన అవసరం ఉంది. 2017లో అంతర్జాతీయ సైకలాజికల్ సొసైటీ ప్రపంచవ్యాప్తంగా అధ్యయనం చేసి ఒక విలువైన సూచన చేసింది. అది భారత దేశంలో ఇప్పుడున్న పరిస్థితులకు నూటికి నూరుపాళ్ళు అన్వయం అవుతుంది. సైకలాజికల్ సొసైటీ రిపోర్టు ఇప్పుడు నేను మీ ముందు ఉంచుతాను.

ఒకరు మరొకరు మీద, ఒక వర్గం మరొక వర్గం మీద, ఒక మతం ఇంకో మతం మీద ద్వేషం వహిస్తూవుంటే తీవ్ర పరిణామాలుగా మారతాయి. ముఖ్యంగా ఎదుగుతున్న పిల్లల్లో అంటే 8 నుంచి 12 ఏళ్ల లోపు పిల్లల్లో ద్వేష బీజాలు నాటితే వారు మంచి పౌరులుగా ఎలా ఎదగగలరు? అవి దేశ భవిష్యత్తుకే కాదు చివరికి ప్రపంచ భవిష్యత్తుకీ చాలా ప్రమాదం. ఈ దశలో పిల్లల్లో నైతికత, పరిణితి, మానవీయ విలువలు పట్ల అవగాహన పెరుగుతూ ఉంటాయి. ఆ సున్నితమైన దశలో వారి పట్ల వారిని దూరం చేయటానికి హింస, అబద్ధాలు, కుట్రలు, ద్వేషాలు నేర్పించినప్పుడు వారు ఎదిగి సత్యవంతులు గా ఎలా కాగలరు? నీతిమంతులుగా ఎలా కాగలరు? క్రమశిక్షణ గలవారుగా ఎలా కాగలరు? ఇటీవల ఎన్‌సిఇఆర్‌టి, సీబీఎస్ఇ కేంద్ర ప్రభుత్వం ప్రభావంతో కాషాయీకరణలో పడిపోయి అస్తిత్వాన్ని కోల్పోయి భజనలు చేస్తున్నాయి. హేతుబద్ధమైన విషయాలు మొత్తం తొలగించి అహేతుకమైన విషయాలు సిలబస్‌లో పెట్టారు. మనిషి ఎదుగుదలకు హేతువు, సైంటిఫిక్ టెంపర్ అవసరం.

మానవీయ విలువలు అవసరం. వీటిని తోసేసి మేము ఇంకేదో నేర్పిస్తాం అంటే కుదురుతుందా?. మామూలు పౌరుల కంటే ఈ సమాజం పట్ల ఉపాధ్యాయుల మీద ఎక్కువ బాధ్యత ఉంది. ఈ విషయాల పట్ల ఉపాధ్యాయులుగా మీరు సీరియస్ గా ఆలోచించాలి.

పిల్లల భవిష్యత్తు మార్చే అవకాశమున్న గొప్ప వృత్తి ఉపాధ్యాయులు. దేశంలోపల జరుగుతున్న పరిస్థితిని మన అవగతం చేసుకుని పిల్లల్ని ఎలా మౌల్డ్ చేయాలి అన్న విషయం మనమే నిర్ధారించుకోవాలి. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పరిణామా లను తెలుసుకొని ఆకళింపు చేసుకోవాలి. ఒకవేళ సిలబస్‌లో ప్రాధాన్యత అంశాలు లేనప్పటికీ మీరు సమయం కుదుర్చుకొని తరగతి గదిలో విజ్ఞాన ప్రబోధం చేయాల్సిన కర్తవ్యం మీది. సిలబస్ కోసం చూసుకోకుండా పిల్లల మెదళ్ళను హేతు బద్ధమైన విశ్వ జ్ఞానం నింపాల్సిన బాధ్యత మీది. ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తత్వం ఏమిటంటే ఈ దేశంలోగాని, రాష్ట్రంలోగాని ప్రశ్న బతికుండ కూడదు. ప్రశ్నించే వారిని శిక్షించడమే!

ప్రశ్నించే వారిని కనుమరుగు చేయడమే వాళ్ల పని. ప్రశ్నించే మానవాదులను, హేతువాదులను, కవులను, రచయితలను, దర్శకులను ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. దబోల్కర్, గౌరీ లంకేష్ వంటి వారి పరిస్థితులు మనందరం చూసే ఉన్నాం. అందుకే చాలామంది మేధావులు, రచయితలు, దర్శకులు తమకు వచ్చిన పురస్కారాలన్నీ తిప్పి కొట్టారు. నేను రాసిన రెండు పుస్తకాలు **'దేశంలో సైన్సుకు గడ్డు కాలం'** మానవ చరిత్ర ఎక్కడ ప్రారంభమైంది' నిన్నన ఇక్కడే ఆవిష్కరించాము. వైజ్ఞానిక స్పృహ కోసం, పిల్లల భవిష్యత్తు అటు నడిపించడం కోసం మీరు తప్పనిసరిగా ఈ పుస్తకాలు చదవాలి. కేవలం ప్రశ్నే కాదు, సైంటిఫిక్ టెంపర్ కూడా బ్రతికి ఉండకూడదు. మన నాయకులు కావాల్సింది జనం మూఢత్వంలో మగ్గాలి. అమెరికా విలేకర్లు వచ్చినప్పుడు పది ప్రశ్నలు వేస్తే ఒక్కదానికి కూడా సరైన సమాధానం ఇవ్వకుండా ప్రజాస్వామ్యం మా డిఎన్ఏలో ఉంది అని పొంతనలేని సమాధానం చెప్పి తప్పించుకుని వెళ్లిపోయారు. ఇది మన దేశ నాయకుల పరిస్థితి. ప్రధాన నాయకులందరి అల్లుళ్లు ముస్లింలు. లాంగ్ జుబ్బాలు ఈ రోజున పొడవైన జుబ్బాలు, కుర్తాలు, శార్వాణీలు అందరూ ధరిస్తున్నారు కదా! ఇవ్వన్నీ ముస్లిం దుస్తులు. మరి ముస్లింలను దూషిస్తూ వారి వస్త్రాదరణ ఎందుకు చేస్తున్నారు? రాముడు, కృష్ణుడు ధరించిన బట్టలు వేసుకోవచ్చు కదా?

ఒకవైపు బుద్ధుడిని పొగుడుతూనే బౌద్ధ ఆరామాలను నాశనం చేస్తున్నారు. నాయకులు వాళ్ల పిల్లల్ని ఆక్స్‌ఫర్డ్, క్రేంబిడ్జి విశ్వ విద్యాలయాల్లో చదివించుకుంటూ మన పిల్లల్ని మాత్రం జైశ్రీరామ్ అంటూ రోడ్లమీద తిరిగేలా చేస్తున్నారు. మొట్టమొదటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ గురించి ఎవరైనా మాట్లాడితే ఇక్కడ శిక్షలు పడుతున్నాయి. మైనార్టీలను దేశంలో కన్నబిడ్డల్లా

చూసుకుంటున్నామని అంతర్జాతీయ వేదికల మీద చెప్తుంటారు. కానీ దేశంలోపల వాళ్ల పరిస్థితి మనకు తెలుసు. విదేశాలకు వెళ్ళినప్పుడు మేము ప్రజాస్వామ్యాన్ని గొప్పగా కాపాడుకుంటు న్నామని కబుర్లు చెబుతారు. దేశంలో ప్రజాస్వామ్య విలువలు ఎలా ఉన్నాయో? మనం రోజూ చూస్తూనే ఉన్నాం. ఇటీవల సిలబస్‌లో 1800 మార్పులు చేశారు. ఇవన్నీ కూడా సహేతుకం కాని మార్పులు. బిడ్డల భవిష్యత్తుని అగమ్యం చేసే మార్పులు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో కనీసం మూడు రోజులపాటు రాష్ట్రస్థాయిలో సెమినార్ పెట్టాలని నేను కోరుతున్నాను. వీటన్నిటి గురించి చర్చించి ఉపాధ్యాయులు తెలుసుకోవడానికి ఒక సదవకాశం అవుతుంది. సైన్సు, చరిత్ర, సామాన్య శాస్త్రం ఇలా సబ్జెక్టుల వారి నిపుణులతో సిలబస్ పై ఒక సదస్సు నిర్వహించడం చాలా అవసరం.

ఎన్ఇపి–2020 చాలా లోపభూయిష్టంగా ఉంది. సమాజా నికి అవసర మైన, భావి భారత పౌరులకు ఉపయోగపడే చాలా విషయాలు సిలబస్ నుంచి తొలగించడం దారుణం. మన ఉనికిని తెలుసు కోవడానికి ఉపయోగించే ఫాజిల్ రికార్డ్స్ ప్రస్తుత సిలబస్ నుంచి తొలగించారు. జీవ పరిణామం ఎలా జరిగింది? మన పూర్వీకులు ఎవరు? ఫాజిల్ రికార్డ్స్ ద్వారానే వైజ్ఞానిక శాస్త్రవేత్తలు కనుగొంటారు. ఉదాహరణకి హైదరాబాద్‌కు చెందిన సిసిఎండిలో చీఫ్ సైంటిస్ట్ తంగరాజ్ అండమాన్ నికోబార్‌కు అక్కడ భాష తెలిసిన వారిని వెంటబెట్టుకుని వెళ్ళారు. అక్కడ వాళ్లతో గడిపి ఆదిమ జాతులపై పరిశోధనలు చేశారు. వాళ్ళు ఇప్పటికీ చేపలు వేటాడుకుంటూ ఆదిమ జాతులు గానే ఉన్నారు. వారి రక్తం, వెంట్రుకలు నమూనాలు సేకరించి హైదరాబాద్ తీసుకొచ్చి సీసీఎమ్బీలో పరిశోధనలు చేశారు.

సింధు నాగరికత కాలంలో ఇక్కడ జరిగిన అనేక దాడులు వల్ల చాలామంది ఇక్కడి మూలవాసులు అండమాన్ నికోబార్ దీవులకు పారిపోయారు. వారు తరతరాలుగా అక్కడే స్థిరపడ్డారు. వారే ఈ ఆదిమ జాతులని నిర్ధారణ అయింది. ఇదంతా ఫాజిల్ రికార్డ్స్ వల్ల సాధ్యమయింది. మరి ఈ పాజిల్ రికార్డ్స్ లేకపోతే ఇది ఎలా తెలిసేది. ఇప్పుడు సిలబస్‌లో పాజిల్ రికార్డ్స్ లేకపోతే భవిష్యత్తు తరాల పిల్లల అధ్యయనాలు ఎలా సాధ్యమవుతుంది? సింధు ప్రాంతంలో పురావస్తు శాఖ వారు త్రవ్వకాలు జరిపి 50–60 అస్థిపంజరాలు సేకరించారు. డీఎన్ఏ నమూనాల ద్వారా వాటిని పరీక్షలు చేశారు. తద్వారా భారతీయ మూలవాసుల డిఎన్ఏ తెలిసింది. వారు ప్రపంచంలో ఏ ఏ ప్రాంతాలకి వలస వెళ్లారనేది ఈ పాజిల్ రికార్డ్స్ ద్వారా తెలుస్తోంది. ఒక విషయం... సుమారు 4000 సంవత్సరాల క్రితం ఈ దేశ మూలవాసులు ఆస్ట్రేలియాకు చేరుకున్నారు. అసలు ఓడలే లేని ఆ రోజుల్లో ఈ మహాసముద్రాలు వాళ్లు ఎలా ఈదుకుంటూ వెళ్లారు?

ఇలాంటి ప్రశ్నలు ఎన్నో కొత్త ఆవిష్కరణకు దారి తీస్తాయి. జీవ పరిణామం ఎలా ఏర్పడింది. వెన్నెముక ఉన్న జాతులు వెన్నెముక లేని జాతుల నుండి ఎలా వేరు పడ్డాయి. నరజాతి ఎలా రూపొందింది? మానవజాతి అంటే హోమోసెపియన్ పరిణామ క్రమం ఏమిటి అనేది కూడా ఫాజిల్ రికార్డ్ చదవకుండా తెలియదు. హేతువాదం, మానవ వాదం, పరిణామక్రమం వంటి సాంకేతిక దృక్పథ అంశాలు లేకుండా ఉంటే అది సైన్స్ అవుతుందా?. సిలబస్‌లో అనంతమైన విషయాలు తీసేశారు. ఇది బిడ్డల భావి భవిష్యత్తుకు ఎంతో ఉపద్రవం. ప్రతీ ప్రభుత్వం ముఖ్యంగా రెండు విషయాలు మీద దృష్టి సారించాలి. ఒకటి ప్రజల ఆరోగ్యాన్ని అందించే వైద్యం, రెండోది విద్య. సరైన విద్య ఇప్పటి యువతీ యువకులకు అందిస్తేనే అది వాళ్ళ పిల్లలకు... మళ్ళా వాళ్ల పిల్లలకు అలా భావితరాలకు జ్ఞానం అందుతుంది. ఒక మంచి విద్య ఒక తరం నుంచి మరొక తరానికి అలా సమాజంలో భవిష్యత్ తరాలకు జ్ఞానం అందుతూ ఉంటుంది. విద్యను నాశనం చేస్తే భవిష్యత్తు తరాలను నాశనం చేసినట్టే. వైద్యం కంటే కూడా విద్య చాలా ముఖ్యమైనది. ఈ విద్య మార్పు విషయంలో మీరు చాలా జాగ్రత్తగా ఉండాలి. మీరు జీతభత్యాలు, ఆర్థిక బకాయిలు కోసం, హక్కుల కోసం ఉద్యమాలు చేయండి. వాటికి మాలాంటి వాళ్ళ సపోర్టు పూర్తిగా ఉంటుంది. అలాగే సమాజ భవిష్యత్తు కోసం సిలబస్ వ్యతిరేక ఉద్యమాలు చేపట్టాలి. మీరు చేసే ఉద్యమాలకు విద్యార్థులు, పౌరులు మద్దతు కూడా ఉంటుంది. కచ్చితంగా ఉపాధ్యాయులు సిలబస్ పై ప్రజా ఉద్యమాలు చేపట్టాలి.రసాయన శాస్త్రంలో పిరియాడిక్ టేబుల్‌ని తీసేసారు. పీరియాడిక్ టేబుల్ తొలగిస్తే విద్యార్థులకు మూలకాల గురించి ఎలా తెలుస్తుంది? పిల్లలు శక్తివనరులు చదవద్దట, వాళ్లకి జల వనరులు గురించి, జల విద్యుత్ గురించి ఎలా తెలుస్తుంది?

బయోడైవర్సిటీ గురించి చెప్పొద్దట. జీవ పరిణామం గురించి తెలియకపోతే వాళ్లకి మానవ పరిణామం ఎలా తెలుస్తుంది. సైంటిస్టులు, పరిణామ సిద్ధాంతాలు లేనప్పుడే 2500 సంవత్సరాల క్రితమే బుద్ధుడు ఇక్కడ నుంచి కార్యకారణ సంబంధం గురించి చెప్పడం ఎంతో విశేషం. బయోడైవర్సిటీ గురించి సిలబస్ లేకపోతే వాళ్లకి వాతావరణ మార్పులు ఎలా అర్థమవుతాయి? అకాల పరిస్థితులను ఎలా తెలుసుకుంటారు? ఇలా సైన్సు, జ్ఞానం, ఇన్ఫర్మేషన్ అందకుండా మెదళ్ళను మొద్దుబారుస్తున్న ప్రభుత్వాలను మనం ఏం చేయాలి?

ఇప్పుడు దేశ రాజధాని ఢిల్లీ ఎదుర్కొంటున్న ఘోర వాతావరణ పరిస్థితులను, కాలుష్యాన్ని మనం చూస్తూ ఉన్నాం. ఇలాంటి అవసరమైన వాటిపై పార్లమెంటులో చర్చలు ఉండవు. అనవసరమైన విషయాలపై గంటలు గంటలు చర్చలు నడుపుతారు. ఇటీవల వందేమాతరం గురించి కార్యక్రమం చేపట్టారు. బెంగాల్లో ఎన్నికలు ఉన్నాయి కాబట్టి. వందేమాతరంలో సుజాలాం! సుఫలాం! అనే శరణాలతో జాతీయ గీతాన్ని నెహ్రూ, పటేల్, రవీంద్రనాథ్ వంటి ప్రభృతులతో దేశమంతా అంగీకరించింది. అయితే ఇప్పుడు రవీంద్రుడు మరోచోట రాసిన మూడు హిందూ దైవస్మరణ శరణాలను తీసుకొచ్చి పెట్టే కుట్ర జరుగుతోంది. ఎప్పటికప్పుడు, ఎక్కడికక్కడ జరుగుతున్న అన్యాయాలను ఎండ కట్టాల్సిన అవసరం చాలా ఉంది. అందులో ఉపాధ్యాయులుగా మీపై ఎక్కువ బాధ్యత ఉందని నేను భావిస్తు న్నాను. నిన్నటిదాకా మన విద్య గ్లోబల్ స్టాండర్డ్స్‌లో ఉంది. అందుకే మనవాళ్లు ప్రపంచంలో నలుమూలలకు వెళ్లి ఉద్యోగాలు చేయగలుగుతున్నారు. ఇప్పుడు స్టాండర్డ్స్‌ని తగ్గిస్తే ఏమవుతుందో మీరే అర్థం చేసుకోవాలి. హక్కుల గురించి చదవొద్దు, ఉద్యమాల గురించి తెలుసుకోవద్దు, లౌకికవాదం అసలే వద్దు, నక్సలిజం గురించి పిల్లలకు తెలియకూడదు అంటున్నారు."బేటి బచావో!– బేటి పడావో!"అన్నారు కదా!

మహిళలకు రక్షణ ఎక్కడుంది? ఇలాంటి విషయాలన్నీ మానేసి రామాయణం, మహాభారతం, తీర్థయాత్రలు కుంభమేళా ప్రాసస్త్యం, శాస్త్రీయ నృత్యాలు చదువుకోవాలట. ఇవా పిల్లలకు చెప్పాల్సింది పార్టీకి ఆలోచన. చరిత్ర మనం కప్పిపుచ్చితే మరుగున పడిపోదు. మొగలులు ఎలా వచ్చారు? వాళ్లు దేశంలో ఏం చేశారు అన్నవాటిపై ప్రముఖ రచయితలు రాసిన వందలాది పుస్తకాలు ఉన్నాయి. చాలా చలనచిత్రాలు కూడా ఉన్నాయి. అవి మాట్లాడుతూనే ఉంటాయి. వాస్తవాలను చెపూనే ఉంటాయి. మనం వాటిని గమనించాలి. ఇప్పుడు హిందూ చక్రవర్తులు శివాజీ, రాణా ప్రతాప్‌లను హీరోలుగా చెప్తున్నారు. కానీ వీరు మొఘలులు పై యుద్ధాలు చేశారు.

మొగలను చరిత్ర సిలబస్ నుంచి తీసేశారు. వీరు ఎవరితో యుద్ధం చేసినట్లు. విలన్లు లేకుండా హీరోలు ఎలా అవుతారు. గాల్లో యుద్ధాలు చేసినట్లా? మనం దాచేసినా పిల్లలు ఈ విషయాన్ని గమనిస్తారు. రేపు వాళ్ళు అడుగుతారు. కుతుబ్మినార్, చార్మినార్, తాజ్ మహల్ ఎర్రకోట చూసినప్పుడు వీటిని ఎవరు కట్టించారని? అప్పుడు ఏం చెప్తారు. షా చక్రవర్తి, మోడీ చక్రవర్తి అని చెప్తారా? గత 12 ఏళ్లగా దేశంలో పేర్లు మార్చడం తప్ప వీళ్ళు ఏం చేశారు? ఒక భారీ ప్రాజెక్టు కట్టారా? ఒక ఫ్యాక్టరీ కట్టారా? ఒక ఉక్కు పరిశ్రమ నిర్మించారా? ఓ కొత్త యూనివర్సిటీ ఏర్పాటు చేశారా? మీరు గల్లీల పేర్లు, వీధుల పేర్లు, ఊర్ల పేర్లు, ప్రాంతాల పేర్లు మారుస్తు న్నారు కదా?! దయచేసి మరో రెండు పేర్లు మార్చండి. మార్చగలిగితే రూపాయి పేరును డాలర్‌గా మార్చండి దాని విలువ పడిపోదు. కాలుష్యం పేరు శుభ్రతగా మార్చండి. అది పెరిగినా సమాజనికి ఏమీ నష్టం కాదు. వీళ్ళు ఏం చేస్తున్నారంటే! ఎక్కడన్నా రాకెట్ ప్రయోగం జరిగితే వెళ్లి కూర్చుంటున్నారు. ఇస్రో స్థాపించింది నెహ్రూ కాదా?! ఐఐఎమ్‌లు, ఐఐటీలు ఏర్పాటుచేసి మన విద్యార్థులు విదేశాల్లో ఉద్యోగాలు చేసేటట్టు చేసింది నెహ్రూ కాదా?! అసలు మీ పాలనలో కొత్తగా ఏం చేశారు? రాకెట్ పరిశోధన కేంద్రాలకు యాన్యువల్ గ్రాంట్ కూడా ఇవ్వట్లేదు. మరొక దారుణం ఏమిటంటే ప్రయోగం చేసిన రాకెట్ కూలిపోయిందని శాస్త్రజ్ఞులు, సిబ్బంది జీతాలు మూడు నెలలు నిలిపేశారు. శాస్త్రజ్ఞులు పరిశోధనలు చేస్తూ ఉంటారు. కొన్ని విజయవంతం అవుతాయి. మరికొన్ని ఫెయిల్ అవుతాయి. పెన్సిలిన్ కనుగొన్న ఫ్లెమింగ్ కూడా 100 సార్లు ఫెయిల్ అయిన తర్వాతే మందు కనిపెట్టగలిగాడు. శాస్త్రజ్ఞులు లోపాల సవరించుకుంటూ పదేపదే ప్రయోగాలు చేస్తూ విజయవంతం అవ్వడానికి కృషి చేస్తుంటారు. శాస్త్రజ్ఞులు తమ కోసమో, బంధువుల కోసమో! తమ ప్రాంతవాసులు కోసమో కనిపెట్టరు. వాళ్లు మొత్తం సమాజం కోసం కనిపెడుతుంటారు. వాళ్లు నిజమైన మానవ వాదులు. అటువంటి వాళ్ళ వేతనాలు నిలిపివేయటం ఎంతవరకు సమంజసమో మీరే అర్థం చేసుకోవాలి. ఉపాధ్యాయు లుగా మీరు శాస్త్రజ్ఞులు వారు కనిపెట్టిన విషయాల గురించి చెప్పడమే కాకుండా అందుకోసం వారు పడ్డ తపన, కృషి కూడా చెప్పాలి. సూర్యుడు భూమి చుట్టూ తిరగడం లేదు. భూమే సూర్యుడి చుట్టూ తిరుగుతోంది అన్నందుకు బ్రూనోని ఇటలీలో బట్టలు విప్పి తలకిందులుగా వేలాడదీసి కింద నిప్పు పెట్టి అంటించేశారు. నేను చెప్పేది తప్పు అని ఒప్పుకుంటే విడిచిపెడతామన్నారు. ససేమిరా!నేను చెప్పేది నిజం! నన్ను చంపుతున్నందుకు భయపడను కానీ మీరు నిజం గ్రహించాక భవిష్యత్తులో తరతరాలు బాధపడతారు అన్నాడు బ్రూనో. మనం దానికి ఇప్పటికీ చింతిస్తూనే ఉన్నాం. ఇలా వందల, వేల మంది శాస్త్రజ్ఞులు ఈ సమాజానికి విజ్ఞానం అందించే ప్రయత్నంలో అజ్ఞానుల చేతుల్లో అర్పణమైపోయారు. ఇప్పుడు ఆపరేషన్ (సర్జరీ) చేసి చాలా అనారోగ్య సమస్యలు, గాయాలు తగ్గిస్తున్నారు.

ఆపరేషన్ చేసి చాలా ప్రాణాలు కూడా నిలుపుతున్నారు వైద్యనిపుణులు. ఈ ఆపరేషన్లు వాడుకలో రావడం వెనుక ఎంతో త్యాగం ఉంది. ఒకప్పుడు బ్రతికి ఉన్న వాణ్నే కాదు! చనిపోయిన వాళ్లని కూడా కొయ్యడానికి వీల్లేదు. అటువంటి రోజుల్లో వందల సంవత్సరాల కిందట ఒక వైద్య శాస్త్రవేత్త రహస్యంగా అర్ధరాత్రి స్మశానానికి వెళ్లి పూడ్చిన శవాలను పైకి తీసి, కోసి ఏ అవయం ఎక్కడ ఉంది తెలుసుకొని, బొమ్మలు వేసుకుని, ఇంటికి తీసుకొచ్చి అధ్యయనం చేయడం వల్లే ఆపరేషన్ ప్రక్రియ అంతగా అభివృద్ధి చెందింది. ఇవాళ మైక్రోసర్జరీలే కాదు, ఏఐ ద్వారా ఎక్కడో ఉండి కూడా హైటెక్ విధానములో ఆపరేషన్ చేసే ప్రక్రియలు అందుబాటులోకి వచ్చేసాయి.. ఇలా సైన్స్ అభివృద్ధి చెందుతూ ఉంటే ... ప్రపంచం ఎంతో ముందుకి సాగిపోతుంటే మనదేశంలో మాత్రం సైన్స్‌ని వదిలేసి, ముఖ్యమైన విషయాలను విడిచిపెట్టి ఇంకేదో చేద్దామంటే అది కుదురుతుందా? ఉపాధ్యాయులు ఇలాంటి విషయాలను గమనించాలి. మొఘలులను అక్రమ దారులు, దోచుకు పోయేవారు, మతమార్పిడి చేశారు అని నిందిస్తూ ఉంటారు. కానీ అది చాలా తప్పు. మనకు తెలుసు బ్రిటిష్ వారు మన సంపదను చాలా కొల్లగొట్టి వాళ్ల దేశానికి తరలించుకుపోయారు. ఉదాహరణకి దక్షిణ ప్రాంతం నుంచి విలువైన కోహినూర్ వజ్రం తీసుకెళ్లిపోయి వాళ్ళ మ్యూజియంలో పెట్టుకున్నారు. అది ఈనాటికి అక్కడ ధగధగా మెరిసిపోతోంది. కానీ మొఘలులు మన సంపదను ఎక్కడికి తీసుకెళ్లారు. ఎవరైనా నిరూపించగలరా? వాళ్లు ఈ దేశాన్ని సొంత దేశంలాగ భావించారు. తమది భారతదేశం అన్నట్టుగానే ఇక్కడ బతికారు. అక్బర్ మొదలు చాలామంది చక్రవర్తులు హిందువులను తమ రాణులుగా చేసుకున్నారు. చాలామంది మొఘల చక్రవర్తుల తల్లులు, పిన్నులు హిందువులు. మొఘలులు మత సామరస్యం కోసం విశేషమైన కృషి చేశారు. అలాంటప్పుడు వాళ్ల పాలనా కాలంలో ఎందుకు చాలామంది ముస్లింలుగా మారారు అనే అనుమానం రావచ్చు. దానికి కారణం కూడా మనం చెప్పాలి. ఆ రోజుల్లో స్థానికంగా ఉండే జమీందారులు అజమాయిషీ, వైదిక బ్రాహ్మణులు పెట్టే చిత్రహింసలు భరించలేక చాలామంది పేదలు, అణగారిన వర్గాలు తమను తాను రక్షించుకోవడం కోసం మొగలు చక్రవర్తుల శరణుగోరి ముస్లింలుగా మారారు. దళితులు వీధుల్లో నడిచేటప్పుడు అడుగు ముద్రలు పడకూడదని చీపురు కట్ట వెనకాల కట్టుకోవాలి, ఉమ్ము ఊయకూడదని మెళ్ళో ముంతకట్టుకోవాలి. సతీసహగమనం వంటి దారుణ సంప్రదా యాలు. పదేళ్లు నిండని పసిపిల్లైనా సరే భర్త చనిపోయారని బలవంతంగా కర్రలతో మంటల్లోకి తోసేసే వాసవిక సంప్రదాయాలు. ఇవన్నీ తట్టుకోలేక చాలామంది బాధితులు ముస్లిం రాజుల ఆశ్రయం కోరి రక్షణ కోసం ముస్లింలుగా మారిపోయారు. ఈ దేశంలో ఉన్న ముస్లింలు, క్రైస్తవులు విదేశాల నుంచి వచ్చినవాళ్ళు కాదు. ఈ దేశ మూలాలు ఉన్నవాళ్లు. ఈ దేశ మూలవాసులే. బ్రిటిష్ వారి హయాంలో వాళ్ల

పాఠశాలల్లో చదువుకుంటూ, వాళ్ల దగ్గర సేద తీరుతూ చాలామంది ఇష్టపూర్వకంగానే క్రైస్తవ మతం స్వీకరించారు. కానీ బలవంతపు మతమార్పిళ్ళు కావు.

గడచిన ఐదేళ్లలో ప్రభుత్వ నిర్వాకం వల్ల దేశంలో 65.7 లక్షల మంది విద్యార్థులు బడులు మాని పనులు చేసుకుంటూ డ్రాప్ అవుట్స్‌గా బడి బయట తిరుగుతున్నారు. మహా మహా నాయకులు ఉండే ఒక్క గుజరాత్ రాష్ట్రంలోనే 2.5 లక్షల మంది విద్యార్థులు బడికి దూరమయ్యారు. ఇవన్నీ కూడా ఉపాధ్యాయులుగా మనం గమనిస్తూ ఉండాలి. ఇవాళ డ్రగ్ కేసుల్లోనూ, రేప్ కేసుల్లోనూ చిక్కుకుంటున్న వాళ్లంతా అధికార పార్టీకి చెందిన వాళ్లే అని మనం గమనించాలి. మరొక అంశం 54 ఏళ్లు ఈ దేశాన్ని పాలించిన జాతీయ పార్టీ కాంగ్రెస్ ఖాతాలో 138 కోట్ల రూపాయలు ఉంటే ...పదహారేళ్ల పాటు పరిపాలించిన మరో జాతీయ పార్టీ బిజెపి ఖాతాలో 10,110 కోట్ల రూపాయలు ఉన్నాయి. దీన్ని బట్టి ఎవరు నీతిపరులో? ఎవరు అవినీతిపరులలో? మనం తెలుసుకో గలగాలి. ఆర్ఎస్ఎస్ అనేది ఒక అన్ రిజిస్టర్ సంస్థ. ఈ మధ్య కాలంలో 150 కోట్లు పెట్టి 340 గదులు, ఏసీలు, సైబర్ నెట్ లతో అత్యంత విలాసంగా, సకల సదుపాయాలతో అతిపెద్ద కార్యాలయాన్ని నిర్మించుకుంది. ఒక అన్ రిజిస్టర్ సంస్థకు ఇంత పెద్ద ఎత్తున నిధులు ఎలా వచ్చాయి? ఎవరు అడగగలరు. అడిగితే ఏమవుతుంది.మనందరికీ తెలుసు. అటువంటి వాటిని కూడా మనం గమనంలోకి తీసుకోవాలి.

ఈ దేశంలో తొట్ట తొలిగా బాలికల విద్యకి విశేషమైన కృషి చేసింది జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే. వారు పూణేలోని 170 సంవత్సరాల కిందట నిర్మించిన పాఠశాల ఉంది. ప్రభుత్వం దాన్ని ఒక స్మారక చిహ్నంగా తీర్చిదిద్దాలి. పైగా అక్కడ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కూడా బిజెపినే. కానీ ఏం చేశారో తెలుసా? నిర్లక్ష్యంగా ఆ పాఠశాలను కూల్చేశారు. ఇలాంటివి ఈ సమాజానికి సంతోషకర వార్తలా ? అనర్థమా?. ఈ దేశంలో 2500 సంవత్సరాల క్రితమే పర్యావరణాన్ని గమనించి, పక్షులు జంతువులు గమనించి, మనుషులు,మానవ సంబంధాలను గమనించి బుద్ధుడు కార్యకారణ సిద్ధాంతాన్ని చెప్పాడు. అంటే కారణం లేనిదే ఏ కార్యమూ జరగదని. చాలా వైజ్ఞానిక పరిశోధనలకు ఇదే మూల మయింది. డార్విన్, బేకన్,న్యూటన్ వంటి వారి పరిశోధనలు ఇక్కడే జరిగాయి. ప్రపంచ శాస్త్రవేత్త ఐన్స్టీన్ బుద్ధుని కార్యకారణ సిద్ధాంతాన్ని నమోదు చేస్తూ చెప్పిన విషయం ఇది. తొట్ట తొలి ప్రపంచానికి భౌతిక వాదం ఇక్కడ నుంచే ప్రసారమైయింది. చార్వాకుడు ఇక్కడి వాడే. బౌద్ధ దర్శనం, జైనదర్శనం వంటి గొప్ప పుస్తకాలు ఇక్కడ నుంచే వెలువడ్డాయి. ఆక్స్‌ఫర్డ్, క్రేంబిడ్జ్ వంటి విశ్వవిద్యాలయాలు లేక మునుపే ఇక్కడ70 ...80 బౌద్ధ విశ్వవిద్యాలయాలు నడిచాయి. వాటిలో కొన్ని నలంద, తక్షశిల, విక్రమశిల వంటివి. వాటన్నిటినీ నాశనం చేసుకొని, పేరు ప్రఖ్యాతలను పోగొట్టుకొని, దయనీయస్థితిలోకి పడిపోయాం.

బుద్ధుడు చెప్పినట్లు ప్రతి ఉపాధ్యాయుడు మీకు మీరే ఒక జ్ఞాన దీపం కావాలి. అప్పుడే మీ వెలుగు మీ చుటూ ఉన్న వారికి, తద్వారా తరతరాలకు వెళ్తుంది. [

(8వ పేజీ తరువాయి)

పాఠశాలల మరియు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిం చాలి, మోడల్ స్కూల్ టీచర్స్ సర్వీస్ రూల్స్ వెంటనే ప్రకటించాలి, అర్హత గల్గిన ఎస్జిటిలకు స్కూల్ అసిస్టెంట్ (భాషా పండితులు) పదోన్నతులు కల్పించాలి, ప్రాథమిక విద్య మాతృ భాషలోనే జరగాలి, ఉన్నత పాఠశాలల్లో మాతృ భాష మరియు ఆంగ్ల భాషా మాధ్యమాలను కొనసాగిం చాలి, ఎం.టి.ఎస్. ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలి, జెడ్.పి. ఉపాధ్యాయులకు జె.ఎల్. పదోన్నతులు కల్పించాలి, హెల్త్ కార్డుల సమస్యను వేగవంతంగా పరిష్కరించాలి, స్కూల్ అసిస్టెంట్ (స్పెషల్ ఎడ్యుకేషన్) పోస్టులను వెంటనే పదోన్నతులు, నియామకాల ద్వారా భర్తీ చేయాలి, మైనర్ మీడియా పాఠశాలల మరియు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి, పాఠశాలలకు అవసరమైన మౌళిక సదుపాయా లను వెంటనే కల్పించాలి, అసంపూర్ణంగా ఉన్న భవన నిర్మాణాలను పూర్తి చేస్తాయాలి వంటి


తీర్మానాలు ప్రవేశపెట్టారు. అనంతరం కె.ఎస్.ఎస్.ప్రసాద్ చర్చలకు సమాధానం ఇవ్వడమేగాక కర్తవ్యాలు ప్రతిపాదించారు. నివేదికలు, చర్చలు, సమాధానం, తీర్మానాలు మరియు కర్తవ్యాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.

అనంతరం నూతన కమిటీలకు ఎన్నికలు నిర్వహించడంతో సమావేశాలు ముగిశాయి. ఎన్.అరుణకుమారి ఎన్నికల అధికారిగా వ్యవహరించగా, ఎన్.కుమారరాజా సహకారం అందించారు. అన్ని కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. గౌరవాధ్యక్షులుగా కె.శ్రీనివాసరావు, అధ్యక్షులుగా ఎన్.వెంక టేశ్వర్లు, అసోసియేట్ అధ్యక్షులుగా కె.సురేష్ కుమార్, ఏ.ఎన్.కుసుమ కుమారి, ప్రధానకార్యదర్శిగా కె.ఎస్.ఎస్. ప్రసాద్, కోశాధికారిగా ఆర్.మోహనరావు, రాష్ట్ర కార్యదర్శులుగా బి.లక్ష్మిరాజా, ఎస్.పి. మనోహర్ కుమార్, ఎస్.మురళీమోహన్, ఎస్.ఎస్.నాయుడు, ఎన్.నవకోటేశ్వరరావు, కె.ఎ.ఉమామహేశ్వ రరావు, బి.సుభాషిణి, ఎస్.కిషోర్ కుమార్, జి.వి.రమణ, ఎస్.జ్యోతిబసు, వి.శ్రీలక్ష్మి, టి.వి.జి.జి.ఆర్.ఆర్. చక్రవర్తి, ఎస్.జయచంద్రారెడ్డి, కె.శ్రీదేవి, పి.జయకర్, ఎస్.జాబీర్, ఎస్.రవి, కె.శ్రీనివాస్, ఎన్.దేవేంద్రమ్మ

**ఆడిట్ కమిటీ :** కన్వీనర్ గా టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు, సభ్యులుగా జె.ఆర్.సి.పట్నాయక్, టి.విజయసారథి, బి.శ్రీదేవి, ఎం.వి.సుబ్బారెడ్డి, ఎస్.వి.వి.రమణయ్య, పి.ప్రేమ్ కుమార్, ఎస్.పాపారావు, ఎం.కళాధర్,

**కుటుంబ సంక్షేమ పథకం:** అధ్యక్షులుగా కె.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా ఎన్.వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా ఎస్.పి. మనోహర్‌కుమార్, కోశాధికారిగా బి.లక్ష్మిరాజా, డైరక్టర్లుగా ఎస్.ఎస్.నాయుడు, బి.సుభాషిణి, జి.వి.చలపతిశర్మ, జె.సుధాకర్, యు.ఆర్.ఏ.రవికుమార్, ఎస్.కిషోర్ కుమార్, వి.శ్రీలక్ష్మి, జి.వి. రమణ, ఎస్.జయచంద్రారెడ్డి, కె.కృష్ణ, బి.కనకారావు, ఎస్.కె.అబ్దుల్ హై, పి.ఎస్.విజయరామరాజు, కె.వి.వి.నాగేశ్వర రావు, జి.కోదండరావు, జె.ఏ.వి.ఆర్.కె. ఈశ్వరరావు, ఎస్.కె.ఖాజా రహమతుల్లాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన వారందరితో ఎన్నికల అధికారి ప్రతిజ్ఞ చేయించడంతో సమావేశాలు విజయ వంతంగా ముగిశాయి. [

# దేశానికి సత్యాన్వేషకులు కావాలి...



ఎన్.వెంకటేశ్వర్లు
యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు

"సత్యం ఎప్పటికైనా సత్యమే మెజార్టీ ప్రజలు నమ్మటం లేదు కదా అని సత్యం తన నేచర్‌ని మార్చుకోదు. నన్ను చంపితే నాకంటే మీరే ఎక్కువ బాధపడతారు" ఎందుకంటే భవిష్యత్తులో నేను చెప్పిన విషయం వాస్తవమని తెలుసుకుంటారు అంటూ తనను సజీవ దహనం చేస్తున్నప్పుడు చెప్పిన బ్రూనో చెప్పిన మాటలివి. 1600 సం॥ ఫిబ్రవరి 17న సజీవదహనం చేశారు. 39 సం॥ల తర్వాత చేసింది తప్పు అని భావించి ఇటలీ ప్రభుత్వం ఎక్కడైతే బ్రూనోను సజీవదహనం చేసారో అక్కడే స్మారక స్థూపం ఏర్పాటు చేశారు. ఈ సంఘటన నిజం, అభ్యుదయం, ప్రశ్నను సమాజం త్వరగా అంగీకరించదని, సమాజంలో ఉన్న పెత్తందారులు అసలే అంగీకరించరు అని తెలుస్తుంది. ఎందుకంటే శ్రమ చేయకుండా సర్వభోగాలు అనుభవిస్తూ, ఆ భోగాలకు ఇబ్బంది లేకుండా ఉండే భావజాలంని నిరంతరం ప్రచారం చేస్తూ ఉంటారు. దీనికి భిన్నంగా ఏది చెప్పినా అంగీకరించరు. దాడిచేస్తారు. మానసికంగా అవసరమైతే భౌతికంగా సంహరిస్తారు. ఇప్పుడైనా, ఎప్పుడైనా జరుగింది... జరుగుతుంది ఇదే.

**ఏ కాలంలోనైనా....**

యువతకు ప్రశ్నించడం నేర్పుతున్నాడని సోక్రటీస్‌కి విషమిచ్చి చంపారు. గణిత పరిశోధనలు ఆపలేదని ఆర్కిమెడిస్ ను చంపారు. సూర్యకేంద్ర సిద్ధాంతాన్ని అంగీకరించినందుకు గెలీలియోని జైల్లోనే చనిపోయేట్లు చేశారు. పరిణామక్రమ సిద్ధాంతాన్ని ప్రతిపాదించి దానిని వాస్తవం అని చెప్పినందుకు డార్విన్‌ని జైలుపాలు చేసారు. భౌతిక శక్తులు తప్ప మరే అతీత శక్తులు లేవని చెప్పిన భారతీయ మొట్టమొదటి భౌతికవాదులు చార్వాకులను భౌతికంగా సంహరించారు. సతీసహగమన ఆచారాన్ని వ్యతిరేకించిన రాజా రామ్మోహన్ రాయ్, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ఉద్యమించిన కందుకూరి, గురజాడ, స్త్రీ విద్య కోసం పనిచేసిన జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే, కుల వివక్షతను ప్రశ్నించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, పెరియార్ రామస్వామి, పేరులో కులాన్ని తొలగించుకుని సమసమాజం కోసం జీవితాంతం పనిచేసిన పుచ్చలపల్లి సుందరయ్య లాంటి వారు ఎన్నో అవరోధాలు ఎదుర్కొన్నారు.

స్వాతంత్ర ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ నుంచి తెలంగాణ సాయుధ పోరాటంలో బందూకు పట్టిన చాకలి ఐలమ్మ వరకు, అహింసా సిద్ధాంతం అమలుచేసిన మహాత్మాగాంధీ నుండి అడవి పుత్రుల హక్కుల కోసం పనిచేసిన అల్లూరి వరకు వారిని ఎన్నో విధాలుగా హింసించారు, భౌతికంగా చంపారు. వేమన, జాషువా లాంటి వారిని ఇబ్బందులకు గురిచేశారు. ఈరోజు కూడా సత్యాన్ని చెప్పటానికి ప్రయత్నం చేసినటువంటి కల్బుర్గి, గోవింద పన్సారే, నరేంద్ర దబోల్కర్ లాంటివారిని భౌతికంగా చంపిన అరాచకాలు అభ్యుదయంని సహించనివారు నేడు వున్నారు. ఏ సమాజంలోనైనా, ఏ కాలంలోనైనా అభ్యుదయ భావజాలం సమాజ పురోగమనానికి దోహదపడే భావాలను అణగదొక్కటం కోసం నిరంతరం పెత్తం దారులు లేదా పాలకవర్గాలు ప్రయత్నం చేస్తూనే ఉన్నారు.

**ఆధునిక సమాజంలో ...**

చంద్రుని పూర్తి రూపాన్ని, సూర్యుడిలో వాయువులను కొన్ని వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న శత్రువుని చంపే మిస్సైల్స్‌ని ప్రయోగిస్తున్న శాస్త్ర సాంకేతిక రంగం అభివృద్ధి చెందిన నేటి కాలంలో కూడా మధ్యయుగాల చరిత్రను తీసుకురావడం కోసం తాపత్రపడుతున్నారు. తెలుసుకోవాల్సిందే మంటే సత్యం, సంస్కృతి లేదా ధర్మం స్థిరంగా ఉండవు. ఆ,యా కాలాలను బట్టి మారుతూ ఉంటాయి. బానిసలను అమ్మడం ఆనాటి ధర్మం. తనకు నచ్చిన అమ్మాయిని బలవంతంగా తన గుంపు నుంచి తీసుకెళ్లి పెళ్లి చేసుకోవడం ఆరోజు ధర్మం, సత్యం. సతీసహగమనం ఆరోజు ధర్మం; కులం తక్కువ వారు రోడ్లమీదకు తిరగటం తప్పు అన్నారు. ఈ రోజు బానిసలను అమ్మటం, అమ్మాయిని బలవంతంగా పెళ్లిచేసుకోవడం, సతీసహగమనం చేయటం చట్టప్రకారం తప్పు. సత్యం, ధర్మం, సంస్కృతి సంప్రదాయాలు ఆ,యా కాలాలకనుగుణం గానే తప్ప నిరంతరం అవి కొనసాగవు. అలా కొనసాగాలని కోరుకుంటున్నారు అంటేనే మధ్యయుగాల నాటికి ఈ సమాజాన్ని తీసుకెళుతున్నారని అర్థమవుతుంది.

**ఏమి జరగాలి...**

సత్యం చెప్పే వారి సంఖ్య పెరగాలి. నిజాన్ని నిర్భయంగా చెప్పే తరం తయారు కావాలి. ప్రశ్నించే గొంతుకుల సంఖ్య పెరగాలి. తప్పును తప్పు అని చెప్పి, అశాస్త్రీయతను తూలనాడి శాస్త్రీయతవైపు ప్రజలను, అభ్యుదయం వైపు సమాజాన్ని తీసుకువెళ్లే మానవత్వం వున్న నాయకత్వం కావాలి. వీరు పాఠశాలలోనే తయారు కావాలి. ఈ పనిని ఉపాధ్యాయులు తీసుకోవాలి. సిలబస్ పూర్తి చేయడం, పాఠశాల విద్యాశాఖకు గణాంకాలు చెప్పడం వృత్తిలో ఒక భాగం మాత్రమే. కాని, ప్రతిరోజూ విద్యార్థులకు "పెందలకడే నిద్ర లేవాలి. ఉదయాన్నే కాలకృత్యాలు తీర్చుకోవాలి. పెద్దలు చెప్పిన మాటలు వినాలి. గురువులను గౌరవించాలి. అబద్దాలు ఆడరాదు, దొంగతనం చేయరాదు. జీవహింస చేయరాదు. ప్రతీ రోజూ ఉతికిన బట్టలు దరించాలి. ఏ రోజూ పని ఆ రోజు చేయాలి. వేడి పదార్థాలను వీలైనంతవరకు ఇంట్లో చేసిన పదార్థాలను బుజించాలి. కథల పుస్తకాలు ప్రతిరోజూ చదవాలి" అని చెప్పాలి.

సోక్రటీస్ చెప్పినట్లు "ప్రపంచాన్ని ప్రశ్నించడం ద్వారానే నేర్చుకుంటారు. పరీక్షించని, విశ్లేషించని, ఆత్మపరిశీలన చేసుకుని జీవితం వ్యర్థం" అంటారు. తనకేమీ తెలియదు అనుకోవటమే నిజమైన జ్ఞానం. తద్వారా పరిశోధనలు పట్ల జిజ్ఞాస నూతన ఆవిష్కరణలకు దోహదపడుతుందని సోక్రటిస్ చెప్పారు.

వేమన శతకాలు, గుర్రం జాషువా పద్యాలు, సుమతి శతకాలు, కందుకూరి, గురజాడ వెలుగు బాటలు విద్యార్థులకు బోధించాలి. కోపర్నికస్, బ్రూనో, మార్క్స్, బుద్ధుడు, ఆర్యభట్టు, స్వామి వివేకానంద, జ్యోతిరావు, సావిత్రి పూలే లాంటి సత్య శోధకులు నేటి సమాజానికి కావాలి. వీరి జీవిత విషయాలను విద్యలో భాగంగా విద్యార్థులకు నేర్పాలి.

# ఉద్యమ నిలువెత్తు రూపం

# కా॥ అంజిరెడ్డి మాస్టారు





చెన్నుపాటి లక్ష్మయ్య సాన్నిహిత్యం, జైఆంధ్ర విచ్ఛిన్నకర ఉద్యమాలకు వ్యతిరేకంగా సమైక్యాంధ్ర కోసం నిలబడటం, ఏకపక్ష నిరంకుశ నాయకత్వానికి వ్యతిరేకంగా ఉపాధ్యాయ ఉద్యమాన్ని రక్షించుకోవడం కోసం 1974 ఆగస్టు 10 ఏర్పడిన యుటిఎఫ్ నిర్మాతల్లో ఒకరు టి.అంజిరెడ్డి. యుటిఎఫ్ ఆవిర్భావ మొట్టమొదటి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పని చేశారు. వ్యాయామ ఉపాధ్యాయుడైన ఆయన ఎక్కడ ఉద్యోగం చేస్తే అదే గ్రామంలో నివాసం ఉండి అక్కడ ప్రజాతంత్ర ఉద్యమాలకు బాసటగా నిలవడంతో పాటు ప్రజాసంఘాల నిర్మాణంలో క్రియాశీలకంగా వ్యవహరించారు. ఇది ఆనాటి పెత్తందారులకు కంటగింపుగా తయారైంది. అందుకనే ఆయనని పదేపదే బదిలీలు చేశారు. అయినా సరే ఎక్కడికెళ్లినా ప్రశ్నించే తరాన్ని, అభ్యుదయ భావజాలాన్ని విద్యార్థులకు, గ్రామంలో ఉన్న యువతకు నేర్పేవారు. చివరిగా తమ స్వగ్రామం నంబూరులో వ్యాయామ ఉపాధ్యా యులుగా పని చేస్తూ రిటైర్డ్ అయ్యారు.

యుటిఎఫ్ ఉద్యమంలో గుంటూరు జిల్లాలో రాయన్న, విశ్వనాథం నారాయణతో కలిసి ఉద్యమ నిర్మాణంలో ముఖ్యపాత్ర పోషించారు. జిల్లా మొత్తం పర్యటన చేయడంతో పాటు తను ఎక్కడ పర్యటన కోసం వెళ్లినా అక్కడ కార్యకర్త ఇంట్లో ఉండి వాళ్ల యోగక్షేమాన్ని తెలుసుకొని ఉద్యమానికి ఎలా సహకరించాలో ఆ కుటుం బానికి, కార్యకర్తకు నేర్పి నూతన తరాన్ని తయారు చేయడంలో ముఖ్య భూమిక పోషించారు. నేటి గుంటూరు జిల్లా ఉపాధ్యాయ ఉద్యమ కేంద్రం మైనేని భవన్ నిర్మించడంలో ఆనాటి రాజకీయ పార్టీలు అవాంతరాలు సృష్టించినా, ఆర్థికంగా నిర్మించడా నికి ఇబ్బందులు పడ్డా తన సొంత డబ్బులను వెచ్చించడానికి కూడా వెనకాడలేదు. ఆ భవనం ఈరోజు ఉద్యమ కేంద్రంగా విరాజిల్లడానికి ఆయనేసిన పునాదే కారణం.

ప్రభుత్వ బడి బాగుండాలని, ప్రభుత్వ బడిలో పిల్లలకు నాణ్యమైన విద్య, నైతిక విలువలు నేర్పాలని నిరంతరం తపనపడ్డారు. అందుకనే పాఠశాలలలో మౌలిక వసతులు కోసం అవసరమైతే తన జీవితంలో కొంత భాగాన్ని కేటాయించారు. ఎదిగి వచ్చిన ముగ్గురు కొడుకులు అకాల మరణం చెందినా చలించకుండా ఉద్యమంతోనే నిలబడ్డ ధైర్యశాలి. తను ఉపాధ్యాయ ఉద్యమంతో ఉండటం, వామపక్ష ఉద్యమానికి మద్దతుగా నిలవడమే కాదు తన కుటుంబాన్ని మొత్తాన్ని అభ్యుదయ భావజాల పద్ధతిలోనే పెంచిన ఆదర్శమూర్తి ఆయన.

చెన్నుపాటి మరణం తర్వాత యుటిఎఫ్ ఉద్యమానికి అప్పారి, రామిరెడ్డి, మైనేనిలతోపాటు అంజి రెడ్డి రాష్ట్ర కేంద్రానికి పూర్తి సహకారం అందించారు.

గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, నంబూరుకు చెందిన మహాలక్ష్మమ్మ, కోటిరెడ్డి దంపతుల కుమారుడు తియ్యగూర అంజిరెడ్డి. 1934లో జన్మించిన ఆయన 1954లో వ్యాయామ ఉపాధ్యాయులుగా ప్రభుత్వ ఉద్యోగాన్ని పొందారు. తొలిగా ఆయన ప్రస్తుత పల్నాడు జిల్లా ముప్పాళ్ల జిల్లా బోర్డు హైస్కూల్లో ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని వివిధ పాఠశాలల్లో పనిచేసి 1992 జూన్ 30న ఉద్యోగ విరమణ చేసారు.

ఉపాధ్యాయ ఉద్యమాలకు దాదాపు 589 రోజులు లాస్ఆఫ్ పే (జీతం నష్టం) అనుభవించారు. కార్మిక ఉద్యమాల్లో భాగంగా గుంటూరు సబ్‌జైల్లో మూడు నెలలు జైలు జీవితం కూడా అనుభవించారు.

యుటిఎఫ్ భావజాలం కులం, మతం, ప్రాంతం, భాష, రంగు వివక్షత లేని సమాజం వైపు నిలబడాలని ప్రచారం చేసేవారు. అభ్యుదయ భావజాలన్ని నిరంతరం అధ్యయనం చేయడంతో పాటు తన ప్రసంగంలో, ఆచరణలో ప్రస్ఫుటంగా వ్యక్తపరిచేవారు. ఉద్యోగ విరమణ చేసిన తర్వాత కూడా యుటిఎఫ్ ఉద్యమానికి ఆర్థిక సహకారంతోపాటు, ఉద్యమానికి చేదోడు, వాదోడుగా ఉన్నారు. 96 ఏళ్ల వయసులో కూడా సిద్ధాంతం కోసం తపనపడే ఉద్యమ నిలువెత్తు రూపం మన అంజిరెడ్డి. ప్రభుత్వ పాఠశాలలను సమాజంతో కలిసి రక్షించుకునే ఒక సామాజిక ఉద్యమాన్ని నిర్మించడం, భారత రాజ్యాంగ విలువలైన లౌకికతత్వం, సమానత్వం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవటమే వారికి ఇచ్చే ఘనమైన నివాళి. ఆయనకు రెడ్ సెల్యూట్.


# శాస్త్రీయ దృక్పథంతోనే స్వావలంబన సాధ్యం

ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి నెల అంటే శాస్త్రవేత్తలకు, సైన్స్ పట్ల ఆసక్తి ఉన్నవారికి పెద్ద పండుగ.. దీనికి కారణం ప్రపంచ గతిని, స్థితిని మార్చిన అనేక మంది శాస్త్రవేత్తలు, అభ్యుదయ వాదులు తమ తమ ఆవిష్కరణలు ద్వారా మొత్తం ప్రపంచానికి నూతన దారులు తెరిచారు.. బ్రూనో, గెలీలియో, చార్లెస్ డార్విన్ వంటి ఎందరో శాస్త్రవేత్తలు ఈనెలలో జన్మించారు... నూతన ఆవిష్కరణలతో ప్రపంచ గమనాన్ని మార్చారు. మన వరకూ పరిశీలిస్తే, సి.వి. రామన్ తాను కనుగొన్న రామన్ ఎఫెక్ట్ ప్రదర్శన ద్వారా మనదేశానికి గుర్తింపు తేవడం ప్రత్యేకత ఉంది. ఫిబ్రవరి 28వ తేదీన జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మరికొన్ని అంశాలను మననం చేసుకుందాం.

సమాజ అభివృద్ధి శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ముడిపడి ఉన్న విషయాన్ని ప్రపంచ ప్రజలు అందరూ శతాబ్దాలుగా తెలుసుకున్న సజీవ సత్యం.. ఆదిమానవుడి నుంచి నేటి ఆధునిక మానవుడుగా మనిషి ఎదిగిన విధానం అంతా ఏమిటి? ఎందుకు? ఎలా? అనే ప్రశ్నలు ద్వారా సాధ్యం అయింది అని అందరూ గుర్తించాలి. ఈ క్రమంలోనే మానవ మేధస్సు ద్వారా అనేక అన్వేషణలు, ఆవిష్కరణలు చేసి నూతన ప్రపంచానికి శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త పుంతలు తొక్కించిన శాస్త్రవేత్తల పరిశోధనలు అమోఘం.. అనిర్వచనీయం ... నేడు ఈరోజు మనం సజీవంగా ఉన్నాము అంటే శాస్త్రవేత్తలు కృషే అని గ్రహించాలి.. కారణం కోవిడ్ – 19 నుంచి బయట పడేందుకు కరోనా వ్యాక్సిన్ కనుగొన్న శాస్త్రవేత్తల పరిశోధనలే కదా...!?



చరిత్ర పుటలు తిరగేస్తే, మసూచి, కలరా, ప్లేగ్, క్షయ, కుష్టు, ఎయిడ్స్, పోలియో, ఎబోలా, రకరకాల వ్యాధులు బారిన పడి అనేక కోట్ల మంది మరణించినట్లు తెలుస్తోంది... అయితే నేటి కాలంలో దాదాపు ఈ వ్యాధులు దాదాపు కనుమరుగై పోతున్నాయి అంటే శాస్త్రవేత్తలు కృషే...శాస్త్ర సాంకేతిక రంగాల్లో సాధించిన ఘనతే..ఇక అంతరిక్షంలో అద్భుతాలు, వైద్య రంగాల్లో పలు ఆవిష్కరణలు, కొండ కోనలను కలిపే ఇంజనీరింగ్ బ్రిడ్జి నిర్మాణాలు, ఆకాశ హర్మ్యాలు నిర్మాణాలు, సెల్, టి.వి, లాప్‌టాప్, టాబ్లెట్ అనేక రకాల గాడ్జెట్లు, ఆధునిక యుద్ధ యంత్రాలు, డ్రోన్లు, రిమోట్లు, ఉపగ్రహా లు, రాకెట్లు, విమానాలు, ఎలక్ట్రానిక్, ఎలక్ట్రిక్ వాహనాలు ఇలా అనేక ఆవిష్కరణలు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో సాధించిన అభివృద్ధికి ఆనమాళ్ళు కదా..!!. ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాల్లో రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్ (ఆర్ అండ్ డి)కు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో రకరకాల నూతన ఆవిష్కరణలు సాధ్యం అయింది. శాస్త్ర సాంకేతిక రంగా లలో 16వ శతాబ్దం నుండి విప్లవాత్మక మార్పులు వచ్చాయి. విద్యా, వైద్య రంగాలకు దాదాపు అన్ని దేశాలు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో మానవ అభివృద్ధి సూచికలో నార్వే ,స్వీడన్, డెన్మార్క్, స్విట్జర్లాండ్ వంటి దేశాలు ప్రపంచంలోనే ముందు వరుసలో ఉండుట జరుగుతుంది..



ఐ. ప్రసాదరావు
యుటీయఫ్ సీనియర్ నాయకులు

ఏ దేశమైనా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్ (ఆర్ అండ్ డి)కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి.. ప్రపంచంలోనే రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్ కు ఇజ్రాయెల్ తన జిడిపిలో 6% శాతం నిధులు కేటాయించడం ద్వారా ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉంది.. తరువాత స్థానంలో దక్షిణ కొరియా 5.2% శాతం, అమెరికా 3.6% శాతం ఇంకా బెల్జియం, చైనా, జపాన్ వంటి దేశాలు అధిక మొత్తంలో తమ తమ జిడిపిలో నిధులు ఆర్ అండ్ డికు ఖర్చు పెడుతున్న పరిస్థితి... దీనికి విరుద్ధంగా మన భారతదేశ ప్రభుత్వం మన దేశ జిడిపి లో కేవలం 0.64% నిధులు ఆర్ అండ్ డి కు ఖర్చు పెడుతున్న పరిస్థితి... ఇటువంటి పరిస్థితుల్లో వికసిత భారత్ ఎలా సాధ్యమో నేటి పాలకులు తెలపాలి. వికసిత భారత్ అంటే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి. ముఖ్యంగా విద్యా, వైద్యం , శాస్త్ర సాంకేతిక రంగాల్లో పరిపూర్ణత సాధించాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలతో యువత నిమగ్నమవ్వాలి. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు సర్వతోముఖాభివృద్ధి చెందాలి. అయితే దీనికి విరుద్ధంగా ప్రస్తుతం మనదేశం ప్రయాణం సాగుతుంది. కనీసం విద్యారంగమైనా మనదేశంలో పూర్తి స్థాయిలో పరిపూర్ణత కలిగి లేదు. ఎక్కడ ఏ విశ్వవిద్యాలయం, కళాశాల చూసినా పోస్టులు ఖాళీగా ఉంటున్నాయి.

మౌలిక సదుపాయాలు లేవు. లేబరేటరీలు, గ్రంథాలయాలు తగినన్ని లేకపోవడం శోచనీయం. దీనికితోడు ప్రైవేటీకరణ, వ్యాపారీకరణ, కాషాయకరణం భారీ ఎత్తున జరుగుతుంది. సిలబస్‌లో అసంబద్ధ పాఠ్యాంశాలు ప్రవేశపెట్టడం జరుగుతుంది. చరిత్ర తిరగరాసే కార్యక్రమం చేపట్టారు. పేర్లు మార్చడం నేటి ప్రభుత్వాలకు ఫ్యాషన్‌గా మారింది... పురాతన భాషలు, సనాతన ధర్మాలు, మూఢ నమ్మకాలు, మూఢ విశ్వాసాలను ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్తులో ఏ రకమైన వ్యవస్థను ఏర్పాటు చేయడానికి నేటి పాలకులు శ్రీకారం చుడుతున్నారో...! విజ్ఞులైన నేటి యువత, ప్రజలు ఆలోచన చేయాలి.. అప్రమత్తంగా ఉండాలి..21వ శతాబ్దంలో ప్రపంచ దేశాలు అనేక రంగాల్లో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు సాగుతుంటే, మనం మాత్రం మూఢ విశ్వాసాలను ప్రోత్సహించే అంశాలు చుట్టూ ప్రదక్షిణలు చేయడం జరుగుతుంది. నేటి పాలకులు "పగలంతా ప్రజలను మతం మత్తులో, రాత్రుళ్ళు మద్యం మత్తులో ముంచడానికి మొగ్గు చూపుతున్నారు తప్పా, ప్రజలను ఆధునిక కాలంలో అక్షర జ్ఞానంతో ముందుకు సాగే విధంగా ప్రోత్సహించడం లేదు.. ఇది ఏమాత్రం శ్రేయోష్కరం కాదు..

పురాతన కాలంలోనే మనదేశంలో నలందా, తక్షశిల విశ్వ విద్యాలయాలు ప్రపంచానికే విద్య అందించిన కేంద్రాలుగా విరాజిల్లాయి. అంతేకాకుండా ఆర్యభట్టు, వరాహమిహిరుడు, చరకుడు అనేక రంగాల్లో దేశాన్ని ముందువరుసలో నిలిపారు. గత 20వ శతాబ్దంలో సి.వి.రామన్, సుబ్రహ్మణ్యం చంద్రశేఖర్, హోమిబాబా, విక్రమ్ సారాభాయ్, ఎల్లాప్రగడ సుబ్బారావు, కాశినాధుని నాగేశ్వరరావు పంతులు, జగదీష్ చంద్రబోస్, అబ్దుల్ కలాం వంటి వారు ఎన్నో ఆవిష్కరణలు చేసి భారతదేశాన్ని శాస్త్ర సాంకేతిక రంగాలలో ప్రపంచంలో ఒక ప్రముఖ దేశంగా నిలిపారు... ఇటీవల కాలంలో అంతంత మాత్రంగానే నిధులు ఉన్న "ఇస్రో" వంటి సంస్థలు జి.యస్.ఎల్.వి, యల్.వి.యమ్ వంటి ప్రయోగాలతో అంతరిక్షంలో అద్భుతమైన విజయాలు సాధించి ప్రపంచ ప్రశంసలు అందుకుం టున్నారు. దీనికి తోడు ప్రభుత్వాలు మరెన్నో నిధులు, సౌకర్యాలు అందిస్తే మరెన్నో అద్భుతాలు సృష్టిస్తారు అనే మాట యదార్ధమే కదా...!? ప్రపంచంలోనే అత్యధిక యువత మనకు ఉన్నారు.. కానీ నైపుణ్యాలు లేకపోవడం గమనార్హం.. ప్రభుత్వాలు దృష్టి సారించాలి.

అయితే గత దశాబ్ద కాలంగా మనదేశంలో ప్రతీ విషయాన్ని మత భావనతో, మూఢ విశ్వాసాలతో మమేకం చేస్తూ, ప్రజల్లో అంధ విశ్వాసాల వైపు మరలించడం జరుగుతుంది.. ఇది తిరోగమన ప్రయాణం అని ప్రజానీకం గ్రహిస్తే మంచిది. ప్రభుత్వాలు "టెక్నికల్ టూరిజం" పెంచడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. అంతేకాని, "టెంపుల్ టూరిజం" పెంచడానికి బ్రాండ్ అంబాసిడర్ గా పని చేయకూడదు... ప్రపంచ వ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏ.ఐ), చాట్ జిపిటి, రోబెటిక్స్, రోబోట్లు, క్వాంటం, సిలికాన్ వంటి రంగాల్లో దూసుకు పోతుంటే, మనం మాత్రం దాదాపు సంవత్సరంలో మూడు వందల రోజులు మత క్రతువుల్లో మునిగి తేలుతున్న పరిస్థితి... ఇటువంటి పరిస్థితుల్లో మనలో విద్యా వైజ్ఞానిక వికాసం ఎలా సాధ్యం అవుతుంది. మన దేశం నుంచి శాస్త్రవేత్తలు ఎలా ఉద్భవిస్తారు... నోబెల్ బహుమతులు మనకు కలగానే మిగిలిపోతాయా...!? ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన మనదేశం నుంచి ఏటా ఎంత మంది శాస్త్రవేత్తలు తయారు అవుతున్నారు. ఎంతమంది రిసెర్చ్ పేపర్స్ సబ్మిట్ చేస్తున్నారు. ఎంతమంది అవార్డు గ్రహీతలు ఉంటున్నారు అనే విషయాలను ఇకనైనా విశ్లేషణ చేసుకుని ముందుకు సాగాలి. ముఖ్యంగా ప్రభుత్వాలు విద్యా రంగాన్ని బలోపేతం చేయాలి. ఆర్ అండ్ డికు నిధులు కేటాయించాలి. బడ్జెట్లో శాస్త్ర సాంకేతిక రంగాలకు ఎక్కువ నిధులు కేటాయించాలి. విశ్వవిద్యాలయాలకు మేధావులను వైస్ ఛాన్సలర్‌లుగా నియమించాలి. రాబోయే తరాలకు అవసరమైన సబ్జెక్టులు, పాఠ్యాంశాలు చేర్చాలి.

యన్.ఈ.పి-2020 రద్దు చేయాలి. ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన విద్య వ్యవస్థను ఏకీకృత ఈ చేసే బిల్లును ఉప సంహరణ చేయాలి. దేశాభివృద్ధికి నూతన ఆవిష్కరణలే ఆధారం అని గ్రహించాలి. ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదీన సి.వి. రామన్ ఆవిష్కరణ "రామన్ ఎఫెక్టు గుర్తుచేసుకుంటూ, జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా సమాజ అభివృద్ధికి, మానవజాతి పురోభివృద్ధికి శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు సాగడం ద్వారానే స్వావలంబన సాధ్యం అని ప్రభుత్వాలు, ప్రజలు గ్రహించుటయే ఈ సైన్స్ దినోత్సవం పరమార్థం అని గ్రహించాలి.

(చిన్న కథ)

# న్యాయం గెలిచింది



ఎం.జోగిరాజు
కృష్ణా జిల్లా

అందమైన అరణ్యపురంలో ఎన్నికల నగారా మోగింది పులి, సింహం అడవికి నేనంటే నేనే రాజంటూ మీసాలు మేలేస్తున్నాయి. ఎన్నికల అధికారిగా ఏనుగును, పరిశీలకుడిగా జిరాఫీని నియమిం చారు. వారం రోజులే సమయం, వచ్చే ఆదివారమే ఎన్నిక. సాయంత్రానికి ఫలితం. ముందుగా పులి, తర్వాత సింహం తాము పోటీలో ఉంటున్నామని ఏనుగుకు చెప్పాయి. ఇద్దరే పోటీ కాబట్టి విజయం కూడా త్వరగా తేలిపోతుంది అనుకున్నాయి మిగిలిన జంతువులు కూడా అనూహ్యంగా ఇంకొకరు కూడా పోటీకి దిగారని తెలిసి ఎవరబ్బా ఆ మూడో జంతువు అనుకుంటూ ఏనుగుని అడిగాయి పులి, సింహం.

ఒక మేక కూడా పోటీకి దిగిందని తెలుసుకుని పక్కున నవ్వుకున్నాయి గెలిచేనా, చచ్చేనా అనుకుంటూ. సమయం తక్కువగా ఉండటం తో పులి, సింహం వేర్వేరుగా విందులు ఏర్పాటు చేశాయి. తినటానికి వచ్చిన జంతువులకి తమను గెలిపిస్తే తర్వాత అనేక తాయిలాలు ఉంటాయని ఆశ చూపాయి.

ఎన్నిక రేపు ఉందనగా ఏనుగు, జిరాఫీ మర్రిచెట్టు దగ్గర ఖాళీ ప్రదేశంలో మూడు గుంటలు తవ్వమని ఆజ్ఞ జారీ చేశాయి. ఒక గుంట పులికి, ఒక గుంట సింహానికి, మరొకటి మేకకు అన్నట్లుగా మూడు గుంటలు సిద్ధం చేశాయి. పాలు తాగే పిల్ల జంతువులకు వోటు లేదు. ఆడ జంతువులకు, మగ జంతువులకు వోటు హక్కు సమానం.

ఓటు వేసే వారు ఒక ఆకును కోసుకొచ్చి మాకు చూపించి ఎవరికి నచ్చిన వారి గుంటలో వెయ్యండి అని ఏనుగు చెప్పటంతో ఎన్నికల వేడి మొదలయ్యింది. ఆదివారం రానే వచ్చింది. జంతువులు అన్నీ ఒక్కొక్కటిగా మర్రిచెట్టు దగ్గరికి చేరుకున్నాయి ముందుగా పులి, తర్వాత సింహం తమ ఆకులను వారి వారి గుంటల్లో వేసి సాయంత్రం దాకా ఎవడు ఉంటాడు అనుకుంటూ గుహలకి వెళ్ళి విశ్రాంతి తీసుకున్నాయి.

సాయంత్రం ఐదు గంటలకి తిరిగి మర్రిచెట్టు దగ్గరికి వచ్చాయి ఇదిగో ఏనుగు ఎవరు గెలిచారు నేనా, సింహమా అని అడిగింది పులి. ఆకులు ఎక్కువగా యే గుంటలో పడ్డాయి అని ఇప్పటిదాకా లెక్క పెట్టాము అందరికంటే మేకకు ఎక్కువ మంది వోటు వేశారు అని ఈసారి అడవికి రాజుగా మేక ఎన్నిక అయినది అని చెప్పగానే పులికి సింహానికి కళ్ళు తిరిగి పోయాయి. అసలు ఒక మేక గెలవటం ఏమిటి అని కదా మీ ఆశ్చర్యం నేను చెప్తాను వినండి.

ఒకరోజు ఉదయం ఈ మేక తాను ఉదయాన్నే తన ఆహారం కోసం బయలుదేరుతూ తోటి జంతువులతో ఇలా చెప్పటం విన్నాను. నా ప్రియ సహ జంతువుల్లారా, నేను మీ అందరిలో ఒకడిని, మీతో ఎప్పుడూ, ఇలానే స్నేహపూర్వకంగా ఉంటాను, ఎవరితో ఎటువంటి కలహాలు ఆడను, కష్ట, సుఖాల్లో మీతోనే ఉంటాను. నేను ఎప్పటికీ ఎటువంటి గద్దె మీద కూర్చోను బయటి వారితో స్నేహం చేసి మీకు ద్రోహం చేయను. బయటి వారు మన మీదకు వస్తే మీతో కలిసి వారితో పోట్లాడతాను. మనం జంతువులం, మన ఆహారం మనమే సంపాదించుకోవాలి, అది మనకు పుట్టుకతో వచ్చిన గుణం. అందుకే మీకు ఎటువంటి వరాలు కానీ తాయిలాలు కానీ ఇస్తానని చెప్పను. మీ స్వేచ్ఛను హరించను.

మన స్వేచ్ఛను ఎవరు హరించినా ఊరుకోను. ఇలాంటి మాటలు విన్న జంతువులు మంచి నిర్ణయం తీసుకుంటాయని అనుకున్నాను అదే జరిగింది అనేసరికి ఇంతకాలం మనం ఏమి హరించాం ఏమి సాధించాం అనుకుంటూ తోక ముడిచాయి పులి సింహం.



బొర్రా గోపీమూర్తి
ఉపాధ్యాయ ఎమ్మెల్సీ



51వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం పతాకావిష్కరణలు



ఎన్.వెంకటేశ్వర్లు
యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు




కె.ఎస్.లక్ష్మణరావు మాజీ ఎమ్మెల్సీ


గంజాయి మహమ్మారి నుంచి కాపాడుకుందాం పోస్టర్ ఆవిష్కరణ



కె.ఎస్.ఎస్.ప్రసాద్
యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి


ప్రొ॥ దేవరాజ్ మహారాజ్
సామాజిక విశ్లేషకులు


నూతన కమిటీ




మహా ప్రదర్శన దృశ్యాలు



ఐ.వెంకటేశ్వరరావు మాజీ ఎమ్మెల్సీ


మహిళా ప్రతినిధులు


డి.లక్ష్మీనారాయణ సిఐటియు


రాష్ట్ర కౌన్సిల్‌లో పాల్గొన్న ఉపాధ్యాయులు


టి.అంజిరెడ్డి పూర్వ మొదటి రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్కారం

# నివేదికలు - చర్చలు



కె.శ్రీనివాసరావు
సంతాప తీర్మానాలు

కె.ఎస్.ఎస్.ప్రసాద్
కార్యదర్శి నివేదిక

ఆర్. మోహనరావు
ఆర్థిక నివేదిక

టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
ఆడిట్ నివేదిక

కె.సురేష్ కుమార్
ఐక్యఉపాధ్యాయ నివేదిక

ఎ.ఎన్.కుసుమకుమారి
మహిళా నివేదిక



ఎం.హనుమంతరావు
ప్రచురణల నివేదిక

ఎస్.పి.మనోహర్ కుమార్
కుటుంబ సంక్షేమ నివేదిక

ఎన్.నవకోటేశ్వరరావు
మున్సిపల్ సబ్ కమిటీ నివేదిక

ఎస్.మురళీమోహనరావు
ట్రైబల్ ఉపాధ్యాయుల నివేదిక

ఎస్.ఎస్.నాయుడు
సాంస్కృతిక కమిటీ నివేదిక

ఎస్.కిషోర్ కుమార్
తీర్మానాలు



చంద్రశేఖర్ ఆజాద్
మోడల్ స్కూల్స్ నివేదిక

శ్రీకాకుళం

పార్వతీపురం

విజయనగరం

విశాఖపట్నం

అల్లూరి సీతారామరాజు



అనకాపల్లి

పోలవరం

కాకినాడ

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ

తూర్పుగోదావరి

పశ్చిమగోదావరి



ఏలూరు

కృష్ణా

ఎన్.టి.ఆర్.

గుంటూరు

పల్నాడు

బాపట్ల



ప్రకాశం

మార్కాపురం

నెల్లూరు

చిత్తూరు

తిరుపతి

కడప



అన్నమయ్య


మదనపల్లి

కర్నూలు

నంద్యాల

అనంతపురం

శ్రీసత్యసాయి



| | | |
|---|---|---|
| 13 x 1 = 13 | 14 x 1 = 14 | 15 x 1 = 15 |
| 13 x 2 = 26 | 14 x 2 = 28 | 15 x 2 = 30 |
| 13 x 3 = 39 | 14 x 3 = 42 | 15 x 3 = 45 |
| 13 x 4 = 52 | 14 x 4 = 56 | 15 x 4 = 60 |
| 13 x 5 = 65 | 14 x 5 = 70 | 15 x 5 = 75 |
| 13 x 6 = 78 | 14 x 6 = 84 | 15 x 6 = 90 |
| 13 x 7 = 91 | 14 x 7 = 98 | 15 x 7 = 105 |
| 13 x 8 = 104 | 14 x 8 = 112 | 15 x 8 = 120 |
| 13 x 9 = 117 | 14 x 9 = 126 | 15 x 9 = 135 |
| 13 x 10 = 130 | 14 x 10 = 140 | 15 x 10 = 150 |
| 13 x 11 = 143 | 14 x 11 = 154 | 15 x 11 = 165 |
| 13 x 12 = 156 | 14 x 12 = 168 | 15 x 12 = 180 |
| 13 x 13 = 169 | 14 x 13 = 182 | 15 x 13 = 195 |
| 13 x 14 = 182 | 14 x 14 = 196 | 15 x 14 = 210 |
| 13 x 15 = 195 | 14 x 15 = 210 | 15 x 15 = 225 |
| 13 x 16 = 208 | 14 x 16 = 224 | 15 x 16 = 240 |
| 13 x 17 = 221 | 14 x 17 = 238 | 15 x 17 = 255 |
| 13 x 18 = 234 | 14 x 18 = 252 | 15 x 18 = 270 |
| 13 x 19 = 247 | 14 x 19 = 266 | 15 x 19 = 285 |
| 13 x 20 = 260 | 14 x 20 = 280 | 15 x 20 = 300 |

చిన్ననాటి ముచ్చట్లు

# ఎక్కాల పుస్తకం


## కె.ఎస్.వి.కృష్ణారెడ్డి
ఆత్రేయపురం, కోనసీమ జిల్లా




ఎవరు కనిపెట్టారో కాని చిన్నతనంలో నూటికి కనీసం 70 మంది పిల్లల్ని భయపెట్టేది ఈ పుస్తకం. ప్రతీ పుస్తకానికీ గైడ్లు వున్నాయి. కానీ దీనికి లేవు. అలా అంకెలు నేర్చుకుని ఒకటో తరగతి నించి రెండో తరగతిలోకి అడుగు పెట్టామో లేదో ఈ పుస్తకం పుస్తకాల సంచీలోకి చేరిపోయేది. అందులో పట్టుమని 10 పేజీలు లేకపోయినా లావుపాటి తెలుగు, సామాన్య శాస్త్రము, సాంఘిక శాస్త్రము లాంటి పుస్తకాల కంటే ఎక్కువ భయపెట్టేది.

ఈ ఏడాది పుస్తకాలన్నీ మారిపోయాయి. కొత్త పుస్తకాలు కొనండి అని ఇంట్లో గొడవ పెడితే అన్నీ కొనేవారు కాని, ఎక్కాల పుస్తకం మాత్రం కొనేవారు కాదు. ఏ అక్కో, అన్నో వాడేసి చిరిగి శల్యావస్థ లో వున్న పుస్తకం వాడుకోమనే వారు. ఎందుకంటే ఎక్కాల పుస్తకం ఏమీ మారదు కదా అనేవారు. ఇదొక యునివర్సల్ పుస్తకం. ఏ రాష్ట్రంలోనైనా, ఏ దేశంలోనైనా ఏ ఖండంలోనైనా రెండు రెళ్లు నాలుగే -- ఒక్క తెలుగు సినిమాలో తప్ప. అక్కడ మాత్రం "రెండు రెళ్లు ఆరు".

అందరికీ బై డిఫాల్ట్ ఒకటో ఎక్కం వచ్చేస్తుంది కదా. రెండో తరగతిలో రెండో ఎక్కంతో మొదలయ్యేవి పాట్లు. "రెండొకట్ల రెండు, రెండ్రెళ్ళు నాలుగు, రెండు మూళ్ళు ఆరు ..." అంటూ ఒక ప్రత్యేక రాగం లో మాస్టారు పాడితే మనం కూడా అనాలన్న మాట. వేదాలు నేర్చుకునే వాళ్ళు కూడా అంత చక్కగా ఒకే రాగంలో మంత్రాలు చదవలేరన్నట్లుగా సాగేది ఆ రాగం. ఈ ఎక్కాల రాగాన్ని కర్ణాటక సంగీతంలో ఎందుకు చేర్చలేదో ఇప్పటికీ అర్థం కాదు. దీని గొప్పతనం ఏమిటంటే ఈ రాగంలో పాడితేనే ఎక్కం సరిగ్గా వచ్చేది. కాని దాని శృతి/రాగం/తాళం ఏమాత్రం మార్చినా ఆ ఎక్కం నోటికి వచ్చేది కాదు. అసలు అది బుర్రలోకి అంత సులభంగా ఎక్కదు కాబట్టే దానికి "ఎక్కము" అనే పేరు వచ్చి వుంటుంది.

అసలు ఎక్కాలు అంటే గుణకారాలేనని తెలియడానికి ఓ రెండు మూడు ఏళ్లు పట్టేది. అసలు ఇవి ఎందుకు కంఠతా పట్టాలి మాస్టారూ అని అడిగితే "పెద్దయ్యాక ఉపయోగిస్తాయిరా" అనే సమాధానం వచ్చేది.

ఇరవై ఇరవైలు దాకా కంఠస్థ పడితే కాని పైక్లాస్ కి పంపము అని ప్రతీ క్లాస్ లోనూ అందరికీ ఓ మాస్ వార్నింగ్ లాంటిది ఇచ్చేవారు. ప్రతీ ఎక్కం ఇరవై దాకానే ఎందుకుంటుంది, అలాగే పుస్తకంలో 20వ ఎక్కం దాకానే ఎందుకుంటుంది అన్నది అప్పట్లో అంతుచిక్కని ప్రశ్న. బహుశా మన సామర్థ్యం ఇరవైల దాకానే అని వాళ్ళు నిర్ధారించుకుని వుంటారు.

ఏ పనికైనా వాయిదా పద్ధతి వున్నట్లు రెండో క్లాస్‌లో పది పదుల దాకా చాలు అనేవారు. ఒక్కో క్లాసు పెరిగే కొద్దీ పన్నెడు పన్నెడులు, పదహారు పదహార్లు, చివరికి ఇరవై ఇరవైలు దాకా సాగేది. ఎక్కాలు అప్పజెప్పే సమయంలో అందరికీ గుండెలు దడదడలాడేవి. అప్పటి దాకా చదివినదే అయినా మాస్టారి దగ్గరకి వచ్చే సరికి ఆరు ఆర్లు కాస్తా నలభై రెండు అయిపోయేది. ఓ రెండు బెత్తం దెబ్బలు కొట్టి మళ్ళీ మొట్ట మొదటినించీ చదివి అప్పజెప్పు అని లైన్‌లో చివరికి పంపించే వారు.


నెక్స్ట్ స్టేజ్‌లో కూడా ఎక్కాలు మోసం చేసేవి. అన్నీ చక్కగా అప్పచెప్తూ ఆరార్లు ముప్పై ఆరు అని చెప్పగానే మాస్టారు కోపంగా "ముప్పై ఆరా?" అని గద్దించే సరికి సెల్ఫ్ డౌట్ వచ్చి నలభై రెండు అనడం, రెండు దెబ్బలు తినడం, మళ్ళీ లైన్‌లో చివరికి వెళ్ళడం నిమిషాల్లో జరిగిపోయేది.

అప్పట్లో వీడియోలు లేవు కానీ ఈ ఎక్కాల క్లాస్ వీడియో తీస్తే ఒక హారర్ రీల్‌గా వైరల్ అయిపోయేది. చేతులు దండకట్టి శూన్యంలోకి చూస్తూ మధ్య మధ్య మాస్టారి బెత్తం వైపు బెరుకు చూపులు చూస్తూ అప్పజెప్తుంటే భలే వుండేది. ఇక ఆడపిల్లలైతే రాగం బ్రేక్ అయిపోయి ఏడెనిమిదులు.. ఏడెనిమిదులు.. ఏడెనిమిదులు.. అంటూ కళ్ళు ఆకాశం వైపు పెట్టి దైవ సహాయానికై అర్థించేవాళ్ళు. దేవుడు మాత్రం సహాయం మాట అటుంచి రెండు చిన్న బెత్తం దెబ్బలు మాస్టారి ద్వారా ప్రసాదించేవాడు.

ప్రతీ క్లాస్‌లోనూ ఒకరిద్దరు ఐన్‌స్టీన్‌లు ఉంటారు కదా. వాళ్ళు ఎప్పుడు కంఠస్థ పడతారో తెలిసేదికాదుగాని టక టకా అప్పజెప్పేసే వాళ్ళు. ప్రపంచాన్ని జయించినంత గర్వంతో మిగతా వాళ్ళ వైపు జాలిగా చూస్తుండేవారు. మనకి వళ్ళు మండిపోతున్నా ఏమీ చెయ్యలేని నిస్సహాయత.

సరే, రాగాన్ని ప్రాక్టీస్ చేసో, కొండగుర్తులు పెట్టుకునో, బండగా బట్టీ పట్టో మొత్తానికి ఇరవై ఇరవైల దాకా అప్పజెప్పామనుకోండి, వెంటనే మాస్టారు రూల్స్ మార్చేసేవారు. ఈసారి తలక్రిందుగా అప్పజెప్పాలి అనే వారు. అంటే ఇరవై ఇరవైలు నాలుగొందలు నించి రెండు ఒకట్ల రెండు దాకా అన్న మాట. పట్టుదలగా అదీ సాధిస్తే ఈ సారి రాండమ్‌గా అడిగే వారు. పదమూడు పదిహేళ్లెంత అనో, పద్దెనిమిది పదమూళ్లెంత అనో ఆడగ్గానే మనసులో రాగం పాడుకోడానికి టైమ్ పట్టేది.

# సహ'సాహసి'ణి



చిలుకూరి శ్రీనివాసరావు
ఐక్యఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యులు

కన్నకూనని
కడుపు సంచిలో
దాచుకున్న
కంగారు చందాన
తనువుని
తరువు చేసి
తనయునికి
తానే ఊయలై
రోజొక్క ఊరుగా
పొద్దొక్క తీరుగా
కష్టం పండిస్తోంది తరుణి
కాలు కదపకపోతే
కడుపు నిండదు
నెత్తిన బరువు లేకపోతే
బతుకెళ్లదు
స్వాతంత్ర్య సంబరాలు
అంబరాన్ని తాకుతున్న
ఎనిమిది పదుల
సమీప వేళలో కూడా
మా నేల మీద
నా చెల్లెమ్మల
బతుకు భారతం
ఓ మగువా
నీ ఓర్పుకి వందనం
నీ సహనాని,
సాహసానికి
పాదాభివందనం!

---

స్కూల్లో మాష్టర్లే కాదు, ఇంటికొచ్చిన చుట్టాలు,పక్కాలు కూడా కనబడితే చాలు "ఎన్నో క్లాస్ రా నువ్వు? ఎన్ని ఎక్కాలు వచ్చు? పన్నెండు పద్నాలుగులు ఎంత?" లాంటి ప్రశ్నలతో వేధించే వాళ్ళు. అందుకే వాళ్ళని తప్పించుకుని తిరగవలసి వచ్చేది.

ఈ ఎక్కాల పుస్తకంలో ఎక్కాలే కాక ఇంకా ఎన్నో వుండేవి. అవి చాలా ఇంటరెస్టింగ్‌గా వుండేవి. ప్రతీ పేజీలోనూ క్రింద ఒక మంచి సుభాషితమో, సామెతో, వేమన పద్యమో వుండేది. అవన్నీ చక్కగా కంఠతా వచ్చేసేవి. చివరి పేజీలలో అన్ని భాషల లోనూ తెలుగు వారాల పేర్లు,నెలల పేర్లు, ఋతువులు, తిధులు, నక్షత్రాల పేర్లు వుండేవి. తెలుగుతో బాటు తమిళ, హిందీ భాషలలో కూడా వుండేవి. భాను వారము, ఇందు వారము .. చిత్తి, వయ్యాశీ.. ఇలాగ. నిజానికి తెలుగు రాష్ట్రాలలో పల్లెటూళ్ళలో వుండేవారికి దేశంలో తెలుగుతో బాటు వేరే భాషలు కూడా వుంటాయని మొదటి సారి పరిచయం చేసేది ఈ ఎక్కాల పుస్తకమే. అవి చదివేసిన విద్యార్ధులు బహుభాషా కోవిదుల్లా ఫీలైపోయేవారు.

మొత్తానికి ఈ ఎక్కాల పుస్తకం ఒక మైక్రో బాలశిక్షలా పనిచేసేది. ఇది చదివినందువల్లే అప్పటి పిల్లలకి తెలుగు నెలలు, తిధుల పేర్లు తెలిసేవి. ఇప్పటి బాలలని ఎవరిని అడిగినా ఇవి సరిగ్గా చెప్పలేరని బల్ల గుద్ది మరీ చెప్పవచ్చు. కావాలంటే మీరే టెస్ట్ చేసుకోండి.

ఇంతటి ఘన చరిత్ర వున్న ఎక్కాల పుస్తకం ఈనాటి కాలిక్యులేటర్లు, అబాకస్‌లు, టాబ్లెట్‌ల ధాటికి తట్టుకోలేక మాయమైపోతోంది. దానితోబాటే మన పిల్లలకి తెలుగు సంస్కృతిని చిన్నతనం నించీ నేర్పే అవకాశం కూడా మృగ్యమైపోతోంది. ఐ మిస్ యు – ఎక్కాల పుస్తకం!!

ఇది చదివిన తర్వాత మీరు కూడా మిస్సవుతున్నారు కదూ? వెంటనే బజారుకెళ్ళి ఓ ఎక్కాల పుస్తకం కొనుక్కుని ఇరవై ఇరవైల దాకా తలక్రిందుగా కంఠస్థం చేయండి. మొబైల్లో పాడు రీల్స్ చూస్తూ కాలక్షేపం చేసేకంటే అదే మంచిది. మైండ్ ఫ్రెష్‌గా ఆరోగ్యంగా, ఉత్సాహంగా వుంటుంది.

# జిల్లాల సమావేశాలు

## ఏలూరు

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 5వ తేదీ నిర్వహిస్తున్న చలో ఢిల్లీకి ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగ, ఉపాధ్యా య, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను తీవ్రంగా నిరసించారు. దీర్ఘకాలికంగా పాత పెన్షన్ స్కీం అమలు కోసం ఉద్యమిస్తుంటే ప్రభుత్వాలు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రవికుమార్, గౌరవ అధ్యక్షులు ఎన్వి. శ్యాంబాబు, జిల్లా సహాధ్యక్షులు సుధారాణి, జిల్లా కోశాధికారి జివి, రంగమోహన్, ఆడిట్ కన్వీనర్ బంటు మోహన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సీతాలు, జిల్లా ఆఫీస్ బేరర్స్, అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మార్కాపురం

యుటిఎఫ్ మార్కాపురం జిల్లా కమిటీ స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ రహంతుల్లా అధ్యక్షతన జనవరి 18న జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొవ్వెూజి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు కనీసం రూ.20 వేల కోట్లు పిఆర్సి, కరువు భత్యం అరియర్లు చెల్లించాల్సి ఉందన్నారు. అందుకోసం రోడ్ మ్యాప్ ప్రకటించాలని కోరారు.

యుటిఎఫ్ సీనియర్ నాయకులు మీగడ వెంకటేశ్వరరెడ్డి, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒద్దుల వీరారెడ్డి, గౌరవాధ్యక్షులు రామిరెడ్డి, సహాధ్యక్షులు బాలవెంకటేశ్వర్లు, బి శ్రీరాములు, పి రమణారెడ్డి, పాపయ్య, పిచ్చయ్య, నాగభూషణం, పి తిరుపతయ్య, పి వెంకటేశ్వర్లు, పోతులూరయ్య, మాధవి, రమణమ్మ, పి శ్రీనివాస రెడ్డి, టి రమణారెడ్డి, రవికుమార్, పాపయ్య, టి మేరీ ప్రసన్న, పి రవికుమార్, పి రమణారెడ్డి, ఎం రాము, పి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం

యుటియఫ్ జిల్లా కార్యదర్శివర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు వి.కోటేశ్వరప్ప అధ్యక్షతన యుటియఫ్ ఆఫీసులో జరిగింది. ఈ సమావేశమునకు రాష్ట్ర కార్యదర్శి ఎన్ దేవేంద్రమ్మ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం విడుదల చేసిన డిఏ అరియర్స్ చాలా గందరగోళానికి దారితీసిందని, ప్రభుత్వం వెంటనే స్పందించి అధికారులకు సూచనలు చేసి ప్రతి ఒక్కరికి డిఏ అరియర్స్ వారి ఖాతాలలో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ ఎస్ఎస్వి రమణయ్య, జిల్లా సహాధ్యక్షులు రామప్ప చౌదరి, సరళ, కోశాధికారి రాఘవేంద్ర జిల్లా కార్యదర్శులు అర్జున్, ప్రమీల, సంజీవ్ కుమార్, శేఖర్, చంద్రమోహన్, రామాంజనేయులు, ఓబులేసు ఆడిట్ కమిటీ కన్వీనర్ గంగాధర్, రాష్ట్ర కౌన్సిలర్లు గోవిందరాజులు, లింగమయ్య పాల్గొన్నారు.

# ప్రశ్నోత్తరాలు



E-Mail Id
ikyopadhyaya1975@gmail.com
నిర్వహణ : టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్

**ప్రశ్న :** ఒక ఉపాధ్యాయినికి వివాహమైన 30 సం॥ల కుమార్తె ఉంది. సదరు ఉపాధ్యాయిని చైల్డ్‌కేర్ లీవు ఉపయోగించుకోవచ్చా? పిల్లల వయస్సుమీద ఉన్న పరిమితిని ఎత్తి వేసారు కదా.

– పి.రత్నావళి, నెల్లూరు

**జవాబు :** పిల్లల వయస్సుమీద ఉన్న పరిమితిని తొలగిస్తూ జిఓ ఎంఎస్ నం.70 ఆర్థిక; తేదీ.15.12.2025 ఇచ్చిన మాట వాస్తవమే. అయితే ఆ జిఓ 5వ పేరాలో Subject to the other eligibility conditions stipulated in the Government orders mentioned above అని ఉన్నది. దీని ప్రకారం జిఓ ఎంఎస్ నం.132 ఆర్థిక, తేదీ.06.07.2016లో ఉన్న షరతు ప్రకారము ఆధారిత పిల్లలకు చైల్డ్‌కేర్ లీవు వర్తిస్తుంది. వయస్సుతో నిమిత్తం లేకపోయినా పిల్లలు ఆధారితులై ఉండాలి.

**ప్రశ్న :** ఒక ఉపాధ్యాయుడు జూన్ 30న ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఆయన మొత్తం సిఎల్‌లు వాడుకోవచ్చా? దామాషాలా వాడుకోవాలా?

– అన్నారాము, కాకినాడ

**జవాబు :** శాశ్వత ఉద్యోగులు దామాషాగా వాడుకోవాలనే నిబంధన లేదు. అందువలన మొత్తం సెలవులు వాడు కోవచ్చు.

**ప్రశ్న :** ఒక ఉపాధ్యాయుడు అంతరజిల్లా బదిలీపై తూర్పుగోదా వరి జిల్లాలో 2005లో జాయిన్ అయ్యారు. ఆయనను ప్రమోషన్లలో మాత్రమే జూనియర్‌గా పరిగణిస్తారా? రేషనలైజేషన్ తదితర సందర్భాలలోనూ జూనియర్‌గానే పరిగణిస్తారా?

– డి.రత్నకుమార్, కాకినాడ

**జవాబు :** 610 జిఓ ద్వారా కాకుండా సాధారణ అంతరజిల్లా బదిలీపై వచ్చిన సందర్భంలో ప్రమోషన్లకే కాదు అన్ని సందర్భాలలోను జూనియర్‌గానే పరిగణించ బడతారు.

**ప్రశ్న :** ఎస్‌జిటిగా పనిచేస్తూ ఎస్‌ఏగా నూతన డిఎస్‌సి ద్వారా ఎంపికైతే వేతన రక్షణ వర్తిస్తుందా? జిఓ తెలుపగలరు.

– శ్రీరామమూర్తి, విజయవాడ

**జవాబు :** జిఓ ఎంఎస్ నం.105 ఆర్థిక; తేదీ.02.06.2011 మరియు జిఓ ఎంఎస్ నం.179, తేదీ.29.11.2018 ప్రకారం ఉన్నతాధికారుల అనుమతితో డిఎస్‌సి వ్రాసి విధుల నుండి రిలీవైతే వేతన రక్షణ వర్తిస్తుంది.

**ప్రశ్న :** ఫిబ్రవరి మాసంలో ఆదాయపు పన్ను నూతన పన్ను ప్రకారం లెక్కించుకుని జూలైలో ఇ-ఫైలింగ్ చేసేటప్పుడు పాత పన్ను విధానంలో చూపించు కోవచ్చా?

– లక్ష్మీనారాయణ, కడప

**జవాబు :** చూపించుకోవచ్చు. పన్ను చెల్లించే వారికి లాభదాయకమైన విధానాన్ని ఎంచుకోవచ్చు.

**ప్రశ్న :** బ్యాంక్ ఖాతాలపై వచ్చే వడ్డీపై విధించే ఆదాయపు పన్నును ఫిబ్రవరి మాసంలోనే చూపించాలా? ఇ-ఫైలింగ్ సందర్భంగా చూపించవచ్చా?

– కె.ఎస్.ప్రకాశరావు, అన్నమయ్య

**జవాబు :** ఫిబ్రవరి మాసంలో మీ జీత భత్యాల ద్వారా వచ్చే ఆదాయంపై వచ్చే పన్నును చూపించి, ఇ-ఫైలింగ్ సందర్భంగా మిగిలిన ఆదాయాలను చూపించి తదను గుణంగా పన్ను చెల్లించవచ్చు.

**ప్రశ్న :** ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశ పెడతారు కాబట్టి, ఆ బడ్జెట్ ఆధారంగా పన్ను లెక్కించుకుని ఫిబ్రవరి మాసపు బిల్లులో చెల్లించవచ్చా?

– ఎస్.రమణయ్య, శ్రీకాకుళం

**జవాబు :** ఫిబ్రవరి మాసంలో కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశ పెట్టిన బడ్జెట్ రాబోవు ఆర్థిక సంవత్సరానికి సంబంధించినది. 2025-26 ఆర్థిక సంవత్సరం ఆదాయపు పన్ను లెక్కించాలి.




## ఐక్యఉపాధ్యాయ

| | | |
|---|---|---|
| సంవత్సరం చందా | రూ. | 200.00 |
| 2 సం॥ల చందా | రూ. | 375.00 |
| అర్థ దశాబ్ధి చందా (5 సం॥లు) | రూ. | 850.00 |

## ఐక్యఉపాధ్యాయలో ప్రకటన రేట్లు

| | | |
|---|---|---|
| 4వ కలర్ పేజీ | రూ. | 30,000.00 |
| 2,3 కలర్ పేజీ | రూ. | 20,000.00 |
| లోపలి కలర్ పేజీ | రూ. | 15,000.00 |

# సావిత్రిబాయ్ పూలే జయంతి



**సమానత్వ విద్యకు బాట వేసిన తొలి శిక్షకురాలు సావిత్రి బాయి పూలే. భారతీయ బాలికా విద్యా చరిత్రలో తొలి పంక్తి సావిత్రిబాయి పూలే పేరుతోనే మొదలవుతుంది.**

**విద్యను కేవలం జ్ఞానం కాదు, సామాజిక విముక్తి సాధనంగా మార్చిన ఆ మహనీయురాలి జన్మదినాన్ని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం సమాజ న్యాయానికి, చరిత్ర సరిదిద్దుకోవడానికి, భారత విద్యా తాత్వికతకు కొత్త అర్ధం ఇస్తుంది. శిక్షకురాలు కాదు --- సామాజిక విప్లవకారిణిగా ఆమెను గుర్తు చేసుకొని స్ఫూర్తి పొందడం అత్యంతావశ్యకం. రాష్ట్ర వ్యాప్తంగా యు.టి.ఎఫ్ శ్రేణులు ఆ మహనీయురాలి జయంతిని చైతన్యవంతంగా నిర్వహించడం అభినందనీయం.**

### శ్రీకాకుళం

శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ (శ్రీమతి సావిత్రి భాయి పూలే జయంతి) వేడుకలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్లామ్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి డి భారతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో విచ్చేసిన విశిష్ట అతిథులు, మండల విద్యాశాఖాధి కారులు, శాంతారావు, దాలి నాయుడు, ముఖ్య వక్త వాణిజ్య పన్నుల శాఖ జిల్లా అధికారి జి రాణి మోహన్ మరియు డిప్యూటీ ఎంపీడీవో పి ద్రాక్షాయిని, యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామమూర్తి, గౌరవాధ్యక్షులు కోరాడ వైకుంఠరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రాజాపు దమయంతి, యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు నక్క అప్పయ్య, ఆర్ జగదీశ్వరరావు గౌరవాధ్యక్షులు ఏ ఆర్ ఆర్ భూషణ్ రావు సహాధ్యక్షురాలు బి విశాలాక్షి కోశాధికారి పి కృష్ణారావుతో పాటు మండల నాయకత్వం మరియు హాజరయిన ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయునీలు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు 60 మందికి పైగా పాల్గొన్నారు

### పాడేరు

యుటియఫ్ డుంబ్రిగుడ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు యస్.బాలకృష్ణ అధ్యక్షతన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ జయంతి వేడుకల్లో మండల విద్యాశాఖ అధికారి -2 పాల్గొని సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని మాట్లాడుతూ ఆమె స్త్రీల యొక్క అభ్యున్నతికి చేసిన కృషిని కొనియాడారు.

యుటిఎఫ్ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు కె.రఘునాథ్, జిల్లా కార్యదర్శి యస్.కన్నయ్య మాట్లాడుతూ స్త్రీలు ఈనాడు ఉన్నత స్థానాల్లో ఉన్నారంటే సావిత్రిబాయి పూలే చేసి కృషి అని, సావిత్రిబాయి పూలే సమాజం కోసం చేసిన కృషిని కొనియాడడం జరిగింది. అదేవిధంగా స్త్రీలు ఈరోజు అనుభవిస్తున్న హక్కులు ఆనాడు ఎంతో పోరాటం చేసి సాధించినవి తెలియజేశారు.

ఈ జయంతి వేడుకల్లో మండల ప్రధాన కార్యదర్శి కె.రాజారావు, ట్రెజరర్ జి.దుక్కు, కార్యదర్శి కె.సీతన్న, యుటియఫ్ సభ్యులు జె.కొండలరావు, పరిడి హెచ్ఎం వసంత, ఇతర పాఠశాలల ఉపా ధ్యాయినిలు పాల్గొనడం జరిగింది.

ఉద్యమ వార్తలు

### కాకినాడ

భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు శ్రీమతి సావిత్రిబాయి పూలే జిల్లాస్థాయి జయంతి కార్యక్రమం జిల్లా సహాధ్యక్షురాలు బి.నాగమణి అధ్యక్షతన తాళ్లరేవు మండల శాఖ సహకారం తో జిల్లా పరిషత్ హైస్కూల్, తాళ్ళరేవు నందు ఘనంగా నిర్వహిం చడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నాగమణి మాట్లాడుతూ సావిత్రిబాయి గారి గురించి మరియు పోరాటాలలో మహిళ పాత్ర గురించి తెలియ జేయడం జరిగింది. సావిత్రిబాయి గారిని ఆదర్శంగా తీసుకుని మహిళలు పోరాటంలో భాగస్వామి అవ్వాలని పిలుపునివ్వడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా విచ్చేసిన కాకినాడ లైఫ్‌లైన్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా. జి భానుమతి మాట్లాడుతూ సమాజంలో మహిళ పాత్ర గురించి, సావిత్రిబాయి గారి గురించి వివరించడం జరిగింది.లి

ఈ కార్యక్రమానికి మరో ప్రధాన వక్తగా విచ్చేసిన కాకినాడ అడ్వకేట్ డి.వి.ఎస్. శ్రీలక్ష్మి మహిళా చట్టాలు వాటి ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది.

సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా పిల్లల చేత సావిత్రిబాయి పూలే గురించి నాటికలు, పాటలు పాటించడం జరిగింది. సావిత్రి బాయి పూలే జీవిత గురించి మోడల్ స్కూల్ టీచర్ జిల్లా కార్యవర్గ సభ్యురాలు సౌమ్య ఏకపాత్రాభినయం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి విచ్చేసిన మహిళా కార్యకర్తలందరికీ హ్యాండ్ బ్యాగులు ముమ్మిడివరం పూర్వపు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కె శివన్నారాయణ సహకారంతో అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నగేష్, జిల్లా మహిళా కార్యదర్శిలు దేవి, రామలక్ష్మి, జిల్లా కార్యదర్శులు నాగరాజు, సీతారామయ్య, పి.వి.వి. సత్యనారాయణ, ఎఫ్.డబ్ల్యూ.ఎస్. ట్రెజరర్ త్రిమూర్తులు, తాళ్లరేవు మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు తాతారావు, ఈశ్వర్‌లు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి**

వి.ఆర్.పురం : యుటియఫ్ మహిళా ఉప కమిటీ ఆధ్వర్యంలో భారతదేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీ బాయి పులే జయంతి ఉత్సవాలను మినీ గురుకులం ప్రాంగణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. సావిత్రీ బాయి పులే చిత్ర పటానికి మహిళా సబ్ కమిటీ కన్వీనర్, మహిళా కార్యదర్శి కె. శారద, టి. విజయ కుమారిలు పూల మాలవేసి ఘనంగా సత్కారించారు.

అనంతరం జరిగిన సభనుద్దేశించి కె. శారద, టి. విజయ కూమరిలు మాట్లాడుతూ నాడున్న సాంఘిక దురాచారాలకు, మహిళా విద్యపై వివక్షతను వ్యతిరేకిస్తూ, బాలికా విద్యా ప్రాధాన్యతను సమాజానికి చాటి చెప్పిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలని గుర్తు చేశారు. నాడు ఆమె చేసిన కృషి ఫలితంగా నేడు బాలికలు, మహిళలు అన్ని రంగాలకు చెందిన చదువులు చదువుతూ పురుషులతో పోటీపడే స్థాయికి మహిళలు ఎదిగారని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో దూసుకుపోతున్నప్పటికీ పసి పిల్లల దగ్గర నుండి పండు ముదుశలి వరకు అత్యాచారాలు రోజు రోజుకి పెరిగిపోతున్నా యని వారు విస్మయాన్ని వ్యక్తం చేసారు. ఈ రోజు వరకు కూడా బాలికల విద్యాలయాల్లో పూర్తి స్థాయిలో కనీస మౌలిక సదుపాయల కల్పనలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని వారు విమర్శించారు.

ఈ సమావేశానికి మహిళా సబ్ కమిటీ కో-కన్వీనర్ అమృత అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కుసుమ కుమారి, కృష్ణ గోపిక, లక్ష్మి,పోషమ్మ, లక్ష్మి, దివ్య, యూ. టీ. యఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఎస్. జగదీశ్, కె. రమేష్, టీ. అర్జున్, యూ. టీ. యఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎస్. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**పశ్చిమగోదావరి**

భీమవరం: డిసెంబర్,3(తెలుగు న్యూస్ పవర్) భారతదేశ మొట్టమొదటి, మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు ఆయా పాఠశాలలో ఘనంగా జరిగాయి. జిల్లాలో దాదాపు 17 మండలాల్లో జనవరి 3న కార్యక్రమం జరిగిందని జిల్లా యుటిఎఫ్ ప్రధానకార్యదర్శి పోలిశెట్టి క్రాంతి కుమార్ తెలిపారు. జనవరి 4న మండల స్థాయిలో ఈ కార్యక్రమం జరపనున్నట్టు వెల్లడించారు. ఎలమంచిలి మండలంలో అన్ని పాఠశాలలో జయంతి ఉత్సవాలు జరిగాయి. ఆయన పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. పలువురు మహిళా ఉపాధ్యాయులను ఈ సందర్భంగా సత్కరించారు. గత రెండు సంIIలుగా సెలవు పెట్టని ఉపాధ్యాయిని సత్తి నాగ పరమేశ్వరిని, విశ్రాంత ఉపాధ్యాయురాలు ఉష కమల్ సత్కరించారు.

**కృష్ణా**

మొవ్వ: సావిత్రి బాయి పూలే 195వ జయంతి వేడుకలు మొవ్వ మండల యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో జనవరి 3న మొవ్వలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు శోభారాణి (కోసూరు.ఆర్), కూచిపూడి హై స్కూల్ ఉపాధ్యాయులు కే నిర్మల, ఎల్ ఎఫ్ ఎల్ మొవ్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కే కరుణశ్రీ, కూచిపూడి హై స్కూల్ హిందీ టీచర్ సుమిత లను పూలమాలలు వేసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. మొవ్వ మండల యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు కే బ్రహ్మం, ప్రధాన కార్యదర్శి ఎం రత్నగిరి రావు, మండల ఆడిటర్ పాగోలు రమేష్ బాబు, మండల కార్యదర్శులు బి జయరాం, ఏఎసచవతీతీచన్ కుమార్, కే శివనాగరాజు, గోవిందరాజులు, లంకేశ్వరరావు, మహమ్మద్ అలీ హుస్సేన్, మహిళా ఉపాధ్యాయునులు నడకుదుటి నాగలక్ష్మి, వి శివ పార్వతి, కే నాగలక్ష్మి పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు : యుటిఎఫ్ గుడ్లవల్లేరు మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి ఎవి వరలక్ష్మి నేతృత్వంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు స్థానిక జడ్.పి.హెచ్. స్కూల్లో ఘనంగా నిర్వహించారు. అనంతరం మండలంలో మహిళా ఉపాధ్యాయి నులైన కె. శాంతమ్మ, షేక్ మస్తాన్, సిహెచ్ .సుజాత, జె. రజనీకుమారి లను దుశ్యాలువాలతో సన్మానించారు.

మండల ఎంఈఓ 1 జి. జగన్మో హనరావు, డి. పద్మ అలాగే జిల్లా యుటిఎఫ్ కార్యదర్శి ఎ వి వరలక్ష్మి,మండల యుటిఎఫ్ అధ్యక్షులు డీవీఎం రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి కె. వెంకట్రావు, గౌరవ అధ్యక్షులు ఎం.ఆరోగ్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు కె రత్నం పాల్గొన్నారు.

**ఎన్.టి.ఆర్.**

బాలికల విద్యకోసం సావిత్రి బాయి పూలే ఆనాటి అభివృద్ధి నిరోధకులతో పోవాడారని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు అన్నారు. యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నగరంలోని సంఘ రాష్ట్ర కార్యాలయంలో జనవరి 4న ఘనంగా జరిగాయి. యుటిఎఫ్ పూర్వ జిల్లా సహాధ్యక్షరాలు పి.లీల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 18వ శతాబ్దంలో సావిత్రిబాయి పూలే, మహాత్మ జ్యోతిరావు పూలే అనాడు అభివద్ధి నిరోధకులతో పోరాడి బాలికలకు పాఠశాలలు పెట్టించి వారిని విద్యావంతులు చేశారని అన్నారు. చదువు వల్ల సమాజాన్ని చూసే దర్పుడంలో మార్పు వస్తుందన్నారు. ప్రశ్నించే తత్వం వచ్చి ప్రజాతంత్ర హక్కులని కాపాడే అవకాశం వస్తుందని, తద్వారా స్త్రీ పురుష సమానత్వం వస్తుందని ఆనాడే జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే అశించి పోరాడారని గుర్తుచేశారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ఆధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, ఎ.సుందరయ్య మాట్లాడారు అనంతరం జిల్లాలో వివిధ మండలాల నుంచి విశిష్టమైన సేవలు అందించిన పలువురు ఉపాధ్యాయులను, మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు కె సంజీవరెడ్డి, ఎం లలిత, పి రామారావు, బి రెడ్ స్టార్, ఏ భరత్ తదితరులు పాల్గొన్నారు.

**పల్నాడు**

మహిళలంతా చదువుల తల్లి సావిత్రి బాయి పూలేను ఆదర్శంగా తీసుకొని బాలికా విద్యాభివృద్ధికి కృషి చేయాలని యుటిఎఫ్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.మోహనరావు పిలుపునిచ్చారు. నరసరావుపేట పట్టణంలోని యుటిఎఫ్ పల్నాడు జిల్లా కార్యాలయం లో జనవరి 3న సావిత్రి బాయి పూలే 195వ జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మోహనరావు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే సంఘ సంస్కర్తగా, ఉపాధ్యాయినిగా, రచయిత్రిగా నిమ్న వర్గాల అభ్యున్నతికి పాటుపడిన యోధురాలని కొనియాడారు. బాలికా విద్య ద్వారా సమాజంలో మార్పు వస్తుందని బలంగా నమ్మిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అన్నారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని నమ్మి 1848 జనవరి 1న పూణేలో మొట్ట మొదటగా ప్రారంభించారని తెలిపారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్య వ్యవస్థకు, అస్పృశ్యతకు వ్యతిరేకంగా మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయడం సామాజిక బాధ్యతగా భావించిన మొట్ట మొదటి మహిళ అన్నారు. బాలికా విద్యాభివృద్ధికి కృషి చేస్తూనే పీడిత మహిళల ఉద్యమకారిణిగా ఉద్యమించారన్నారు.

యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎ.బాగేశ్వరిదేవి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు ఉషాశౌరిరాణి, ఎం. రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిలర్ ఎన్.సుందరరావు, రొంపిచర్ల మండల అధ్యక్షులు కార్మెల్ మేరీ, అనూష, పద్మావతి, గృహలక్ష్మి, లక్ష్మీనరసమ్మ, రజనీ, శివపార్వతి, అంజమ్మ, శేషవల్లి, నాగరాజ కుమారి పాల్గొన్నారు.

బదిలీ అయిన ఉపాధ్యాయినులకు సన్మానం యుటిఎఫ్ నరసరావుపేట మండలం సహాధ్యక్షులు గంగవరపు రాఘవమ్మ, యుటిఎఫ్ రొంపిచర్ల మండల అధ్యక్షులు మల్లికా బేగం ఇటీవల సాధారణ బదిలీలలో భాగంగా నాదెండ్ల మండలానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా వీరిని యుటిఎఫ్ పల్నాడు జిల్లా కమిటీ. ఆధ్వర్యంలో సత్కరించారు.

**మార్కాపురం**

సమాజ సంస్కర్త భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జనవరి 3న పొదిలి డివిజన్ మహిళా కార్యకర్తలు మార్కాపురం జిల్లా మహిళా కో-ఆర్డినేటర్ పి.విజయలక్ష్మి అధ్యక్షతన సభ ఏర్పాటు చేయడం జరిగింది. సభకు ముఖ్య అతిథిగా మీగడ వెంకటేశ్వర్రెడ్డి విచ్చేసి ఆ కాలంలో మహిళలు చదవడం తప్పు అన్న భావన ఉన్నా... అవమానాలు, అవరోధాలు ఎదుర్కొని, బాలికల విద్యకు పోరాటం చేసిన ధీరవనితగా సావిత్రిబాయి పూలే చరిత్రలో నిలిచిపోయారు. మహిళా ఉపాధ్యాయులందరూ పూలేని ఆదర్శప్రాయంగా తీసుకుని ముందుకు వెళ్ళాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సభలో జిల్లా సహాధ్యక్షులు బాల వెంకటేశ్వర్లు, ఆడిట్ కమిటీ కన్వీనర్ బుచ్చిబాబు, డివిజనల్ కార్యదర్శి పోలు శ్రీనివాసరెడ్డి, పొదిలి, మర్రిపూడి, కొనకనమిట్ల మండలాల అధ్యక్ష, కార్యదర్శులు తమ తమ సందేశాలను, కవితలు, పాటల రూపంలో వినిపించి సభ్యులను అలరించడం జరిగింది. సావిత్రిబాయిపూలే జీవిత విశేషాలను, క్విజ్ రూపంలో సభ్యులను అడిగి బహుమతులను ప్రధానం చేయడం జరిగింది.

**మదనపల్లి**

స్థానికంగా ఉన్న ఒక ఫంక్షన్ హాల్‌లో యుటిఎఫ్ మదనపల్లె డివిజన్ ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదనపల్లి డివిజన్‌లోని 11 మండలాల నుండి ఉత్తమ ఉపాధ్యాయినిలుగా ఎంపిక కాబడిన 40మంది మహిళా ఉపాధ్యాయులను శాలువా, పుష్పగుచ్చం, మెమెంటులతో సన్మానించడమై నది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన రామసముద్రం మండల విద్యాధికారిని హేమలత మాట్లాడుతూ ఈరోజు మహిళలు ఉన్నతంగా చదువుకొని ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారంటే దానికి కారణం సావిత్రి బాయి పూలే అని తెలిపారు. నిమ్మనపల్లి మండలం విద్యాధికారిని పద్మావతి గారు మాట్లాడుతూ. సంకల్పబలం ఉంటే ఎటువంటి సమస్యనైనా ఎదుర్కొని పరిష్కరించుకుంటామని సావిత్రిబాయి పూలే గారు కూడా బాలికల విద్య కోసం ప్రయత్ని స్తున్నప్పుడు ఎన్నో తన అవమానాలను అవరోధాలను ఎదుర్కొన్నారని కానీ లక్ష్యసాధన కోసం ఆమె వెనకడుగు వేయలేదని తెలిపారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి కే హేమలత మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించడంలో పురుషుల పాత్ర కూడా మరువలేనిదని నిరక్షరాస్యురాలైన సావిత్రిబాయిని అక్షరాస్యరాలిగా మార్చడం, బాలికల విద్య కొరకు పాఠశాలలను ఏర్పాటు చేయడంలో ఆమె భర్త జ్యోతి జ్యోతిరావు బాయ్ పూలే ఎంతో సహకరించారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి చంద్రశేఖర్, సహా అధ్యక్షులు శ్రీలత, రవి ప్రకాష్, జిల్లా కోశాధికారి భాస్కర్ రెడ్డి జిల్లా కార్యదర్శులు విజయ్ కుమార్ ఆనంద రెడ్డి పురం వెంకట రమణ, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సుధాకర్ నాయుడు సీనియర్ నాయకులు నాగరాజా బాలాజీ, ఆదినారాయణ డివిజనల్ కన్వీనర్ సుధాకర్ వివిధ మండలాల నుండి వచ్చిన యూటిఫ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**కడప**

భారత సామాజిక చరిత్రలో పితృ స్వామిక అంధకారాన్ని చీల్చి, అణగారిన వర్గాలకు విద్యా దీపం వెలిగించిన తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే నేటి సమాజానికి దార్శనికురాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ పేర్కొన్నారు.

సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకొని

శనివారం ఉదయం ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆధ్వర్యంలో బద్వేల్ లోని స్థానిక సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మాదన విజయకుమార్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా, స్త్రీ విద్య, సామాజిక సంస్కరణకు అంకితమైన ఉద్యమకారిణిగా గుర్తింపు పొందారన్నారు. బాల్య వివాహానికి గురైన సావిత్రిబాయి పూలే తన భర్త జ్యోతిరావు పూలే సహకారంతో విద్యనభ్యసించి, అనంతరం 1848వ సంవత్సరంలో జ్యోతిరావు పూలే సహకారంతో పూణేలో మొదటి మహిళా పాఠశాలను స్థాపించి కుల మతాలకు అతీతంగా స్త్రీలకు విద్యనందించారన్నారు. బాల్య వివాహాలకు, వితంతు వివక్షకు వ్యతిరేకంగా మహిళా సేవా మండలి స్థాపించి పోరాడటమే కాకుండా, సత్యశోధక సమాజంలో మహిళా విభాగాన్ని ఏర్పాటు చేసి కులాంతర వివాహాలు, వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించారన్నారు. అనాథ బాలలు, స్త్రీల కొరకు ఆశ్రమాలను నడిపి బాల్య వివాహాలు, సతీసహగమనం వంటి మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా ఉద్యమించారని పేర్కొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సావిత్రిబాయి పూలే జయంతి, వర్ధంతిల సందర్భంగా సభలు, సమావేశాలు, వేడుకలు నిర్వహిస్తున్నారే తప్ప ఆమె ఆశయ సాధనకై కృషి చేయడం లేదన్నారు. దేశంలో విద్య, సమానత్వం, దళిత-బహుజనుల హక్కులు, మహిళా విముక్తి వంటి హక్కుల సాధనలో పాలకులు చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదని ఆరోపించారు. సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కోసం విద్యావేత్తలు, మహిళా సంఘాలు, అభ్యుదయవాదులు కృషి చేయాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె.సుధాకర్, బద్వేల్ మండల అధ్యక్షులు ఎస్.దేవానందం, సహాధ్యక్షుడు వై.రామయ్య, ట్రెజరర్ ఎ.లాజరయ్య, గోపవరం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.మస్తాన్ వలి, ఎం.రామచంద్రయ్య, బద్వేలు మండల కార్యదర్శి సి.హెచ్.సాగర్, నాయకులు పి.ఆర్థర్, జి.అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### కర్నూలు

ప్యాపిలి : యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ గౌరవాధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ... పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు బదులు పెట్టి, కష్టనష్టాలకు ఓర్చి భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. యుటిఎఫ్ జిల్లా నాయకులు సుబ్బరాయుడు, బాబు, సుదర్శన్, మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే.. మండల యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు రాజేంద్ర అధ్యక్షతన ప్రియదర్శిని ప్రాథమికోన్నత పాఠశాలలో పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్, జిల్లా కౌన్సిలర్ అమీర్ బాషా, రమేష్ నాయుడు, యుటిఎఫ్ సహాధ్యక్షులు నాగమణి, బ్రహ్మేశ్వరమ్మ, పక్కీరమ్మ, ప్రభావతి, లక్ష్మేశ్వరమ్మ, నాగమణి, యాస్మీన్, నస్రీన్, సంగీత, శాంతి ప్రియ, మహబూబ్ బాషా, సురేష్ పాల్గొన్నారు.

### శ్రీసత్యసాయి

ఆధునిక భారతదేశ ప్రథమ ఉపాధ్యాయురాలు శ్రీమతి సావిత్రిబాయి పూలే గారి జయంతి సందర్భం గా జనవరి 3వ తేదీన జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ధర్మవరం పట్టణంలోని మున్సిపల్ ఉన్నత పాఠశాల, శాంతినగర్ మరియు శ్రీ గణేష్ మున్సిపల్ ఉన్నత పాఠశాల, సుందరయ్య నగర్ నందు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) ధర్మవరం పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. శాంతినగర్ హైస్కూల్ ప్రధానోపాధ్యులు ఉమాపతి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ధర్మవరం మండల విద్యాధికారి శ్రీమతి రాజేశ్వరి దేవి మరియు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయ చంద్రారెడ్డి, సత్యసాయి జిల్లా యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి రమావత్ రామకృష్ణ నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ సావిత్రిబాయి పూలే గారి జీవితం ఒక స్ఫూర్తిదాయక పోరాట గాథ అని, విద్య మాత్రమే మహిళల పట్ల చూపించే వివక్షతను నిర్మూలించే సరైన ఆయుధమని నమ్మి విద్యను మహిళలకు చేరువ చేయాలని తన భర్త అయిన శ్రీ జ్యోతిరావు పూలే గారితో కలిసి మొదటి బాలికల పాఠశాలలను 1848లో పూణేలో ప్రారంభించారని కొనియాడారు. భర్తతో కలిసి సత్యశోధక్ సమాజంను స్థాపించి సమానత్వం, సత్యం, మానవ గౌరవం అనే విలువలను ప్రచారం చేశారు. అంటరానితనం మరియు కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాటం చేశారు. అందుకే ఆమె కేవలం ఉపాధ్యాయురాలు మాత్రమే కాకుండా గొప్ప సామాజిక సంస్కర్తగా కూడా పేరు సంపాదించారు. అందుకే సావిత్రిబాయి పూలే చేసిన సేవలు భారతదేశ మహిళా విద్యకు బలమైన పునాదులు వేశాయని గుర్తుచేశారు.

ఈ సందర్భంగా శాంతినగర్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న 13 మంది మహిళా ఉపాధ్యాయులను అలాగే సుందరయ్య నగర్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న 9 మంది మహిళా ఉపాధ్యాయులు మొత్తం 22 మందికి శాలువాలు, పూలమాలలు, మెమంటోలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయ చంద్రా రెడ్డి యుటిఎఫ్ జిల్లా ప్రధాన ప్రధాన కార్యదర్శి రమావత్ రామకృష్ణ నాయక్ యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ మేరీ వర కుమారి, యూటీఎఫ్ మహిళా జిల్లా కార్యదర్శి నాగేంద్రమ్మ, పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జింక హరికృష్ణ, రామంజినేయులు, ధర్మవరం పట్టణ యూటీఎఫ్ నాయకులు డాక్టర్ రామకృష్ణ, లక్ష్మయ్య, రాంప్రసాద్, బిల్లే రామాంజనేయులు, పోసా సాయిగణేష్, ఆదిశేషయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మైనేని వెంకటరత్నం వర్ధంతి



**మైనేని వెంకటరత్నం చారిత్రక ఆవశ్యకత దృష్ట్యా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ లో తొలి తరం నాయకుడుగా కీలక పాత్ర పోషించారు. మన అధికార వాణి "ఐక్య ఉపాధ్యాయ" తొలి ప్రధాన సంపాదకునిగా, కవిగా, కథారచయితగా తనదైన ముద్ర వేశారు. ముఖ్యంగా ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయ సంక్షేమమే ధ్యేయంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అగ్రగామిగా నిలపాలనే ఉద్దేశంతో రేయింబవళ్లు పనిచేసిన మైనేని సంఘం బలహీనంగా ఉన్న జిల్లాల్లో ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు నిర్వహించి, యుటియఫ్ ను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు..అలాంటి స్ఫూర్తి ప్రదాతను, అమరజీవిని వర్ధంతి సందర్భంగా అన్ని స్థాయిల్లోని మన శ్రేణులు జ్ఞప్తి చేసుకొని చైతన్యం పొందడం ముదావహం....**

### విజయనగరం

ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార వాణి అయిన 'ఐక్య ఉపాధ్యాయ' పత్రిక ప్రధాన సంపాదకులుగా పనిచేసిన మైనేని వెంకటరత్నం సేవలు వెలకట్టలేనివని యుటిఎఫ్ నాయకులు పేర్కొన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా యుటిఎఫ్ కార్యాలయం లో మేనేని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సందర్భంగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ మైనేని వెంకటరత్నం ఉపాధ్యాయ పోరాటాలకు పదును పెడుతూ, విద్యా రంగంలో వస్తున్న మార్పుల కు ప్రత్యామ్నాయం చూపుతూ విద్యా విషయక పత్రికల్లో సాటిలేని మేటి పత్రికగా తీర్చిదిద్దారని అన్నారు.

ఐక్యఉపాధ్యాయ పత్రికలో ఉద్యమ వార్తలే కాక ప్రశ్నోత్తరాలు, గుసగుసలు యుటిఎఫ్ నాయకుల నివాళి శీర్షికలతో పాటే విద్యా రంగం ఎదుర్కొం టున్న సమస్యలు నిరంతరం అధ్యయనం చేస్తూ, ఉ పాధ్యాయుల్లో ఉద్యమ చైతన్యం, సృజనాత్మకత, సామాజిక స్పృహ పెంపొందించేలా ఆయన రచనలు వుండేవని అన్నారు. జెవివిఆర్కె ఈశ్వరరావు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న పత్రికకు చెకుముకి అని పేరును సూచించిన కామ్రేడ్ మైనేని అని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి సిహెచ్. తిరుపతి నాయుడు, కార్యదర్శులు కె.ప్రసాదరావు, జి. రాజా రావు, కె.శ్రీదేవి, అల్లు శంకర్రావు, ఎస్. వెంకటరావు, పూడి మహేష్, జి.నిర్మల, పలు మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

### కాకినాడ

ఐక్యఉపాధ్యాయ పత్రిక తొలి సంపాదకుడు మైనేని వెంకటరత్నం వర్ధంతి సందర్భంగా పత్రిక కన్వీనర్ గిరిధర్ గోపాలరావు ఆధ్వర్యంలో జనవరి 12న ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. స్థానిక యుటిఎఫ్ హోమ్లో మైనేని వెంకటరత్నం చిత్రపటానికి రాష్ట్ర కార్యదర్శి చక్రవర్తి పూలమాల వేసి నివాళులు అర్పించారు. యుటిఎఫ్ సీనియర్ నాయకుడు ఐ.ప్రసాదరావు మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అమెరికా సామ్రాజ్యవాద ధోరణిని అభ్యుదయ సాహిత్యం ద్వారా ప్రజలను చైతన్యవంతం చేసి అడ్డుకట్ట వేయాలని తెలిపారు. ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిరంకుశ విధానాలను పరిశీలించాలని, ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రశ్నించే ధైర్యం అందరి లో అలవడాలని సూచించారు. ప్రస్తుతం మన దేశంలో మతతత్వం పెరిగిపోతోం దని, చాలా అప్ర మత్తంగా ఉండాలని రాజ్యాంగ ఆశ యాలకు అనుగుణంగా పారదర్శకంగా పరిపాలన అందించాలని తెలిపారు.

మైనేని యుటిఎఫ్ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని, పత్రికలో వివిధ శీర్షికలు ద్వారా ఉపాధ్యాయులను చైతన్యం పరిచేవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సూరిబాబు, జిల్లా కార్యదర్శి జయప్రకాష్, పెద్దిరాజు, వంద మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### పశ్చిమగోదావరి

మైనేని వెంకటరత్నం జీవితం ఉపాధ్యాయ ఉద్యమానికి అంకితమని, ఆయనను నేటి ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పిఎస్.విజయరామ రాజు అన్నారు. స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో యుటిఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు, ఐక్యఉపాధ్యాయ పత్రిక వ్యవస్థాపక ప్రధాన సంపాదకులు మైనేని వెంకటరత్నం వర్ధంతి సభ యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు సిహెచ్.పట్టాభి రామయ్య అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పిఎస్.విజయ రామరాజు మైనేని వెంకటరత్నం చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జివి.రామానుజ రావు భారతీయ తత్వవేత్త స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం భీమవరం ముద్దుబిడ్డ యల్లాప్రగడ సుబ్బారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జెవివి జిల్లా నాయకులు మల్లుల శ్రీనివాస్, చింతపల్లి ప్రసాదరావు పూలమాల వేసి నివాళు లర్పించారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు జి.రామకృష్ణరాజు, చింతపల్లి కుమారబాబ్జి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**మార్కాపురం**

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వ్యవస్థాపకులలో ఒకరైన మైనేని వెంకటరత్నం గారి వర్ధంతిని పొదిలి డివిజన్ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి పోలు శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా సహాధ్యక్షులు బాల వెంకటేశ్వర్లు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ వెంకటరత్నం ఐక్యఉపాధ్యాయ పత్రికలో అనేక వ్యాసాలు, కవితలు, పాటలు రూపంలో ఉపాధ్యాయులను ఉత్తేజపరుస్తూ ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులకు మంచి విద్యలు బోధించే విధంగా తయారు చేయడం జరిగింది. ఆయన అభ్యుదయ భావాలతో ఉపాధ్యాయ హక్కులతో పాటు బాధ్యతలను గుర్తించి పనిచేయాలని అభ్యుదయ వివాహాలను ప్రోత్సహించి అనేక కులాంతర వివాహాలను నిర్వహించడంలో ముఖ్యపాత్ర పోషించి సామాజిక స్పృహను కలిగి ఉండాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పత్రిక ప్రతినిధి వివిఎస్కే రాజేశ్వరరావు జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బుజ్జిబాబు పొదిలి కొనకలమిట్ల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణరెడ్డి వెంకటేశ్వర్లు ప్రభాకర్ రెడ్డి ఖాసింసా వెన్నెల మల్లికార్జున శివారెడ్డి కాసు తిరుపతిరెడ్డి భీమ్వాటి శ్రీనివాసులు విజయ్ గోపాల్ గంట ఆంజనేయ రెడ్డి కె.వి నారాయణ ఎన్ శ్రీనివాసులు సిహెచ్ సుధాకర్ కే వెంకటేశ్వర్లు జి సి హెచ్ ఓబుల్ రెడ్డి మరియు యుటిఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

**కడప**

ఉపాధ్యాయులు మైనేని వెంకటరత్నం మార్గం ఆచరణీయమని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా, జిల్లా ప్రధానకార్యదర్శి పాలెం మహేష్ బాబు తెలిపారు. జనవరి 12న మైనేని వెంకట రత్నం వర్ధంతి సందర్భంగా కడప యుటిఎఫ్ భవన్‌లో మైనేని వెంకటరత్నం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమ కెరటాలలో మైనేని వెంకటరత్నం మహోన్నత స్థానాన్ని పొందారని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేశారని కొనియాడారు. యుటిఎఫ్ ఆవిర్భావం నుంచి సంఘ నియమ నిబంధనలకు లోబడి పనిచేస్తూ రాష్ట్రంలోని ఉపాధ్యాయ లోకాన్ని చైతన్య పరచడానికి ఐక్య ఉపాధ్యాయ మాస పత్రిక మొదటి సంపాదకులుగా ఎనలేని కృషి చేశారని తెలిపారు. ఉపాధ్యాయులు జాతి నిర్మాతలుగా సమాజంలో జరుగుతున్న పరిణామాలపై నిరంతరం అధ్యయనం చేస్తూ సామాజిక స్పృహను కలిగి ఉండాలని, చైతన్యవంతులై భావిభారత పౌరులను తీర్చిదిద్దాలని తెలిపే వారన్నారు. మైనేని వెంకటరత్నం కృషి వల్ల ఐక్య ఉపాధ్యాయ పత్రిక నేడు కొత్త పుంతలు తొక్కుతూ ఉపాధ్యాయ లోకానికి కరదీపికగా మారిందని చెప్పారు. ఉపాధ్యాయులు హక్కులతో పాటు బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని మైనేని తెలిపే వారన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, ఏజాస్ అహమ్మద్, సుబ్బారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బాబు, మహబూబ్ బాషా, పి.చంద్రశేఖర్, రామకేశవ, శ్రీనివాసులు, నరసింహులు పాల్గొన్నారు.

**అనంతపురం**

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఉద్యమ పితామహుడు, ఐక్య ఉపాధ్యాయ పత్రిక సంపాదకులు, సంఘం నిర్మాతల్లో ఒకరైన మైనేని వెంకటరత్నం ఆశయాలను కొనసాగిస్తామని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వి.కోటేశ్వరప్ప, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.వి.వి. రమణయ్య అన్నారు.

మైనేని వెంకటరత్నం వర్ధంతిని పురస్కరించుకుని జనవరి 12న యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనేని యుటిఎఫ్ అధికార వాణి 'ఐక్యఉపాధ్యాయ' పత్రిక ప్రారంభం నుంచి 1990 వరకు ప్రధాన సంపాదకులుగా పని చేశారన్నారు. పోరాటాలకు పదునుపెడుతూ, విద్యారంగంలో వస్తున్న మార్పులకు ప్రత్యామ్నాయం చూపుతూ విద్యా విషయక పత్రికల్లో సాటిలేని మేటి పత్రికగా తీర్చిదిద్దారు. ఐక్య ఉపాధ్యాయ పత్రికలో ఉద్యమ వార్తలే కాక ప్రశ్నోత్తరాలు, గుసగుసలు శీర్షికలతో పాటే విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలు నిరంతరం అధ్యయనం చేస్తూ, ఉపాధ్యాయుల్లో ఉద్యమ చైతన్యం, సృజనాత్మకత, సామాజిక స్పృహ పెంపొందించేలా ఆయన రచనలు ఉండేవన్నారు. కావున ఆయన ఆశయాలను కొనసాగిద్దామని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు రమణయ్య, రాష్ట్ర కౌన్సిలర్ వి.గోవిందరాజులు, పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, జిల్లా కార్యదర్శి అర్జున్, నాయకులు మహమ్మద్ గౌస్, శేషప్ప, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**గుంతకల్లు :** ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వ్యవస్థాపక మూల స్తంభం మైనేని వెంకటరత్నం వర్ధంతిని పురస్కరించుకుని జనవరి 12న స్థానిక సరోజినీనాయుడు మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రవిబాబు, సరోజినీనాయుడు మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శంకరయ్య మాట్లాడుతూ దివంగత మైనేని వెంకటరత్నం ఉపాధ్యాయ హక్కుల కోసం పోరాడుతూ ప్రగతిశీల ఉద్యమాలను క్రియాశీలకంగా పోషించారన్నారు. విద్యా ఉపాధ్యాయ రంగాలకు ఆయన అనేక సేవలందించారని అన్నారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి రాఘవేంద్ర, జిల్లా కార్యదర్శి జి. రామాంజనేయులు, మహిళా విభాగం కన్వీనర్ కల్పన, పట్టణ అధ్యక్షులు యల్లన్న, మండల కోశాధికారి చంద్రశేఖర్, మహిళా కార్యకర్త ఎస్. కస్తూరి, మండల నాయకులు విశ్వేశ్వరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

## ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్స్‌లో 417 పండితులు, పిఇటిల పోస్టుల అప్‌గ్రేడేషన్ ఉత్తర్వులు

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

Department of Tribal Welfare – Education – Up-gradation of (417) posts of Language Pandits (Telugu-227 & Hindi-91) and Physical Education Teachers - (99) working in Tribal Welfare Ashram Schools to the cadre of School Assistants on par with the School Education Department and Municipal Administration & Urban Development, in the interest of providing quality education in Tribal areas – Permission Accorded.

**DEPARTMENT OF TRIBAL WELFARE (EDN)**

**G.O.MS.No. 27** **Dated: 30-12-2025**

**Read the following:**

1. G.O.Ms.No.1, Tribal Welfare (Education) Department, dated:30.01.2024.
2. From the Director of Tribal Welfare, Andhra Pradesh, Vijayawada, Lr. No.

SOW03-14021(32)/6/2020- KSEC-COTW-Part(1), dated:24.02.2025.

(Com.No:1683268).

****

**O R D E R:**

In the reference 1st read above, Government have accorded permission to the Director of Tribal Welfare Department, Andhra Pradesh, Vijayawada for up-gradation of (251) posts i.e., Language Pandits (Telugu-98), (Hindi-93) and Physical Education Teachers (60) to the cadre of School Assistants in the Tribal Welfare Ashram High Schools which are not having School Assistant posts in the subjects of Telugu, Hindi & Physical Education Teachers on par with the School Education Department and Municipal Administration & Urban Development Department in the interest of quality education in Tribal areas.

2. In the reference 2nd read above, the Director of Tribal Welfare, Andhra Pradesh, Vijayawada, has reported that, certain Language Pandits & Physical Education Teachers of Tribal Welfare Department have submitted representations, stating that, out of (668) Language Pandits & Physical Education Teachers, (251) posts were upgraded, leaving remaining (417) posts. However, in School Education and MA &UD Departments, all Language Pandits (Telugu & Hindi) and Physical Education Teachers were upgraded and hence they have requested the up-gradation of the remaining 417 posts on par with the other Departments.
3. Accordingly, the Director of Tribal Welfare, Andhra Pradesh, Vijayawada has requested the Govt., for up-gradation of the remaining (417) posts of Language Pandits (Telugu-227 & Hindi-91) and Physical Education Teachers - (99) to the cadre of School Assistants (Telugu, Hindi & Physical Education Teachers) on par with School Education and MA & UD Departments.
4. Government after careful examination of the proposal, hereby accord permission to the Director of Tribal Welfare Department, Andhra Pradesh, Vijayawada for up-gradation of (417) posts of Language Pandits (Telugu-227 & Hindi-91) and Physical Education Teachers - (99) working in Tribal Welfare Ashram Schools to the cadre of School Assistants with the Pay Scale of Rs.44570-127480 on par with the School Education Department and Municipal Administration & Urban Development, in the interest of providing quality education in Tribal areas
5. The Director, Tribal Welfare, Andhra Pradesh, Vijayawada shall take necessary action in the matter accordingly.
6. This order is issued with the concurrence of the Finance (FMU- Welfare.I) Department, vide their U.O. No. FIN01-HR0PDPP(RRD)/143/2023-HR-II (2200757), dt:29.12.2025.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**MUDAVATU M NAYAK**

SECRETARY TO GOVERNMENT (FAC)

***

## ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌లో కుకింగ్, క్లినింగ్ మరియు సానిటేషన్ పనుల నిమిత్తం ఔట్‌సోర్సింగ్ సిబ్బంది నియామకం

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

Social Welfare Department - Welfare Educational Institutions & Hostels - Outsourcing of Cleaning & Sanitation Services and Cooking Services through Third Party Agencies - Permission accorded - Orders - Issued.

**SOCIAL WELFARE (EDU-II) DEPARTMENT**

**G.O.Rt.No.12** **Dated:09-01-2026**

**Read the following:**

1. U.O.Note No.3060930-Edu-II-2025, dated 03.12.2025.
2. G.O.Rt.No.295, SW (EDU-II) Department, Dt:05-12-2025.
3. Proposals received from the Residential Educational Institutions / Hostels in all Welfare Departments.
4. e-file No.3060930 of Social Welfare Department.

***

**ORDER:**

After examination of the proposals received from the APSWREIS, Tribal Welfare Department, APTWREIS (Gurukulams), BC Welfare Department, MJPAPBCWREIS, Minority Welfare Department, Welfare of Differently Abled, Transgender and Senior Citizens Department, Juvenile Welfare, Correctional Services and Welfare of Street Children Department, AP Residential Educational Institutions Society (APREIS) Samagra Shiksha (KGBVs) in the reference 3rd read above, Government after careful examination of the matter, hereby accord permission to the following Departments / Societies to engage 3rd party agencies for service outsourcing for Cleaning & Sanitation Services and Cooking Services, for a period of 10.5 months per year, as detailed in the consolidated formats already furnished and approved, for ensuring uniform standards, accountability, and improved service delivery:

1) APSWREIS
2) Tribal Welfare Department
3) APTWREIS (Gurukulams)
4) BC Welfare Department
5) MJPAPBCWREIS
6) Minority Welfare Department
7) Welfare of Differently Abled, Transgender and Senior Citizens Department
8) Juvenile Welfare, Correctional Services and Welfare of Street Children Department
9) AP Residential Educational Institutions Society (APREIS)
10) Samagra Shiksha (KGBVs)

2. The above Departments / Societies shall engage Third Party Outsourcing Agencies for Cleaning & Sanitation Services and Cooking Services, subject to the condition that:

- Procurement shall be carried out strictly as per G.O.Ms.No.151, Finance (HR.I) Department, dated 08.08.2016;
- Engagement shall be within the existing budgetary provisions;
- Monthly monitoring of hygiene and sanitation standards shall be institutionalized by the concerned Departments;

3. This orders issues with the concurrence of Finance (FMU-WEL-I) Department, vide their U.O.No.3005484/ FMUOMISC/570/2025-FMU-W-I, dated:29-12-2025.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**K VIJAYANAND**

CHIEF SECRETARY TO GOVERNMENT

***

## జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సంఘాలకు ఆన్‌డ్యూటీ ఉత్తర్వులు

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

General Administration (Services Welfare) Department - A.P. Civil Services Joint Staff Council (State Level) - Sanction of "Other Duty" facility to the Principal Office Bearers of the Member Associations having permanent membership in the A.P. Civil Services Joint Staff Council (State level) for the calendar year 2026 - Orders - Issued.

**GENERAL ADMINISTRATION (SERVICES WELFARE) DEPARTMENT**

**G.O.RT.No.79 Dated: 19-01-2026**

**Read the following:-**

1. G.O.Ms.No. 391, G.A. (SW) Dept. dated: 04.06.1990 read with G.O.Rt.No.2138, G.A. (SW) Dept., dated:04.06.1990.
2. G.O.Ms.No.202, G.A(SW) Dept., dated:04.OS.1999.
3. From the President, AP Revenue Services Association, Letter, dated:28.11.202S.
4. From the President, AP Upadyaya Sangam, Letter, dt: *4.12.2025.*
5. From the President, State Teachers' Union AP., Letter, dt: *15.12.202S.*
6. From the President, AP Teacher's Federation (Regd.No. 1938), Letter, dated:22.12.202S.
7. From the President, Progressive Recognised Teachers' Union AP., Letter, dated:23.12.202S.
8. From the President, AP Non Gazetted, Gazetted Officers' Association, Letter, dated:26.12.2025.
9. From the President, AP Secretariat Association, Letter, dated:6.1.2026.
10. From the President, AP United Teachers' Federation, Letter, dated: 12.1.2026.

*****

**ORDER:-**

In the G.O. 1't read above, Government have issued orders to restore deputation facility to the office bearers of the Member Service Associations duly withdrawing managerial subsidy of Rs.lO,OOO/ - per annum, on full time basis by keeping the post held by the office bearer nominated on the A.P.C.S.J.S.C. vacant and allowing him/ them to draw the pay and allowances from his/ their parent department.

2. In the G.O. 2nd read above, Government have framed certain rules for the Constitution of the Andhra Pradesh Civil Services Joint Staff Council (State Level) and accordingly, Government reconstitutes Andhra Pradesh Civil Services Joint Staff Council (State Level) every year.

3. In the letters 3rd to 10th read above, the Member Associations who are having permanent membership in the A.P. Civil Services Joint Staff Council (State level) have stated that elections were conducted to their associations and they have been elected as President and General Secretary of their associations.

Therefore, they have requested to sanction Other Duty facility to them for the calendar year 2026.

| Sl. No. | Name of the Member Association in APCS Joint Staff Council (State Level) | Sanctioned "Other Duty" to the Principal Office Bearer of Member Association VIZ. | Sanctioned O.D. for the period. |
|---|---|---|---|
| 1 | AP Non Gazetted, Gazetted Officers' Associaton | Sri A. Vidya Sagar, President<br>Sri D.V. Ramana, General Secretary | 01-01-2026 to 17.01.2026 |
| 2 | AP Secretariat Association | Sri G. Rama Krishna, President | 01-01-2026 to 31.12.2026 |
| 3 | AP Revenue Services Association | Sri Bopparaju Venkateswarlu, President<br>Sri R. Venkata Rajesh, General Secretary | 01-01-2026 to |
| 4 | State Teachers' Union AP | Sri M. Raghunadha Reddy, President<br>Sri L. Sai Srinivas, General Secretary | 01-01-2026 to |
| 5 | Progressive Recognised Teachers' Union AP | Sri Mitta Krishnaiah, President<br>Sri A.M. Giri Prasad, General Secretary | 01-01-2026 to |
| 6 | A.P. United Teachers' Federation | Sri N. Venkateswarlu, President<br>Sri K.S.S. Prasad, General Secretary | 11-01-2026 to |
| 7 | AP United Teachers' Federation (Regd. No.1938) | Sri G. Hrudaya Raju, President<br>Sri S. Chiranjeevi, General Secretary | 01-01-2026 to |
| 8 | AP Upadyaya Sangam | Sri S. Balaji, President<br>Sri G. Venkata Satyanarayana, General Secretary | 01-01-2026 to |

4. Government after careful examination of the matter, hereby accord sanction "Other Duty" facility to the Principal Office Bearers of the following Member Associations for the calendar year 2026, for the period as indicated against each Member Association on full time basis, by keeping the post/posts held by him / them vacant and allow him/them to draw pay and allowances from his/ their respective parent department: Name of the Member Sanctioned "Other Duty" to the Sanctioned Association in APCS Joint Principal Office Bearer of Member O.D. for the Staff Council (State Level) Association VIZ. period.

5. The Departments of A.P. Secretariat / Heads of Departments concerned shall take necessary action accordingly.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**SHAMSHER SINGH RAW** AT

SPECIAL CHIEF SECRETARY TO GOVT. (SER&HRM)

***

## ట్రైబల్ వెల్ఫేర్ అప్‌గ్రేడెడ్ పోస్టులలో ప్రమోషన్లకు అనుమతి

## PROCEEDINGS OF THE DIRECTOR OF TRIBAL WELFARE, A.P, VIJAYAWADA

**PRESENT: SMT. S.BHARGAVI, I.A.S.**

**Procg.Rc.No.SOW03-14021(32)/6/2020-K SEC, Dt:09-01-2026**

**Sub:-** TWD – Esst - O/o DTW, AP, Vijayawada – Up-gradation of remaining (417) Language Pandits (Telugu & Hindi) and Physical Education Teachers posts in Tribal Welfare Ashram Schools to the cadre of School Assistants – Permission accorded – Further instructions – Orders - Issued.

**Read:-** 1. Upgradation Proposal submitted to Government vide E-Office file No. (1116120) SOW03-14021(32)/6/2020-K SEC-COTW.

2. G.O.Ms.No.1 Tribal Welfare (Education) Dept, Dt:30.01.2024.

3. Procgs. Rc. No. SOW03-14021(32)/6/2020-K SEC-COTW-Part (1)1683268, Dt.03.02.2024

4. Representation of certain Language Pandits & PETs of Tribal Welfare Department and State President, A.P. Tribal Welfare Teachers Federation, Vijayawada, Dt:30.06.2024 & Dt:29.07. 2024.Dt: Nil.

5. This office Lr. Rc. No. (1683268) SOW03-14021(32)/6/2020-K SECCOTW- Part (1), Dt: 24.02.2025.

6. G.O.Ms.No.27, Department of Tribal Welfare (Edn), Dt: 30.12.2025.

7. Representations of teachers of TW Dept., Dt:30.12.2025

******

**O R D E R**:

In the reference 1 st read above, this office has submitted proposals to Government for upgrading the (668) posts of Language Pandits and Physical Education Teachers working in the Tribal Welfare Department as School Assistants on par with School Education Department upgraded vide G.O.Ms.No.91 School Education (Services.II) Dept., dt.17.12.2018 and G.O.Ms.No.77 School Education (SER.II) Dept., dt.30.12.2019.

In the reference 2 nd read above, the Government have accorded permission for up-gradation of (251) posts i.e., Language Pandits (Telugu-98), (Hindi-93) and Physical Education Teachers (60) to the cadre of School Assistants in the TW Ashram High Schools which are not having School Assistant posts in the subjects of Telugu, Hindi & Physical Education Teachers on par with the School Education Department and Municipal Administration & Urban Development Departments in the interest of quality education in Tribal areas with the concurrence of the Finance Department vide U.O.No:2200757/HR.II/FINO-HROPDPP/CRRD/ 143/2023, Dt: 06.12.2023.

In the reference 4th read above, certain Language Pandits and Physical Education Teachers of TW Department have represented that out of (668) LPs and PETs, only (251) were upgraded, while the remaining (417) posts were not

upgraded, whereas in other Departments all Language Pandits (Telugu & Hindi) and Physical Education Teachers were upgraded. Hence, they are requested to do justice for upgrading the remaining 417 Language Pandits (Telugu & Hindi) and Physical Education Teachers as School Assistants. In the reference 5th read above, this office has again submitted proposals requesting the Government for up-gradation of the remaining (417) posts of Language Pandits (Telugu & Hindi) and Physical Education Teachers to the cadre of School Assistants (Telugu, SOW03 14021(32)/6/2020-KSEC-COTW-Part(1) I/4561729/2026 Hindi & Physical Education).

In response to the above, in the reference 6 th read above, with concurrence of Finance Department, the Government have up-graded (417) posts of Language Pandits (Telugu – 227 & Hindi – 91) and Physical Education Teachers – (99) working in TW Ashram Schools to the cadre of School Assistants with the Pay Scale of Rs. 44570-127480 on par with the School Education Department and Municipal Administration & Urban Development in the interest of providing quality education in Tribal areas.

In the reference 7th read above, the certain language pandits have represented to issue orders upgrading them in their present place of working as they are in the middle of the academic year and to ensure no disturbance in the exam preparation of the students.

In this regard, in continuation of the orders issued vide reference 3 rd read above, the following guidelines is hereby issued for filling up of the remaining upgraded (417) posts of Language Pandits (Telugu – 227 & Hindi – 91) and Physical Education Teachers – (99) in Tribal Welfare Ashram Schools:

i. The upgraded posts shall be filled up with eligible teachers from the feeder categories possessing the prescribed qualifications as per the Tribal Welfare Subordinate Service Rules issued vide G.O.Ms.No.45, Social Welfare (TW.SER.III/A1) Department, Dt:28.06.2011 and amendments issued from time to time.

ii. Language Pandits and Physical Education Teachers who are ineligible / under suspension / under major or minor penalty / absconding from duty, etc., shall continue in the same upgraded posts with their existing scale of pay.

iii. The promotions now issued are purely on ad-hoc basis in the present place of working and the places now allotted are temporary. so as to streamline academic instruction during the middle of the academic year.

iv. They shall be allotted permanent places during the ensuing Teacher Transfer Counselling.

Therefore, the concerned DSTW&EOs in the state are hereby instructed to take up promotion accordingly to the upgraded posts as per the instructions issued above. The above process shall be completed within (15) days from the date of receipt of these proceedings.

**S BHARGAVI, I.A.S**
DIRECTOR

***

## బిఇడి, బిపిఇడి కోర్సులు అభ్యసించే టీచర్లు ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ ద్వారా అంటెడెన్స్ వేయాలని ఆదేశాలు

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**SCHOOL EDUCATION DEPARTMENT**

**Memo.No.ESE02-13/131 /2025-EST 3-CSE, Dt: 11-01-2026**

**Sub:** School Educalion Departmenl- Implementation of Facial Recognition System (FRS) App - Teachers who permitted to pursue B.Ed'/B.P.Ed. courses under G.O.Ms.No.342, SW (B3) Department, dated: 30.08.1977 - Academic Years 2024-26 and 2025-27 - Certain instructions - Issued - Reg

***

All the District Educationaf Officers in the State are invited to the subject cited above and are informed that the Government has introduced the Faciaf Recognition System (FRS) App for all Teachers who were permitted to pursue B.Ed'/B.P.Ed. courses under G.O.Ms.No.342, SW (B3) Department, dated: 30.08.1977, for the academic years 2024-26 and 2025-27, for the purpose of ensuring transparent and accountable attendance monitoring.

2. In this regard, it is informed that the process of registration of Teachers data in the FRS App has commenced from 08.12.2025 in the State. However, it has been observed that certain Teachers who were permitted to pursue B.Ed'/B.P.Ed. courses under G.O.Ms.No.342, SW (B3) Department, dated: 30.08.1977, for the academic years 2024-26 and 2025-27, have not yet marking attendance regularly through the FRS App. Such lapses are viewed seriously, as attendance monitoring through the FRS App is mandatory.

3. Therefore, all the District Educational Officers in the State are hereby instructed to strictly adhere to the following guidelines for Teachers who were permitted to pursue B.Ed'/B.P.Ed. courses under G.O.Ms.No.342, SW (B3) Department, dated: 30.08.1977, for the academic years 2024-26 and 2025-27 without any deviation:

a) The Mandal Educational Officers of the concerned Mandals / Headmasters of concerned Schools shall ensure that accurate and complete Teacher data is registered in the FRS App. Any discrepancy, mismatch, or false entry in the FRS data shall be treated as a serious irregularity and responsibility shall be fixed accordingly.

b) 100% registration of all above said Teachers in the FRS App is mandatory. The attendance of said Teachers shall be marked compulsorily through the FRS App twice a day, i.e., In-Time and Out-Time, on all working days, without exceptions.

c) The MEOs / Headmasters concerned shall ensure regular, continuous and uninterrupted attendance marking for all Teachers on all working days. Failure to comply with these instructions will attract disciplinary action as per rules in force.

d) The salary of said Teachers shall be drawn strictly based on the attendance recorded in the FRS App and as well as the monthly manual attendance certificate issued by the concerned College only. Any deviation shall not be entertained under any circumstances.

e) The MEOs / Headmasters concerned shall get the monthly manual attendance certificate from the concerned College duly requesting to draw the salary of the concerned Teachers. If, not furnished the attendance certificate, the salaries of the said teachers cannot be drawn.

f) The Teachers who fail to complete registration or do not mark attendance through the FRS App shall be held personally responsible and such periods may be treated as unauthorized absence, besides initiating disciplinary action as per applicable rules.

4.The District Educational Officers concerned shall:

a) Closely monitor the attendance marking process of the said Teachers wherever they join either Govt or Private B.Ed'/B.P.Ed. Colleges under their jurisdiction;

b) Ensure 100% compliance with FRS registration and attendance.

5.These instructions shall come into force with immediate effect, and any laxity in implementation will be viewed seriously.

**Encl:** List of Teachers (Academic Years 2024-26 and 2025-27)

**VIJAY RAMA RAJU V, IAS**
DIRECTOR, SCHOOL EDUCATION
ANDHRA PRADESH

***

## మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయుల విధుల గురించి

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**SCHOOL EDUCATION DEPARTMENT**
**Memo. No. ESE02-13027/14/2025-EST 3-CSE, Dt.13-01-2026**

**Sub:** School Education-Role of Model Primary School Headmaster-Certain instructions issued.

**Ref:** 1. G.O.Ms.No.21 SE Dept Dt.13.05.2025.
2. G.O.Ms.No.22 SE Dept Dt.20.05.2025.
3. Memo.No. ESE02-14026/8/2023-E-VI Dt.22.05-2025 of the DSE, AP.

***

The attention of all the Regional Joint Directors of School Education and District Educational Officers in the State are invited to the references cited and they are requested to implement the following instructions to ensure smooth academic and administrative functioning in all schools during the academic year 2025–26:

**Role of MPS Headmaster in Schools :**

a. Though the MPS Headmaster (MPSHM) post is allotted to the Model Primary School where the Upper Primary School is also functioning, irrespective of the posting of the MPS Headmaster, the senior-most School Assistant in the Upper Primary Section shall act as the Headmaster of that particular school.

b. Though the MPS Headmaster (MPSHM) post is allotted to the Model Primary School where the upgraded High School without sanctioning of Headmaster post, irrespective of the posting of the MPS Headmaster, the senior-most School Assistant in the upgraded High School shall act as the Headmaster of that particular school.

c. Though the MPS Headmaster (MPSHM) post is allotted to the Model Primary School where the High School is also functioning, irrespective of the posting of the MPS Headmaster, the Gr.II Headmaster in the High School shall act as the Headmaster of that particular school.

d. The MPS Headmaster / School Assistant in Model Primary School shall perform teaching duties on par with other teachers in the Primary school.

All the Regional Joint Directors of School Education and District Educational Officers are hereby instructed to take immediate necessary action in this matter and ensure strict supervision of the above instructions to avoid any academic or administrative disruption in schools.

**Vijay Rama Raju V I.A.S**
Director, School Education

***


# జిల్లా కౌన్సిల్




విజయనగరం



పశ్చిమగోదావరి





పల్నాడు




ప్రకాశం




నంద్యాల




శ్రీసత్యసాయి

# సావిత్రీపూలే జయంతి



శ్రీకాకుళం



విజయనగరం



అనకాపల్లి



అల్లూరి సీతారామరాజు



పోలవరం




కాకినాడ



డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ



తూర్పుగోదావరి




కృష్ణా

RNI : APMUL/2019/80460 VOL - 7 ISSUE - 02 KRISHNA/VIJAYAWADA PAGES - 36 Date of Pub: 28/01/2026 Date of Posting : 1,2 /02/2026 Lic.No.D/VJ/159/2024-26

# సావిత్రీపూలే జయంతి


ఎన్.టి.ఆర్.


గుంటూరు


పల్నాడు


బాపట్ల


ప్రకాశం


చిత్తూరు


తిరుపతి


కడప


మదనపల్లి


శ్రీసత్యసాయి


మార్కాపురం


విజయనగరం జిల్లా కొత్తవలస (మం)
ఎంఇఓ వైఖరిని ఖండిస్తూ నిరసన


మైనేని వెంకటరత్నం వర్ధంతి - యుటియఫ్ రాష్ట్ర కార్యాలయం

TO